అనుదినం... జనస్వరం


నవతెలంగాణ

ఆదివారం 30-4-2023

సమగ్ర తెలుగు దినపత్రిక

సంపుటి : 9 | సంచిక : 68 | Published from Khammam, Rangareddy, Hyderabad, Karimnagar | www.navatelangana.com | 12 పేజీలు | వెల : 6.50





డా|| బి.ఆర్.అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయం

గౌరవ ముఖ్యమంత్రి శ్రీ కె.చంద్రశేఖర్‌రావు గారి చేతులమీదుగా ప్రారంభోత్సవం

30 ఏప్రిల్ 2023, హైదరాబాద్

అనతికాలంలోనే అన్ని రంగాలలో అద్భుతమైన ప్రగతిని సాధిస్తూ దేశానికి దిక్సూచిగా నిలిచింది తెలంగాణ రాష్ట్రం. సంక్షేమంలో స్వర్ణయుగాన్ని సృష్టిస్తూ, అభివృద్ధి పథంలో అగ్రగామిగా పరుగులు తీస్తున్నది. నూతన సచివాలయ భవనానికి భారతరత్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ పేరుపెట్టి యావద్భారత దేశం ముందు గొప్ప ఆదర్శాన్ని ముందుంచింది. అధునాతనమైన సచివాలయం వేదికగా తెలంగాణ ప్రజల సేవకు పునరంకితమవుతున్నది తెలంగాణ ప్రభుత్వం.

విశేషాలు

- తెలంగాణ రాష్ట్ర ప్రతిపత్తిని చాటే విధంగా ఆరు అంతస్తుల భవనం
- అడుగడుగునా అద్భుతమైన వాస్తు కౌశలం ఉట్టిపడేలా నిర్మాణం
- అత్యాధునిక సాంకేతిక అంశాలతో అనుసంధానం
- సువిశాలంగా ముఖ్యమంత్రి, మంత్రులు, ఉన్నతాధికారుల కార్యాలయాలు
- పచ్చదనం అలరారే విధంగా పరిసరాలు
- ప్రతి అంతస్తులో సమావేశమందిరాలు
- ఉద్యోగులకు సౌకర్యవంతమైన వసతులు
- పర్యావరణ హిత నిర్మాణం, సౌరవిద్యుత్తు వినియోగం
- సువిశాలమైన పార్కింగ్

భవన విశేషాలు

మొత్తం స్థలవిస్తీర్ణం
28
ఎకరాలు

నిర్మాణ విస్తీర్ణం
8,58,530
చదరపు అడుగులు

ప్రధాన భవనం నిర్మాణ విస్తీర్ణం
7,79,982
చదరపు అడుగులు

భవనం ఎత్తు
265 అడుగులు | 6 అంతస్తులు

భవనం చుట్టూ పచ్చదనం
2 ఎకరాలు

ముందుభాగంలో పచ్చదనం
5 ఎకరాలు

తెలంగాణ ఆచరిస్తున్నది.. దేశం అనుసరిస్తున్నది

జారీ చేసిన వారు: కమిషనర్, సమాచార పౌర సంబంధాల శాఖ, తెలంగాణ ప్రభుత్వం



ప్రమాదంలో ఉపాధి హామీ చట్టం

వ్యకాస జిల్లా ఉపాధ్యక్షుడు బత్తుల వెంకటేశ్వర్లు

నవతెలంగాణ -బూర్గంపాడు

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం ప్రమాదంలో పడుతుందని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బత్తుల వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం మండలంలో ఇరవెండి అడవిలో పనిచేస్తున్న ఉపాధి కార్మికుల సమస్యలను ఆయన అడిగి తెలుసుకున్నారు. గత 5 సంవత్సరాల క్రితం ఉపాధి కార్మికులకు ఫ్లే స్లిప్పులు డబ్బులు ఎంత పడుతున్నాయనేది లెక్క ఉండేదని ఆయన అన్నారు. ఇప్పుడు అలాంటి ఏమీ లేవని ఆయన అన్నారు. కేంద్ర బీజేపీ ప్రభుత్వం పూర్తిగా పనిని తొలగించాలని, ఈ చట్టాన్ని మూసివేయాలనే కుట్రతో వుందని ఆయన పేర్కొన్నారు. అందులో భాగంగా పని ప్రదేశంలో ఉదయం ఒక ఫోటో, మధ్యా హ్నం మరోక ఫోటో ఇలా కార్మికులను ఎర్రటి ఎండలో అనేక ఇబ్బందులకు మోడీ ప్రభుత్వం గురి చేస్తుందని ఆయన అన్నారు. మే 5న భద్రాచలంలో పెద్ద ఎత్తున బహిరంగ సభ జరుగుతుందని, తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మిరియాల ముత్తయ్య, ఏడుకొండలు, రాములు, కవిత, ప్రసాద్, నాగమణి, శశికళ, వీరన్న, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



ఆక్రమణకు గురైన ప్రభుత్వ ఆసుపత్రి స్థలం

నవతెలంగాణ-లక్ష్మీదేవి పల్లి

లక్ష్మీదేవి పల్లి మండలంలో రేగళ్ల ప్రాంతంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటుకై 1994 సంవత్సరంలో రెండు ఎకరాల రెండు గుంటల భూమిని ప్రభుత్వం కొనుగోలు చేసింది. 1996 సంవత్సరంలో రేగళ్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రారంభోత్సవానికి వైద్య శాఖ మంత్రి విద్యాసాగర్ రావు చేతుల మీదుగా ప్రారంభించబడింది.హాస్పిటల్ నిర్మాణం పూర్తి అయిపోయిన వెంటనే హాస్పిటల్ కి సరిపడా ప్రహరీ గోడ నిర్మించి మిగిలిన భూమిని భవిష్యత్తు ఉపయోగాలు కోసం వదిలి పెట్టడం జరిగింది. దీన్ని అదునుగా చేసుకున్న కొంతమంది వ్యక్తులు ఆసుపత్రి భూమిని కబ్జా చేసి తమ ఆధీనంలో సాగు చేసుకుంటూ ఉంటున్నారు.

లక్ష్మీదేవి పల్లి మండల ఆర్ఐ వివరణ : ఆసుపత్రి కొరకు రెండు ఎకరాల రెండు గంటలు ప్రభుత్వం భూమిని కొనుగోలు చేసిందని తమ రికార్డులో నమోదయి ఉంది. ఆ భూమిని సర్వే చేసి, హద్దులు పెట్టించాలనీ ప్రయత్నం జరుగుతన్నది. సర్వేయర్ అందుబాటులో లేకపోవడం వలన కొంత ఆలస్యం అవుతుంది.



పదవీ విరమణ కార్మికులకు ఘన సన్మానం

నవతెలంగాణ-మణుగూరు

మణుగూరు ఏరియా ఓసి 2లో ఉద్యోగులు చేసి పదవీ విరమణ చేసిన నామ వెంకటేశ్వరరావు (ఈపి సీనియర్ మెకానిక్) సామ శ్రీనివాసరెడ్డి (సీనియర్ ఎలక్ట్రీషియన్) భూక్య కిషన్ ఈపీ ఆపరేటర్‌లను ఓసి 2 యాజమాన్యం ఘనంగా సన్మానించింది. ఈ సందర్భంగా కార్మికుల చేసిన సేవలను వివిధ ప్రజాసంఘాల నాయకులు ప్రజాప్రతినిధులు కొనియాడారు. సింగరేణి ఏరియా యాజమాన్యం శాలువాలు, పూలమాలలు, పుష్పగుచ్ఛాలు, ప్రశంస పత్రాలతో, జ్ఞాపికలతో మెడికల్ కార్డులతో ఘనంగా సత్కరించారు. పీకే ఓసి ప్రాజెక్ట్ మేనేజర్ దండమూడి రాంబాబు, తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మిర్యాల రాజిరెడ్డిలు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. పదవీ విరమణ ఉద్యోగులు సింగరేణి సంస్థకు అందించిన సేవలను ఈ సందర్భంగా కొనియాడారు. ఎండి మదర్ సాహెబ్ కె సురేష్, ఎం.లింగబాబు, వి.ప్రభాకర్ రావు, ఏరియా మాజీ జీఎం మాదాసి మల్లేష్, మాజీ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు, సిపిఎం, సిఐటియు నాయకులు నెల్లూరు నాగేశ్వరరావు, వల్లూరి వెంకటరత్నం, నంద ఈశ్వరరావు, మాచర్ల లక్ష్మణరావు, బిపిఎల్ కార్మిక సంఘ నాయకులు మారం వెంకటేశ్వర్ రెడ్డి, దొబ్బల వెంకటప్పయ్య, ఐఎన్‌టియుసి నాయకులు సి.త్యాగరాజన్, వెలగపల్లి జాన్, సిఐటియు, ఐఎఫ్‌టియు నాయకులు నాసర్ పాషా, బిఎంఎస్ నాయకులు భూక్య కిషన్ ఓసి 2 రక్షణ విభాగం సూపర్వైజర్ కార్తీక్,పిపి మధు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ప్రపంచ పశువైద్య దినోత్సవం

నవతెలంగాణ-సుజాతనగర్

మండల పరిధిలోని స్థానిక పశు వైద్యశాల నందు శనివారం ఘనంగా ప్రపంచ పశు వైద్య దినోత్సవం నిర్వహించారు. మండల పశువైద్యాధికారి డాక్టర్ జి.నాగులు సిబ్బందితో కలిసి కేక్ కట్ చేసి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఏప్రిల్ నెలలో చివరి శనివారం ప్రపంచ పశు వైద్య దినోత్సవం నిర్వహించుకుంటామని తెలిపారు. ప్రజలు మూగజీవాలతోటి ప్రేమగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో పశు వైద్య సిబ్బంది స్థానికులు పాల్గొన్నారు.

కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ

నవతెలంగాణ-దుమ్ముగూడెం

మండలంలో తహశీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఓ కార్యక్రమంలో పేదింటి ఆడ బిడ్డలకు మంజూరైన కళ్యాణ లక్ష్మి చెక్కులను భద్రాచలం ఎమ్మెల్యే పొదెం వీరయ్య చేతుల మీదుగా అందజేశారు. మొత్తం 56 మంది లబ్ధిదారులకు రూ.56,06,496 లక్షల రూపాయల విలువ చేసే చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ విషయంలో అధికారులు ఎటువంటి నిర్లక్షం ప్రదర్శించవద్దని సూచించారు. ఆయన వెంట ఎంపిపి రేసు లక్ష్మి, తహశీల్దార్ ప్రతాప్, ఎంపిడిఓ ముత్యాలరావు, ఆర్ఐ లక్ష్మయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు లంకా శ్రీనివాసరావు, వెంకటరమణారెడ్డి, సోడి చలపతి, సోషల్ మీడియా జిల్లా చైర్మన్ కనుబుద్ధి దేవా తదితరులు పాల్గొన్నారు.

చింతలపాటి 'విందు' అదరహో..

నవతెలంగాణ- సత్తుపల్లి



శనివారం నియోజకవర్గంలో పర్యటించిన ఎక్సైజ్ మంత్రి శ్రీనివాస్ గౌడ్, ఎంపీలు నామ నాగేశ్వరరావు, రాజ్యసభ సభ్యులు డాక్టర్ బండి పార్థసారధిరెడ్డి, వద్దిరాజు రవిచంద్ర లకు సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య నేతృత్వంలో స్థానిక గౌడ సంఘ నాయకులు, మాజీ ఎంపీపీ చింతలపాటి వెంకటేశ్వరరావు, ఆయన కుమారులు సత్యనారాయణ, శ్రీనివాసరావు ఏర్పాటుచేసిన విందు అదరహో అనిపించింది. సుమారు ఐదారు రకాలకు పైగా నాన్ వెజ్ ఐటమ్స్ కు అతిథులు ఫిదా అయ్యారు.

సమ్మె విచ్ఛిన్నానికి చేస్తున్న కుట్రలను తిప్పికొడతాం

సీఐటియు పట్టణ కన్వీనర్ కే సత్య



భిక్షాటన చేసి నిరసన

నవతెలంగాణ-పాల్వంచ

సమ్మె విచ్ఛిన్నానికి చేస్తున్న కుట్రలను తిప్పికొడతామని సీఐటీయూ పట్టణ కన్వీనర్ కే.సత్య తెలిపారు. పాల్వంచ తాసిల్దార్ ఆఫీస్ ఎదుట విఓఏల సమ్మెలో భాగంగా శనివారం భిక్షాటన చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమస్యల పరిష్కారానికి సమ్మెలోకి అనివార్యమైన పక్షంలో ఈ నెల 17 నుండి ప్రారంభం చేశారని చెప్పారు. మార్చి నెలలో మూడు రోజుల పాటు టోకెన్ సమ్మె నిర్వహించినా ప్రభుత్వంలో చలనం లేకపోయే సరికి నిరవధిక సమ్మెకి దిగారని అన్నారు. ఈ కార్యక్రమంను మద్దతుగా గ్రామ సంఘం ఓబిలు లక్ష్మీ స్వరూప, పిచ్చమ్మ, రమాదేవి, నాగమణి, రాములమ్మ, రజినీ వచ్చారు. వివోఏల అధ్యక్షురాలు అనూరాధ, కార్యదర్శి రమేష్, కోశాధికారి రమాదేవి, ఉమ, రోజా, పద్మ, జయ కృష్ణ వేణి, కల్పన మహేశ్వరి పాల్గొన్నారు.

113 శాతం బొగ్గు ఉత్పత్తి

కొత్తగూడెం ఏరియా జీఎం ఎస్.సుధాకర రావు

నవతెలంగాణ-కొత్తగూడెం



కొత్తగూడెం ఏరియా 2023-24 ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ నెలకు కొత్తగూడెం ఏరియాకు నిర్దేశించబడిన 10.14 లక్షల టన్నుల ఉత్పత్తి లక్ష్యానికి గాను 11.43 లక్షల టన్నులు ఉత్పత్తి చేసి 113 శాతం బొగ్గు ఉత్పత్తి లక్ష్యాన్ని సాధించడం జరిగిందని, మార్చి నెలలో రోడ్డు, రైల్ మార్గం ద్వారా 13.11 లక్షల టన్నుల బొగ్గు రవాణా చేసినట్లు కొత్తగూడెం ఏరియా జీఎం ఎస్.సుధాకర రావు తెలిపారు. శనివారం జీఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వివరాలు వెల్లడించారు. కొత్తగూడెం ఏరియా ఇప్పటి వరకు 499 వారసులకు కారుణ్య నియామకాల క్రింద ఉద్యోగ అవకాశాలు కల్పిచామన్నారు. 54 మంధికి ఉద్యోగం బదులు ఏక మొత్తం రుసుం చెల్లించామన్నారు. ఒకరికి నెలవారి భృతి మంజూరు చేశామన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశానుసారం రూ.10 లక్షల వరకు ఇంటి రుణంపై వడ్డీని పథకానికి కొత్తగూడెం ఏరియాలో 369 దరఖాస్తులకు గాను 348 మందికి మంజూరు పత్రాలు అందజేశామని, మిగిలిన 17 దరఖాస్తులకు సరైన పత్రాలు సమర్పించాల్సి ఉందని, వాటిని జత చేసిన వెంటనే మంజూరు పత్రాలు అందచేస్తామని తెలిపారు. రూ.10 లక్షల వరకు ఇంటి రుణంపై వడ్డీ కొరకు మంజూరు పత్రాలు తీసుకొన్న వారు 2022-23 ఆర్థిక సంవత్సరానికి గాను సరైన పత్రాలు సమర్పించినచో మే నెల జీతంతో ఇవ్వటం జరుగుతుందని తెలిపారు. గడచిన ఏప్రిల్ నెలలో జరిగిన పలు కార్యక్రమాల వివరాలు తెలిపారు. కొత్తగూడెం ఏరియా జీఎం జక్కం రమేష్ రామవరం గ్రామ పరిసర ప్రాంత ప్రజల లబ్ది కొరకు గౌతమ్ ఖని ఓసి ఈసి కండిషన్ లోని కమ్యూనిటీ డెవలప్‌మెంట్‌లో బాగంగా రామవరం సివిల్ ఆఫీసు ప్రాంగణంలో రూ.10 లక్షల వ్యయంతో నిర్మించిన ఆర్ఓ ప్లాంట్ (మినరల్ వాటర్ ప్లాంట్) ను ప్రారంభించారని తెలిపారు. 1 ఏప్రిల్ నుండి జూన్ 2023 వరకు కార్మికులకు మజ్జిగ, ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందచేసే కార్యక్రమాన్ని ప్రారంభించామని తెలిపారు. ఈ విలేకర్ల సమావేశంలో ఏరియా ఎస్ఓ టు జీఎం శ్రీరమేష్, డిజిఎం ఫైనాన్స్ టి.రాజ శేఖర్, ఇంచార్జ్ ఏజిఎం పర్సనల్ డి.కిరణ్ బాబు, డివై.ఎస్ఈ (ఐఈడి) కె.రాధా నాగ భూషణం, ఎస్టేట్స్ ఆఫీసర్ ఎం.శ్రీనివాస్, సీనియర్ పిఓ లు సుధాకర్, ఎం.మురళి, కో-ఆర్డినేటర్ సాగర్, పర్సనల్ డిపార్ట్‌మెంట్ సిబ్బంది పాల్గొన్నారు.



అకాల వర్షాల వల్ల నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలి

- బట్టా విజయ్ గాంధీ

నవతెలంగాణ -బూర్గంపాడు

అకాల వర్షాలు వల్ల నష్టపోయిన రైతాంగాన్ని తెలంగాణ రాష్ట్రం ప్రభుత్వం ఆదుకోవాలని కాంగ్రెస్ పార్టీ పినపాక నియోజకవర్గ నాయ కులు బట్టా విజయ్ గాంధీ అన్నారు. శనివారం బూర్గంపాడు మండల కేంద్ర పరిధిలో వున్న వరి ధాన్య కేంద్రాలను కాంగ్రెస్ పార్టీ నాయకులు సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షం కారణంగా తడుస్తున్న వారి ధాన్యంపై కప్పడానికి పట్టాలు పంపిణీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కొనుగోలు కేంద్రంలో ఉన్నటువంటి వరి ధాన్యాన్ని ప్రభుత్వం తక్షణమే కొనుగోలు చేయాలని ఆయన అన్నారు. వరి సాగు చేసిన రైతులు ఇటీవల అకాల వర్షాల వలన ఎంతో పంట నష్టపోయినారని ఆయన అన్నారు. ఈ విషయంపై వ్యవసాయ శాఖ అధికారులు, రాష్ట్ర ప్రభుత్వం అకాల వర్షాల వలన పంట నష్టపోయినటువంటి ప్రతి ఒక్క రైతు కుటుంబాన్ని గుర్తించి పంట నష్ట పరిహారం అందించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పినపాక నియోజకవర్గ బి.బ్లాక్ మహిళ అధ్యక్షురాలు బర్ల.నాగమణి, టౌన్ అధ్యక్షుడు మందా నాగరాజు, మాజీ మండల అధ్యక్షుడు బెల్లంకొండ వాసుదేవరావు, పుల్లపెల్లి సుధాకర్ రెడ్డి, సర్పంచులు పాయం.వెంకటేశ్వర్లు, తాటి.వీరాంజనేయులు, చర్ప.వెంకటేశ్వర్లు, యువజన నాయకులు శెనగ.కిషోర్ పాల్గొన్నారు.

నిర్మాణ్ సంస్థ ఆధ్వర్యంలో స్వయం గృహ ప్రవేశాలు

జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభించిన జెసి కర్నాటి వెంకటేశ్వర్లు

నవతెలంగాణ-దుమ్ముగూడెం

మండలంలోని యం కాశీనగం, సున్నం బట్టి గ్రామాలలో నిర్మాణ్ స్వచ్ఛంద సంస్థ హైదరాబాద్ వారి ఆర్థిక సహాయంతో నిర్మించిన గృహాలలో శనివారం లబ్దిదారులతో స్వయం గృహ ప్రవేశాలు చేశారు. గృహాలను జాయింట్ కలెక్టర్ కర్నాటి వెంకటేశ్వర్లు జ్యోతి ప్రజ్వలను చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైదరాబాద్‌కు చెందిన నిర్మాణ్ సంస్థ గ్రామీణ పేద ప్రజలకు, గోదావరి వరద ముంపు బాధితుల స్వయం గృహ నిర్మాణంలో భాగంగా ఒక గది రేకుల షెడ్‌తో యం కాశీనగరం గ్రామంలో 74, సున్నంబటి గ్రామంలో 13 ఇండ్లు నిర్మించడం జరిగిందన్నారు. దీని వలన నిరుపేదలకు సొంతింటి కళ సాకారం అయిందని ఈ సందర్భంగా నిర్మాణ స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో నిర్మాణ్ సంస్థ ముఖ్య కార్యనిర్వహణాధికారి మయూర్, డైరెక్టర్ అబ్దుల్, కాశీనగరం గ్రామ పంచాయితీ సర్పంచ్ పూనెం దుర్గ, ఉపసర్పంచ్ గడ్డం సతీష్, గడ్డ ఆదాము, సిపిఐ(ఎం) నాయకులు యలమంచి శ్రీనుబాబు, వేమాని వెంకటేశ్వర్లు, చింతం శిలోమన్, నాగరాజు, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

కార్మికులు ఆరోగ్య పరీక్షలు నిర్వహించుకోవాలి

జిల్లా కలెక్టర్ అనుదీప్

నవతెలంగాణ-పాల్వంచ

మే డే కార్మిక దినోత్సవం సందర్భంగా ఆరోగ్య కేంద్రాల్లో కార్మికులు ఆరోగ్య ఉచితంగా పరీక్షలు నిర్వహించుకోవాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ తెలిపారు. ఉచిత ఆరోగ్య క్యాంపులు నిర్వహణపై శనివారం కలెక్టర్ ఒక ప్రకటన జారీ చేశారు. ఆరోగ్య క్యాంపులు నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేయాలని ఆయన కార్మిక శాఖ అధికారులను ఆదేశించారు. కార్మిక శాఖ నందు నమోదు కాబడి, గుర్తింపు కార్డు పొందిన భవన నిర్మాణ కార్మికులందరికీ హెల్త్ కేర్ ఆధ్వర్యంలో మెగా హెల్త్ క్యాంపులు ఏర్పాటు ద్వారా కార్మికులందరి ఆరోగ్య పరీక్షలు చేపడుతున్నట్లు తెలిపారు. 50కి పైగా పరీక్షలు ఉచితంగా నిర్వహించడం జరుగుతుందని ఆయన చెప్పారు. మే 1వ తేది నుండి 3వ తేది వరకు హెల్త్ క్యాంపులు నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. మే 1, 2 తేదీలలో బూర్గంపహాడ్ మండల పరిధిలోని పినపాక, పట్టినగర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలోను 3వ తేదీన ఉప్పుసాక గ్రామంలో ఈ ప్రత్యేక ఆరోగ్య క్యాంపులు నిర్వహించనున్నట్లు ఆయన చెప్పారు. పైన పేర్కొన్న కేంద్రాలలో కార్మికులందరికి ఆరోగ్య పరీక్షలు నిర్వహణ తదుపరి జిల్లాలోని మిగిలిన మండల కేంద్రాలలో క్యాంపులు నిర్వహించడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. ఇతర వివరాలకు ఈ దిగువ తెలిపిన సహాయ కార్మిక అధికారి ఎండి షర్పుద్దీన్, కామన్ సర్వీస్ సెంటర్ జిల్లా కో ఆర్డినేటర్ ఎస్‌కే అక్బర్ అలీ నంబర్లుకు కాల్ చేసి సహాయతను పొందాలని ఆయన సూచించారు.

చెట్ల ఆకులు తింటూ .. బిక్షాటన చేస్తూ నిరసన


భద్రాచలం రూరల్ :

13వ రోజు గ్రామదీపికల దీక్షలు

నవతెలంగాణ -బూర్గంపాడు

విఓఎలకు కనీస వేతనం 26 వేలు ఇవ్వాలని కోరుతూ చేపట్టిన విరవధిక సమ్మె శనివారం నాటికి 13 రోజులకు చేరుకుంది. ఈ సందర్భంగా సమ్మె రూపాలలో భాగంగా బిక్షాటన చేస్తూ .. ఆకులూ అలములు తింటూ .. నిరసన వ్యక్తం చేశారు. మాకు ఉద్యోగ భద్రత కల్పించాలని ప్రభుత్వాధికారులను వేడుకున్నారు. మండల కేంద్రంలోని సమ్మె శిబిరాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు, టిడిపి, బిఎస్పి నాయకులు సందర్శించి సంఘీభావాన్ని ప్రకటించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు సుధాకర్ రెడ్డి, బట్టా విజయాగాంధీ బిఎస్పి నాయకులు కేసుపాక వెంకట రమణ, టిడీపి నాయకురాలు మాధవిలత మాట్లాడారు. విఓఎల న్యాయమైన డిమాండ్స్‌ను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని, సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి కనీస వేతనం 26 వేలు ఇవ్వాలని , వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని వారు అన్నారు. అదేవిధంగా సిఐటియు మండల కన్వీనర్ బర్ల తిరుపతయ్య మట్లాడుతూ ఇకనైనా ప్రభుత్వం మొద్దునిద్ర వీడి విఓఎల సమ్మెకు పరిష్కారం చూపాలని, లేనిచో మే 3న కలెక్టరేట్ల వద్ద వంట వార్పుతో నిరసన వ్యక్తం చేస్తూ ధర్నా నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో 62 మంది విఓఎలు పాల్గొన్నారు.

వీవోఏల దీక్షలకు తెలుగుదేశం మద్దతు

మణుగూరు : వీవోఏల దీక్షకు తెలుగుదేశం పార్టీ సంపూర్ణ మద్దతును, సంఘీభావాన్ని శనివారం తెలిపారు. ఈ సందర్భంగా తెలుగుదేశం నియోజకవర్గ నాయకులు వట్టం నారాయణ దొర మాట్లాడారు. ఈ కార్యక్రమంలో టిడిపి పినపాక నియోజకవర్గం నాయకులు వట్టం నారాయణ దొర, సర్పంచ్ బచ్చల భారతి, మండల అధ్యక్షులు దొడ్డి కృష్ణ, మండల నాయకులు మల్లీడి లోకేశ్వరరావు, యలమాటి పూర్ణచంద్రరావు, పాల్గొన్నారు.

దమ్మపేట : మండల కేంద్రంలో సమ్మె చేపట్టిన విఓఏలకు మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆనాడు తెలంగాణ ఉద్యమంలో సకలజనుల సమ్మె సమయంలో వివిధ కాంట్రాక్ట్ ఉద్యోగులు, కాంట్రాక్టు కార్మికులు ఆ సమయంలో తెలంగాణ రాష్ట్ర సాధించడానికి ఎంతగానో కృషి చేశారన్నారు. ఉద్యమం సమయంలో తెలంగాణ రాష్ట్ర ఏర్పడితే మీకు ఉద్యోగ భద్రతను కల్పిస్తానని ఆనాడు నాయకత్వం వహించిన కేసీఆర్ ఈనాడు ముఖ్యమంత్రి అయ్యి ఆనాడు ఇచ్చిన మాటను మరిచారని అన్నారు. వివోఏల న్యాయమైన డిమాండ్స్ ను తెలంగాణ ప్రభుత్వం పరిష్కరించాలని కోరారు, ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పానుగంటి సత్యం, అత్తులూరి వెంకట రామారావు, మురహరి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



దమ్మపేట

ఆకులు తింటూ నిరసన వ్యక్తం చేసిన వివోఏలు

భద్రాచలం రూరల్ : 13 రోజు ఐకెపి దీక్షలను సీఐటియు పట్టణ కన్వీనర్ ఎంబి నర్సారెడ్డి ప్రారంభించారు. ఆకులు తింటూ నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో శ్రామిక మహిళ పట్టణ కన్వీనర్ మర్లపాటి రేణుక, సిఐటియు పట్టణ కమిటీ సభ్యులు జీ లక్ష్మణ్, సంతోష్, రామకృష్ణ, డీవైఎఫ్ఐ నాయకులు సతీష్, వివోఏల సంఘం సభ్యులు వెంకటలక్ష్మి, సీతారత్నం, జానకి రాము పాల్గొన్నారు. శ్రీ వెంకటేశ్వర కార్పెంటర్స్ వర్కర్స్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు అను గోజు మధుసూదనాచారి, అప్పారి రాము, హరిబాబు, వెంకటరామ సురేష్, వివిధ డ్వాక్రా గ్రూపు లీడర్స్ తదితరులు సంఘీభావం తెలిపారు.

ఆదివాసీ గిరిజన సంఘం మహాసభలను జయప్రదం చేయండి

రైతు సంఘం జిల్లా కార్యదర్శి

అన్నవరపు సత్యనారాయణ

నవతెలంగాణ-పాల్వంచ



మే 3, 4, 5, 6 తేదీలలో భద్రాచలంలో జరిగే తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర మూడో మహాసభలను జయప్రదం చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి అన్నవరపు సత్యనారాయణ పిలుపునిచ్చారు. శనివారం పాల్వంచలో మంచికంటి భవన్లో జరిగిన మండల జనరల్ బాడీ లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రంలో గిరిజనులు అందరికంటే వివక్షత గురవుతున్నారని అటువంటి వెనకబడిన గిరిజనుల అభివృద్ధి కోసం కృషి చేస్తున్న తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం రాష్ట్ర మూడో మహాసభలు భద్రాచలంలో జరగటం శుభ పరిణామం అని ఆయన అన్నారు. రాష్ట్రంలో అంతరించిపోతున్న గిరిజన తెగలను వారి సంస్కృతిని ఈ మహాసభల ద్వారా వెలుగులోకి తీసుకురావడం కోసం ఆదివాసి గిరిజన సంఘం కృషి చేయడం అభినందనీయమని ఆయన తెలిపారు. ఇందుకోసం మూడు నాలుగు తేదీల్లో గిరిజన సాంస్కృతి పేరుతో కల్చరల్ ఫెస్ట్ ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన అన్నారు. ఈ ఫెస్ట్‌లో అన్ని రకాల గిరిజన సంస్కృతికి సంబంధించిన కళారూపాలని ప్రదర్శించటం జరుగుతుందని జిల్లాలో ఉన్న అన్ని రకాల కళా ప్రదర్శనలు ఈ ఫెస్ట్ ద్వారా ప్రదర్శించాలని ఆయన కోరారు అదేవిధంగా గిరిజన హక్కులను అటవీ హక్కుల చట్టాన్ని అమలు చేసే విధంగా కృషి చేయాలని డిమాండ్ చేస్తూ ఐదో తారీకు జరిగే గిరిజన ప్రదర్శన బహిరంగ సభను గిరిజలంతా పాల్గొని జయప్రదం చేయాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కొండబోయిన వెంకటేశ్వర్లు, నాయకులు పదం దేవా రామకృష్ణ, నరేష్, రాము, సురేష్, దేవా రమేష్ తదితరులు పాల్గొన్నారు.



వీఓలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలి

నవతెలంగాణ-కొత్తగూడెం

విఓలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలి, కనీసవేతనం చెల్లించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కాసాని ఐలయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా విఓఏలు సమ్మె దీక్షలు శనివారం నాటికి 13వ రోజుకు చేరుకున్నాయి. స్థానిక బస్టాండ్ సెంటర్‌లో జరుగుతున్న సమ్మె శిబిరాన్ని కాసాని ఐలయ్య సందర్శించి, సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి డి.వీరన్న, రేష్మ, మాధవి, స్వరూప, మైమున్నీసా, అరుణ, సత్యవతి, జయదా, సఫియా, పద్మ, పద్మావతి, రమణ, తదితరులు పాల్గొన్నారు.

పలువురి సంఘీభావం...

కొత్తగూడెం బస్టాండ్ సెంటర్‌లో జరుగుతున్న విఓఏలా 13వ రోజు సమ్మె శిబిరాన్ని పలువురు నాయకులు సందర్శించి సంఘీభావం తెలిపారు. అనంతరం రైతు సంఘం జిల్లా కార్యదర్శి అన్నవరపు సత్యనారాయణ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి రేపాకుల శ్రీనివాస్, గొర్రెల మేకల సంఘం జిల్లా కార్యదర్శి బచ్చలకూర శ్రీనివాస్, ప్రజా నాట్య మండలి జిల్లా అధ్యక్షులు మల్లపోయిన లింగయ్య మాట్లాడారు.

భద్రాచలంలో జరిగే బహిరంగ సభకు తరలిరండి

- మహాసభల పోస్టర్ ఆవిష్కరణలో

టీఏజీఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి కారం పుల్లయ్య

నవతెలంగాణ-దుమ్ముగూడెం

తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం 3వ రాష్ట్ర మహాసభల సందర్భంగా 5వ తేదీన జరిగే భద్రాచలంలో జరిగే బహిరంగ సభకు వేలాదిగా ప్రజలు తరలి రావాలని టీఏజీఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి కారం పుల్లయ్య పిలుపునిచ్చారు. శనివారం మండలంలోని పెద్దబండిరేవు, గడ్డోరిగట్ట, పెద్దనల్లబల్లి గ్రామాలలో జరిగిన జనరల్ బాడీ సమావేశాల సందర్భంగా టీఏజీఎస్ రాష్ట్ర మహాసభల పోస్టర్‌ను ఆయన విడుదల చేశారు. ఈ సందర్భంగా పుల్లయ్య మాట్లాడుతూ.. జంగిల్ జమీన్ హమారా అనే నినాదంతో పోరాడిన ఆదివాసీ ఉద్యమ వీరులు కొమరం భీం, అల్లూరి సీతారామరాజు, రాంజీ గోండ్, సమ్మక్క, సారక్క, అమరజీవులు కుంజా బొజ్జి, సున్నం రాజయ్యల స్ఫూర్తితో నిర్వహించే బహిరంగ సభ గిరిజనుల భూమి, హక్కుల సాధనే లక్ష్యంగా నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. మహాసభల సందర్భంగా 3,4 తేదీలలో రేలా పండుం పేరిట గిరిజన సంస్కృతి, సాంప్రదాయాలను కళా రూపాల ద్వారా తెలిపే విధంగా సాంస్కృతిక ఉత్సవాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు వాగె ఖాదర్‌బాబు, వ్యవసాయకార్మిక సంఘం నాయకలు సోయం వీర్రాజు, గిరిజన సంఘం నాయకులు పాయం హరిబాబు, ఐద్వా మండల అధ్యక్షురాలు సోయం సుశీల, సోయం నర్సింహారావు, పాయం హరిబాబు, సారయ్య, అపకా బాబు తదితరులు పాల్గొన్నారు.



వ్యవసాయ న్యాయ సహాయక కేంద్రాన్ని ప్రారంభించిన మెజిస్ట్రేట్

నవతెలంగాణ-మణుగూరు

పట్టణంలోని గుట్ట మల్లారం రైతు వేదిక నందు వ్యవసాయ న్యాయ సహాయక కేంద్రాన్ని ప్రథమ శ్రేణి జ్యుడిషియల్ మెజిస్ట్రేట్ మండల సేవ న్యాయాధికార సంస్థ చైర్మన్ ఎం.వెంకటేశ్వర్లు శనివారం ప్రారంభించారు. అనంతరం జరిగిన సదస్సులో సబ్ డివిజన్ రైతులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. రైతులకు వ్యవసాయ కార్మికులకు సంబంధించిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాల విషయంలో ఏమైనా సమస్యలు ఉంటే న్యాయ సహాయ కేంద్రాన్ని ఆశ్రయించి తగిన సహాయాన్ని పొందాలని సూచించారు. అదేవిధంగా పంటలకు సంబంధించిన క్రాఫ్ ఇన్సూరెన్స్ భూములకు సంబంధించి తదితర సమస్యలపై కేంద్రాన్ని ఆశ్రయించి తమ సమస్యలను ఒక దరఖాస్తు రూపంలో అందిస్తే తగిన న్యాయం చేసే అందుకు కృషి చేయడం జరుగుతుందన్నారు. లీగల్ ఎయిడ్ అథారిటీ ఆధ్వర్యంలో ఇప్పటికీ ఉచిత న్యాయం అందించేందుకు లీగల్ ఎయిడ్ కౌన్సిలర్లను ఏర్పాటు చేశామన్నారు. అనంతరం న్యాయవాదులు మాట్లాడుతూ వ్యవసాయ లీగల్ ఎయిడ్ సెంటర్ ద్వారా వ్యవసాయ రంగానికి సంబంధించి పలు చట్టాలను వినియోగించుకోవాలని సూచించారు. వ్యవసాయ అధికారులు తావుర్యా లాల్ చందులు మాట్లాడుతూ భూసారం రోజురోజుకు తగ్గుతుందని భూసారాన్ని పెంపొందించేందుకు పంట మార్పిడి విధానాన్ని పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షురాలు సరస్వతి, సెక్రటరీ చిర్ర రవి, న్యాయవాదులు విజయ్, డి.కవిత, సాంబ, గుట్ట మల్లారం సర్పంచ్ ముత్తయ్య సొసైటీ చైర్మన్ కుర్రి నాగేశ్వరరావు, వ్యవసాయ అధికారులు రామ్ శివరాం, వీరేంద్ర నాయుడు లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.



అనుదినం... జనస్వరం

నవతెలంగాణ

ఆదివారం 30-4-2023

సమగ్ర తెలుగు దినపత్రిక

సంపుటి : 9 | సంచిక : 68 | Published from Khammam, Rangareddy, Hyderabad, Karimnagar | www.navatelangana.com | 10 పేజీలు + సోపతి (వెబ్‌లో) | వెల : 8.00

రెజ్లర్ల ఆందోళన

కరెంట్ కట్...వాటర్ కట్..

- ప్రభుత్వ తీరు ఆమోదయోగ్యంకాదు: సీతారాం ఏచూరి



న్యూఢిల్లీ : లైంగిక వేధింపులకు పాల్పడిన భారత రెజ్లింగ్ సమాఖ్య (డబ్ల్యుఎఫ్ఐ) అధ్యక్షుడు, బిజెపి ఎంపీ బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్‌ను అరెస్టు చేయాలని దేశ రాజధాని ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద గత ఏడు రోజులుగా ఆందోళన చేస్తున్న రెజ్లర్లకు వాటర్, కరెంట్ కట్ చేశారు. ఢిల్లీ పోలీసులు వడిగట్టిన ఈ అప్రజాస్వామ్య చర్యలపై రెజ్లర్లు మండిపడుతున్నారు. మరోవైపు ...7లో



ఇది తెలంగాణకు గర్వకారణం...

ఆత్మగౌరవం ఇనుమడించేలా కొత్త సచివాలయం

- సకల జనుల సంక్షేమ పాలనే లక్ష్యం : కేసీఆర్

నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

అనేక త్యాగాలు, శాంతియుత పార్లమెంటరీ పంథాతో సాధించుకున్న తెలంగాణ రాష్ట్రం, అనతి కాలంలోనే దేశానికే ఆదర్శంగా నిలిచిందని ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రతిష్ట మహోన్నతంగా వెలుగులీనేలా, ప్రజల ఆత్మగౌరవం మరింత ఇనుమడించేలా ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా, వినూత్నరీతిలో అత్యద్భుతంగా తెలంగాణ సచివాలయాన్ని నిర్మించుకున్నామని చెప్పారు. ఇది యావత్ తెలంగాణ సమాజం గర్వించదగ్గ గొప్ప సందర్భమని వ్యాఖ్యానించారు. "డా. బీఆర్. అంబేద్కర్ తెలంగాణ సచివాలయం" ప్రారంభోత్సవ శుభ సందర్భంలో ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. అనేక అపోహలు సష్టించిన విమర్శలు అడ్డంకులను దాటుకుంటూ దఢ సంకల్పంతో ప్రారంభమైన నూతన సచివాలయ నిర్మాణం, అనతి కాలంలోనే దేశానికే వన్నె తెచ్చేలా పూర్తయి, ప్రజలకు అందుబాటులోకి రావడం పట్ల సీఎం హర్షం వ్యక్తం చేశారు. భవిష్యత్తు తరాల పరిపాలన అవసరాలను దష్టిలో ఉంచుకుని అత్యంత గొప్ప సాంకేతిక విలువలతో కూడిన నిర్మాణ కౌశలంతో సెక్రటేరియట్ పూర్తయిందన్నారు. అన్ని రకాల ప్రమాణాలను పాటిస్తూ, అనేక విశిష్టతలను సొంతం చేసుకున్న ఈ సౌధం, దేశంలోనే తొలి పర్యావరణ అనుకూల మహాద్భుత కట్టడమని సీఎం వ్యాఖ్యానించారు. ప్రశాంతతను ప్రసాదించే దేవాలయం మాదిరి, చూస్తేనే కడుపు నిండే విధంగా.. అత్యంత ...7లో

వడ్లు ఎత్తట్లేదు...!

కాంటాలు వేసినా.. రవాణా కావట్లేదు

రోజుల తరబడి ఎదురుచూసినా లారీలు రావట్లేదు..!

- మందకొడిగా ధాన్యం కొనుగోళ్లు
- అకాల వర్షాలతో అన్నదాతల్లో ఆందోళన

నవతెలంగాణ - ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి

ధాన్యం కొనుగోలు కేంద్రాల విషయంలో అన్నదాతల్లో ఆందోళన నెలకొంది. రాష్ట్ర వ్యాప్తంగా కేంద్రాలు ప్రారంభించి పక్షం రోజులవుతున్నా కొనుగోళ్లు మాత్రం ఊపందుకోవడం లేదు. ఓవైపు అకాల వర్షాలు వెంటాడుతుండటంతో రైతుల్లో ఆందోళన అలుముకుంటోంది. రాశుల కొద్దీ ధాన్యం కేంద్రాల్లో ఉన్నా కొనుగోళ్లు మాత్రం మందకొడిగా సాగుతున్నాయి. కొనుగోలు చేసిన వడ్లను సైతం వెంటనే తరలించే పరిస్థితి లేదు. ధాన్యం కేంద్రానికి తెచ్చినప్పటి నుంచి మిల్లులకు చేర్చే వరకు రైతులదే బాధ్యత అనే నిబంధన ఉంది. ఈ ప్రక్రియలో ఏ కొద్ది జాప్యం జరిగినా ఆరుగాలం కష్టం వర్షం పాలయ్యే అవకాశం ఉండటంతో రైతులు భయాందోళనకు గురవుతున్నారు. కాంటాలు వేసిన ధాన్యాన్ని సైతం లారీలు లేక తరలించడం లేదు. ఈ క్రమంలో చాలా చోట్ల ధాన్యం రాశులు తడిసి వడ్లు ...7లో



నేడే కొత్త సెక్రటేరియట్ ప్రారంభం

భారీగా ఏర్పాట్లు



వివరాలు 8లో

హమాలీల రక్షణ కోసం

వెల్ఫేర్ బోర్డు ఏర్పాటుచేయాలి

వివరాలు 8లో..

ప్రమాదంలో దేశం

మనువాదాన్ని మళ్లీ తెచ్చే కుట్ర

- అదే జరిగితే....మనమంతా మళ్లీ బానిసత్వంలోకే
- ఒక్కటవుదాం....ఐక్యంగా పోరాడుదాం
- పూలే, అంబేద్కర్ జన జాతరలో వక్తల పిలుపు



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

మతోన్మాద ఆర్‌ఎస్‌ఎస్, బీజేపీ శక్తులు మళ్లీ మనువాదాన్ని అమలు చేసేందుకు కుట్రలు చేస్తున్నాయని పలువురు వక్తలు తెలిపారు. శనివారం హైదరాబాద్ బాగ్‌లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రం ఎదుట కుల వివక్ష వ్యతిరేక పోరాట సమితి (కేవీపీఎస్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి స్కైలాబ్ బాబు అధ్యక్షతన పూలే, అంబేద్కర్ జన జాతర ముగింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ ఏ బానిసత్వం, అంటరానితనం, మనువాదం పోవాలని మహనీయులు పూలే, అంబేద్కర్ తమ జీవితాలను అంకితం చేశారో, వాటిని తిరిగి తెచ్చేందుకు కేంద్రంలోని బీజేపీ సర్కార్ రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేస్తున్నదని విమర్శించారు. ప్రజలు అప్రమత్తంగా లేకపోతే తిరిగి శాశ్వత బానిసత్వంలోకి తీసుకెళ్లే ప్రమాదముందని హెచ్చరించారు.

రిటైర్డ్ ఐఏఎస్ అధికారి గోపాల్ రావు మాట్లాడుతూ భారతదేశపు మొట్టమొదటి సాంఘిక విప్లవకారులు పూలే, అంబేద్కర్‌అని కొనియాడారు. అందరికి సమాన హక్కులు, అవకాశాలు రావాలని అంబేద్కర్ కోరుకున్నారనీ, బీజేపీ ఆయన ఆశయాలను, కన్న కలలను వెనక్కి తీసుకెళ్తున్నదని విమర్శించారు. రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీసే ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు. సమాజాన్ని విడగొట్టే దుర్మార్గవాదానికి వ్యతిరేకంగా ఐక్యపోరాటానికి ప్రజలు కదిలి రావాల్సిన సమయం ఆసన్నమైందని పిలుపునిచ్చారు. హైదరాబాద్...7లో



రజకుల సమస్యల పరిష్కారానికి చర్యలు

ఇండ్లు లేని వారికి డబుల్ బెడ్‌రూమ్స్

- రజక సంఘం రాష్ట్ర మహాసభలో మంత్రి ఎర్రబెల్లి
- జనగామలో రజకుల భారీ ప్రదర్శన

నవతెలంగాణ-జనగామ

రజక వృత్తిదారుల సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలా చర్యలు తీసుకుంటుందని పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర మూడో మహాసభ సందర్భంగా సంఘం రాష్ట్ర కార్యదర్శి ...7లో

తెలంగాణ అభివృద్ధి గజినీలకు

అర్థం కావట్లే..

లింగాయతులను ఓబీసీలో చేర్చాలని తీర్మానం చేసినం

వివరాలు 7లో..

సంపాదకీయం

సిగ్గు సిగ్గు!

"నిగ్గదీసి అడుగు ఈ సిగ్గులేని పాలకులను, అగ్గి తోటి కడుగు కల్మషాల మనస్సులను" అని పాడుకోవటమే కాదు, నిగ్గదీయాల్సిన సమయం ఆసన్నమయింది. ఇంకా ఎంతకాలం చూస్తాం! ఇది ఫాసిస్టు శక్తులు నెరపుతున్న ప్రభుత్వమే కాదు, రేపిస్టు ప్రభుత్వం కూడా అని పేర్కొన్న భార్గవ వ్యాఖ్యానం అక్షరాలా వాస్తవం. అప్పుడు ఆసిఫా ఘటనలో చూశాం, హత్రాస్, ఉన్నావో, బిల్కిస్ బానో ఘటనల్లోనూ చూశాం. హత్యలూ, లైంగిక దాడులు

భారత ఒలింపిక్ సంఘం అధ్యక్షురాలు పీటీ ఉష మాత్రం ఇలా రోడ్లమీదకు రావడం మర్యాదకాదన్నది. కమిటీ నివేదిక వచ్చే వరకూ వేచిచూడమన్నది. వారు చేస్తున్నది ఆటకూ దేశానికి మంచిది కాదని వాక్రుచ్చారు. నిజమే దేశానికీ, ఆటకే కాదు, వాళ్లకూ ఈ వేధింపులు అస్సలు మంచివికావు. ఉషకు మహిళగా మర్యాద గురించి ఎవరికి చెప్పాలో తెలియదా? రాజ్యసభ సభ్యత్వం, పదవులూ మాటలిలా పలికిస్తాయి మరి! సుప్రీం కోర్టు పోలీసులను చివాట్లు పెట్టేదాకా ఎఫ్ఐఆర్ బుక్ చేయలేదంటే, ఎంత మందంగా మారిందీ పాలనకు!

చేసిన వారిని విడుదల చేయటం, సత్కారాలు చేయటం, రేపిస్టులకండగా నిలవడం, శిక్షలు తగ్గించడం, మంత్రులుగా నియమించడం, ఎంపీలను, ఎమ్మెల్యేలను చేయటం, ఎన్నికల్లో టిక్కెట్లివ్వడం కళ్లారా చూస్తూనే ఉన్నాం. ఇంకేం సిగ్గు వాళ్లకి! బ్రిజ్ భూషణ్‌శరణ్‌లు, కుల్దీప్ సెంగార్‌లు, స్వామి చిన్మయానందలు... ఎందరెందరో ఈ దేశపు నాయకులు. అసెంబ్లీలలో, చట్టసభలలో నీలిచిత్రాలు తిలకిస్తూ సంస్కృతీ జపం చేసే తన్మయులు, యడ్యూరప్పలు, బసప్పలు ఈ దేశానికి పట్టిన దుర్గతి తిప్పలు!

ప్రపంచ వేదికలపై జాతీయ జెండాను రెపరెపలాడించి, దేశాన్ని గర్వపడేలా చేసిన భారత మల్లయుద్ధయోధలు మళ్లీ న్యాయం కోసం రోడ్లమీదకొచ్చారు. 'బేటీ బచావో' నినాదమిచ్చిన నాయకుడు నిజంగానే ఆడపిల్లల వేదనను అర్థం చేసుకుంటాడను కున్నారు. కుస్తీ పోటీలో యోధులై పోరాడిన వాళ్ల నిస్సహాయంగా కన్నీళ్లు కారుస్తుంటే, గుండె కరుగుతుందేమో అనుకున్నారు. కానీ అది ఫొటోషూట్ జీవమని, కరగని శిలా హృదయమని భావించలేదు వారు. ఐదునెలల క్రితం నిరసన తెలిపితే, మీకు జరిగిన అన్యాయంపై విచారణ చేపడతామని చెప్పి పంపిన ప్రభుత్వం, ఇంతవరకూ స్పందించకపోవడంతో తిరిగి రోడ్డెక్కారు భారత రెజ్లింగ్ మహిళలు. భారత రెజ్లింగ్ సమాఖ్య అధ్యక్షుడు బ్రిజ్ భూషణ్ లైంగికంగా వేధిస్తున్నాడని ఏడుగురు రెజ్లర్స్ సాక్ష్యాలతో సహా నిరూపిస్తామని ఫిర్యాదు చేసినా, ఇన్ని నెలలు గడిచినా ఒక్క కేసూ నమోదు చేయలేదు ప్రభుత్వం. ఆ ఏడుగురిలో ఒక మైనరు అమ్మాయి ఉంది. ఢిల్లీ జంతర్ మంతర్ దగ్గర రాత్రింబవళ్లు రోడ్లమీదనే ఉంటూ, మాకు న్యాయం చేయండీ అని ఘోషిస్తున్నా, సున్నిత మనస్కుడు అయిన మన నాయకుడు ప్రతిస్పందించ డమే లేదు. ఎందుకనంటే సదరు బ్రిజ్ భూషణుడు ఉత్తర ప్రదేశ్‌లో బీజేపీ ఎంపీగా ఉన్నాడు. పదవులను అడ్డం పెట్టుకుని ఆ రాష్ట్రంలో యాభై విద్యా సంస్థలకు పైగా కలిగివుండి, కోట్లాది ధనార్జనతోనే కాక ముప్పయిదాకా క్రిమినల్ కేసులూ, మర్డర్ కేసులూ ఉన్నవాడిపై చర్యలు తీసుకోవడం అతిక్ అహ్మద్‌ను ఎన్‌కౌంటర్ చేసినంత తేలికనా యేమి! కానేకాదు!



భారతదేశ గౌరవాన్ని పెంచిన ఈ రెజ్లర్ల కంటే బ్రిజ్ భూషణుడే వారికి ఎక్కువ. మనం అర్థం చేసుకోలేక పోతున్నాం కానీ వాళ్లేపని చేయాలో అదే చేస్తున్నారు. అది వారి సహజ లక్షణం. రేపిస్టుల వైపే నిలుస్తారు. మాటలకు మాత్రం తేనెను పూస్తారు అంతే! ఇక స్మృతి ఇరానీ, ప్రజ్ఞాఠాకూర్, సాధ్వీరితంభర మొదలైన మనువాదీ మహిళా మణులు ఒక్కపలుకు పలికినా మర్యాదలు మంటకలుస్తాయి! సాటి స్త్రీల వెతలు వీరి చెవి సోకవు.

అందుకే బాధిత రెజ్లర్లు వినేష్ పోగట్, సాక్షి మాలిక్, బజరంగ్ పూనియాలు వాళ్లను మాట్లాడమని ఏమీ కోరలేదు. కానీ తోటి క్రీడాకారులను ప్రశ్నించారు. క్రికెట్ క్రీడాకారులను దేశం అభిమానిస్తది కదా! వాళ్లెందుకు తోటి క్రీడాకారుల గురించి మాట్లాడరు? అమెరికాలో బ్లాక్ లైవ్స్ మ్యాటర్‌పై మాట్లాడిన వారు, దేశంలోపల అన్యాయం గురించీ మాట్లాడాలికదా! ఒకే ఒక్క కపిల్‌దేవ్ మాట్లాడాడు. అభినవ బింద్రా మాట్లాడిండు. నీరజ్ చోప్రా, సానియా మీర్జా, వీరేంద్ర సెహ్వాగ్, నటుడు సోనూసూద్ గొంతులు విప్పారు. అన్యాయానికి వ్యతిరేకంగా జరిగే కుస్తీ పోటీలో కచ్చితంగా విజయం సాధిస్తారని నైతిక మద్దతు ప్రకటించారు. అంతే కాదు బృందాకరత్, ప్రియాంకగాంధీ, ఐద్వా జాతీయ నాయకులు మరియం ధావలే, కె.కె. శైలజ, పి.కె శ్రీమతి పోరాటానికి మద్దతు తెలిపారు. మన మంత్రి కేటీఆరూ న్యాయం జరగాలన్నారు. కానీ భారత ఒలింపిక్ సంఘం అధ్యక్షురాలు పీటీ ఉష మాత్రం ఇలా రోడ్లమీదకు రావడం మర్యాదకాదన్నది. కమిటీ నివేదిక వచ్చే వరకూ వేచిచూడమన్నది. వారు చేస్తున్నది ఆటకూ దేశానికి మంచిది కాదని వాక్రుచ్చారు. నిజమే దేశానికీ, ఆటకే కాదు, వాళ్లకూ ఈ వేధింపులు అస్సలు మంచివికావు. ఉషకు మహిళగా మర్యాద గురించి ఎవరికి చెప్పాలో తెలియదా? రాజ్యసభ సభ్యత్వం, పదవులూ మాటలిలా పలికిస్తాయి మరి! సుప్రీం కోర్టు పోలీసులను చివాట్లు పెట్టేదాకా ఎఫ్ఐఆర్ బుక్ చేయలేదంటే, ఎంత మందంగా మారిందీ పాలనకు! దేశ గౌరవం కోసం, పతకాల కోసం నాడు కుస్తీలు పడితే, నేడు తాము గౌరవంగా బతకటం కోసం నిజమైన కుస్తీ పడుతున్నారు. రెజ్లర్ల పోరాటానికి జేజేలు! ప్రభుత్వమా! సిగ్గు సిగ్గు!

'మేడే' అగ్నిజ్వాలలు ఇంకా రగులుతూనే ఉన్నాయి...

మేడే అనగానే మనకు గుర్తొచ్చేది.. ఎనిమిది గంటల పనిదినం.. కష్టజీవుల రక్తంతో తడిసిన ఎర్రపతాకం.. చికాగో అమరవీరుల త్యాగఫలితం.. పోరాడి సాధించుకున్న హక్కుల దినం.. సంపదకు మూలం శ్రామిక స్వేదం.. బానిసత్వాన్ని ఎదిరించిన వీరత్వం.. రణ, గణ గొంతుకలై ధ్వనించిన ధీరత్వం.. ఉవ్వెత్తున ఎగిసే అగ్నికణికలు.. పాలకవర్గాలను పడగొట్టే ఉక్కు పిడికిళ్ళు..

మేడే అనేది ప్రపంచ కార్మిక దినోత్సవం. దీని సుదీర్ఘ పోరాట చరిత్ర ప్రస్తుత పరిస్థితుల్లో ప్రతీ కుటుంబం చర్చించుకోవడం అనివార్యం. ఎందుకంటే ఉదయం లేవగానే ఫ్యాక్టరీకి వెళ్లే కార్మికుడు, చేతిలో బ్యాగు పట్టుకుని ఆఫీస్‌కు వెళ్లే ఉద్యోగి వరకు అందరూ ఏదో ఒక రంగంలో పనిచేస్తున్నవారే. అలాంటి శ్రమజీవులందరికీ ఈ రోజు 8 గంటల పనిదినం వారి హక్కుగా పరిణమించింటే దానికి కారణం ఆనాటి చికాగో కార్మికుల త్యాగఫలం. తమ ప్రాణాలను ఫణంగా పెట్టి హక్కులు సాధించుకున్న రోజును మనం మేడేను ఒక దీక్షాదినంగా, అమరవీరుల సంస్మరణలో, స్ఫూర్తిదాయకంగా జరుపుతున్నాం. ఇది ఏ మాత్రం సహించని కేంద్రంలో అధికారం చెలాయిస్తున్న పాలకవర్గం మేడే చరిత్రను చెరిపేయాలని చూస్తోంది. కార్మిక చట్టాల అమలు పేరుతో పెట్టుబడిదారులకు అను కూలమైన లేబర్‌కోడ్‌లు తెచ్చింది. అధిక పని గంటలు పెంచి శ్రమదోపిడీ చేస్తోంది. పాలకవర్గాల నియం తృత్వంతో అధిక పని గంటలను నిరసిస్తూ నాడు అమెరికాలో సాగిన మహోజ్వలిత పోరాట అగ్నిజ్వాలలు నేడు ఇండియాలో ఇంకా రగులుతూనే ఉన్నాయి. ఇది మోడీ నిరంకుశత్వానికి పరాకాష్ట.




పాలడుగు భాస్కర్

పేదరికం, పెరుగుతున్న ద్రవ్యోల్బణం, ప్రభుత్వాలు అదుపు చేయలేని అధిక ధరలు, నిరుద్యోగం, ఉద్యోగాల తొలగింపులు, పెన్షన్, ఆరోగ్య సంరక్షణ, శ్రామిక మహిళల హక్కులు, ధనిక, పేద అంతరాలు 2023 మేడే సంద ర్భంలో సాక్షాత్కరిస్తున్న ప్రధానమైన సమస్యలు. వీటిని పరిష్కరించుకోకుండా శ్రామికులను, పేద ప్రజల జీవితాలకు విముక్తిరాదు. దోపిడీ రహిత సమ సమాజం నిర్మితమైతేనే మౌలిక సమస్యలకు పరిష్కారం దొరుకుతుంది. ఈ లక్ష్య సాధనకు శ్రామికవర్గ ఐక్యత కీలకం. అనేక దేశాల్లో, మన దేశంలోని కేంద్ర ప్రభుత్వంతో సహా కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను ఓడించడం, ప్రత్యామ్నాయ, విధానాల కోసం కార్మికవర్గ పోరాటాలను ఉధృతం చేయడమే కర్తవ్యాలు, కర్తవ్య సాధన కోసం కార్మికవర్గం కార్యోన్ముఖులై మేడే స్ఫూర్తితో పోరాటాలను ఉధృతం చేద్దాం.

ప్రపంచ దిక్సూచిగా చికాగో పోరాటం

పదిగంటల పని దినం నిర్ణయించాలన్న డిమాండ్‌పై 19వ శతాబ్దం ప్రారంభంలో అమెరికాలో ప్రతి పారిశ్రామిక కేంద్రంలోనూ సమ్మెలు చెలరేగాయి. ఫిలడెల్ఫియాలోని మెకానిక్స్ యూనియన్ చేసిన 10గంటల పనిదినం పోరా టాన్ని తట్టుకోలేక అమెరికన్ ప్రభుత్వం 1837లో 10 గంటల పనిదినం నిర్ణయిస్తూ శాసనం చేసింది. తర్వాత ఈ 10గంటల పనిదినం ఉద్యమం అట్లాంటిక్ మహాసముద్రం దాటి యూరప్ ఖండంలో ప్రవేశించి అక్కడి కార్మికవర్గాన్ని ఉత్తేజపరిచింది. యూరప్ ఖండంలో కార్మికులు జరిపిన పోరాటాల ఫలితంగా అనేక దేశాలు 10గంటలు పని దినం అంగీకరిస్తూ చట్టాలు చేశాయి. 1870 నాటికే పారిశ్రామిక, వాణిజ్య, బ్యాంకింగ్ రంగాల్లో గుత్తాధిపత్యం రూపుదాల్చి బలపడింది. పెట్టుబడిదారీ వర్గం అధిక లాభాలు పోగు చేసుకోవడానికి ఆ వర్గానికి మంచి అవకాశాలు ఏర్పడ్డాయి. కానీ కార్మికవర్గం జీవితాల్లో అభివృద్ధి మాత్రం దిగజారాయి. దానితో కార్మికవర్గం పనిగంటల తగ్గింపు కోసం ఉద్య మించింది. 1881 చికాగో నగరంలో వివిధ కార్మిక సంఘాలు కలిసి ఒక సమాఖ్యను నూతనంగా ఏర్పాటు చేసు కున్నాయి. దానికి "అమెరికన్ ఫెడరేషన్ ఆఫ్ లేబర్" అని పేరు పెట్టారు. 1884 అక్టోబర్ 7న ఈ సమాఖ్య 4వ సమావేశంలో 8గంటల పని దినం కోసం చారిత్రాత్మకమైన తీర్మానం చేయబడింది. 1886మే మొదటి తేదీన దేశ మంతటా కార్మికవర్గం ఈ హక్కును సాధించుట కోసం సమ్మె పోరాటాలను నిర్వహించాలని కూడా నిర్ణయించాయి. చికాగోలోని హే మార్కెట్‌లో జరిగిన కార్మికుల ప్రదర్శన ఈ మేడే పుట్టుకకు నాంది పలికింది. 8గంటల పనిదినం గురించి నినదిస్తూ 1886, మే 1న వేలాది మంది కార్మికులు పోరాటం ప్రారంభించారు. దీనికి మద్దతుగా నాలుగు రోజుల తరువాత నగరంలో భారీ ప్రదర్శన జరిపారు. ఆనాటి పాలకవర్గం ఆదేశాలతో పోలీసులు ప్రదర్శన కారులపై విచక్షణా రహితంగా జరిపిన కాల్పులలో ఆ ప్రాంతమంతా రక్తసిక్తమైంది. ఒక పోలీసును హత్య చేశారనే నిరాధార అభియోగంతో కార్మిక నాయకులను ఉరితీశారు. అయినా పని గంటల కుదింపు అగ్నిజ్వాలలు అంతరించలేదు. ఆ పోరాటంలో చికాగో అమరులు నినదించిన 'ప్రపంచ కార్మికులారా! ఏకంకండి' అనే నినాదం విశ్వవ్యాప్తమై మారు మోగింది. శ్రామికవర్గంలో చైతన్యాన్ని రగిలించింది. ఈ శ్రామికవర్గ విజయానికి చిహ్నంగా 8గంటల పని దినం చట్టబద్ధం చేయబడింది. అదే అంతర్జాతీయ కార్మిక దినోత్సవానికి అంకురార్పణ అయ్యింది.

1890 మే 1న అమెరికా కార్మిక సంస్థ (ఎ.ఎఫ్.ఎల్) ప్రతి యేటా మే 1న అంతర్జాతీయ కార్మిక దినోత్సవాన్ని జరపాలని పిలుపునిచ్చింది. 1900 నుండి 1920 వరకూ యూరప్‌లో ప్రభుత్వ, ధనిక వ్యాపారుల దోపిడీని ఎండ గడుతూ సోషలిస్టు పార్టీల ఆధ్వర్యంలో మే 1న నిరసన ప్రదర్శనలు జరిగేవి. మొదటి ప్రపంచ యుద్ధ సమయంలో మేడే సందర్భంగా యుద్ధ వ్యతిరేక ప్రదర్శనలు చేపట్టేవారు. తరువాతి దశకంలో మే 1న నాజీల వ్యతిరేక దినోత్స వంగా జరిపేవారు. హిట్లర్ పాలనలో ఆ రోజుని జాతీయ కార్మికుల దినోత్సవంగా కూడా జరుపుకున్నారు. భారత దేశంలో మొట్టమొదటిసారిగా మద్రాసు కేంద్రంగా 1923 మే 1న కమ్యూనిస్టు నాయకుడు సింగారవేలు నాయ కత్వంలో లేబర్ కిసాన్ పార్టీ ఆఫ్ హిందూస్థాన్ మేడేని నిర్వహించింది. 1920లో కార్మిక సంఘం ఏర్పడడంతో మేడే అప్రతిహతంగా కొనసాగుతున్నది. చికాగోలోని కార్మిక యోధులు చేసిన రక్తతర్పణం. ఆ అమరుల త్యాగం కేవలం తమ దేశంలో కార్మికవర్గానికే కాకుండా ప్రపంచానికంతటికీ కొత్త వెలుగులను ప్రసాదించింది. తమ శ్రమను పెట్టుబడి దారులు రోజుల తరబడి దోచుకున్న సమయంలో మేమూ మనుషులమే, మా శక్తికి కూడా పరిమితులుం టాయని శ్రామిక వర్గం గొంతెత్తింది. ఈ చాకిరీ మేం చేయలేమని పనిముట్లు కింద పడేసి 8గంటల పనిదినం కోసం నినదిం చింది. చివరకు ప్రాణాలను సైతం



తృణప్రాయంగా త్యజించి పోరాటం చేయడం వల్ల 24గంటల్లో 8గంటల పని, 8 గంటల విశ్రాంతి, ఇంకా 8 గంటల వినోదం కోసం ఈ పోరాటం ద్వారా సాధించుకున్నారు. ఇది పారిశ్రామిక యుగం ఏర్పడిన తర్వాత జరిగిన పెద్ద మార్పు.

కార్మిక సంక్షేమాన్ని విస్మరించిన మోడీ

నేటి కార్మిక దుస్థితిని, కేంద్ర బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్, మతోన్మాదులతో చేసే చెలిమి, నియంతృత్వ పోకడలను గమనిసే మళ్లీ మేడే ఆవిర్భావానికి పూర్వం ఉన్న పరిస్థితులు పునరావృతమవుతున్నాయా అని అనిపిస్తుంది. మోడీ పాలనలో గత 8ఏండ్లుగా స్వదేశీ, విదేశీ పారిశ్రామికవేత్తల ఆర్థిక ప్రయోజనాల కోసం 29 కార్మిక చట్టాలను రద్దు చేసి, 4 లేబర్ కోడ్‌లను తెచ్చారు. 8 గంటల పనిదినాన్ని 12గంటలకు పొడిగించేందుకు, పని భారం పెంచేందుకు శ్రీకారం చుట్టారు. యూనియన్లు పెట్టుకునే హక్కును నిరాకరిస్తున్నారు. కనీస వేతనాలు, సమాన పనికి సమాన వేతనాలివ్వాలన్న చట్టబద్ధ ఆదేశాలను, న్యాయస్థానాల తీర్పులను బుట్టదాఖలు చేస్తున్నారు. కార్మిక సంక్షేమం, సాం ఘిక భద్రత, ఉపాధి, ఉద్యోగ రక్షణ లేకుండా పోతున్నాయి. భారతదేశంలో కార్మికులు రోజుకి 521నిమిషాలు, వారానికి 60గంటల 47నిమిషాల పాటు ఉత్పత్తి ప్రక్రియలో పనిచేస్తున్నారు. చైనాలో వారానికి 46గంటలు, యునైటెడ్ కింగ్‌డమ్‌లో వారానికి 36గంటలు, యునైటెడ్ స్టేట్స్‌లో 37గంటలు, జర్మనీలో 37గంటలు మాత్రమే పని చేస్తున్నారు. పారిశ్రామిక రంంలో పెట్టుబడిదారుని వాటా 15.7శాతం నుండి 53.8శాతానికి పెరిగితే, వేతనాల్లో కార్మికుడి వాటా 51.5శాతం నుండి 14.8శాతానికి పడిపోయింది. 2019లో పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన లేబర్ కోడ్‌లో గత ఫ్యాక్టరీ చట్టంలో నిర్దేశించినట్లు పని గంటలు గురించి స్పష్టంగా ఎటువంటి నిబంధనలు పేర్కొనలేదు. 8 గంటల పనిదినాన్ని పొడిగించుకునే అధికారాన్ని ఆయా ప్రభుత్వాలకు అధికారాన్ని కట్టబెట్టారు. ఫ్యాక్టరీ చట్టంలో ఉన్న పదిన్నర గంటల స్ప్రెడ్ - ఓవర్ సమయాన్ని ఇప్పుడు దాన్ని 12 గంటలకు పెంచారు. ఇప్పటికే బీజేపీ అధి కారంలో ఉన్న రాష్ట్రాలతో పాటు కర్నాటక, తమిళనాడు ప్రభుత్వాలు 8 గంటల పని దినాన్ని 12 గంటలకు పెం చుతూ తమ అసెంబ్లీలో తీర్మానాలు చేశాయి. శ్రామిక శక్తిపై ఉత్పాదకత పేరుతో హద్దులేని దాడి చేస్తున్నారు. రోబో టిక్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ పేరుతో అత్యంత ఆధునిక మానవ యంత్రంపై పని తీవ్రతను తీవ్ర స్థాయికి పెంచారు. ఈ యంత్రాలు ఎప్పుడు ఆగవు. అనేక యంత్రాలపై పనిచేసే కార్మికులు ఊపిరి కూడా ఆడటం లేదు. ఆధు నాతన యంత్రాలతో తక్కువ సమయంలో ఎక్కువ విలువను సృష్టిస్తున్నారు. ఐటి, అనుబంధ రంగాల్లో వర్క్ ఫ్రమ్ హోమ్ పద్ధతిని ప్రవేశపెట్టి పరోక్షంగా 24గంటల పని దినాన్ని ఆచరణాత్మకంగా విస్తరించారు. ఇవన్నీ మేడే స్ఫూర్తికి విఘాతం కలిగించే అంశాలే.

దేశ సంపదను లూటీ చే(యి)స్తున్న బీజేపీ

మోడీ ప్రభుత్వం ప్రభుత్వరంగ సంస్థలను వాటాల విక్రయంతో పాటు ఆ సంస్థల మిగులు భూములను అమ్మడానికి పూనుకున్నది. ఉద్యోగుల భవిష్యనిధి (పీ.ఎఫ్)పై వడ్డీ తగ్గించాలనే ప్రతిపాదనలు చేసింది. పీ.ఎఫ్ నిధులతో సహాఇన్సూరెన్స్, బ్యాంకింగ్‌లలో వాటాలను షేర్ మార్కెట్‌లో పెట్టి ఆదానీ లాంటి కార్పొరేట్స్‌కు లబ్ధి చేకూ'ేలా నిర్ణయించింది. విలువైన జాతీయ రహదారులు, రైల్వే స్టేషన్లు, రైళ్ళు, పవర్‌గ్రిడ్స్, స్టేషన్లు, గ్యాస్ పైప్‌లైన్లు తన అనుయాయులకు కట్టబెడుతూ దేశ సంపదను లూటీ చేస్తున్నది. కేంద్ర బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలకు ప్రతి ఏటా లక్షల కోట్ల రాయితీలు కట్టబెడుతూ, ప్రజలపై భారాలు వేస్తున్నది. దేశం అంటే అంబానీ - ఆదానీల సొత్తుగా మార్చుతున్నది. గ్యాస్, పెట్రోల్, డీజిల్‌తో సహా అన్ని రకాల వస్తువుల ధరలు పెంచుతున్నది. సంవత్సరానికి 2కోట్ల ఉద్యోగాలు, రూ.15లక్షలు పేదల బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తామని, ధరలు తగ్గిస్తామని తదితర హామీలు అమలు చేయకుండా ప్రజల్ని మోసం చేసింది. తినే తిండిపైనా, కట్టే బట్టపైనా, ప్రతి వస్తువుపైన జీఎస్టీ విధించింది. ఉపాధి హామీ చట్టానికి తూట్లు పొడిచింది. బడ్జెట్‌లో కోతలు పెట్టింది. కేంద్ర స్కీంలకు నిధులను తగ్గించింది. అత్యంత ప్రమాదకరమైన విద్యుత్ చట్టాన్ని అమలు చేయాలని రాష్ట్రాలపై మోడీ ప్రభుత్వం ఒత్తిడి చేస్తున్నది. ఈ పరిస్థితుల్లో కార్మికవర్గం తమ ఉద్యోగాలు, వేతనాలు, పని పరిస్థితులు, పోరాడి త్యాగాలతో సాధించుకున్న హక్కులను కాపాడు కునేందుకు ప్రపంచ వ్యాప్తంగా పోరాడుతున్నది. సామ్రాజ్యవాదానికి, పెట్టుబడిదారి దోపిడీకి వ్యతిరేకంగా వరల్డ్ ఫెడరేషన్ ఆఫ్ ట్రేడ్ యూనియన్స్ (డబ్ల్యుఎఫ్‌టియు) నికరంగా పోరాడుతున్నది. అమెరికా, ఫ్రాన్స్, గ్రీస్, ఇటలీ, యూకే, జర్మనీ తదితర దేశాల్లో కార్మికవర్గం భారీ సమ్మెలు, ప్రదర్శనలతో సహా పోరుబాటలో పయనిస్తున్నాయి. పదవీ విరమణ వయస్సును వ్యతిరేకిస్తూ ఫ్రెంచ్ కార్మికవర్గం సార్వత్రిక సమ్మె చేశారు. ధరల పెరుగుదల, దిగజారు తున్న జీవన ప్రమాణాలు, పని పరిస్థితులు, సామాజిక భద్రత లోపం, పని ప్రదేశాల్లో ట్రేడ్ యూనియన్ కార్య కలాపాల కుదింపు, పెరుగుతున్న నిరుద్యోగం, ప్రజా సంపదను కొల్లగొట్టడం వంటి చర్యలను నిరసిస్తూ ఇజ్రాయిల్ కార్మికవర్గం సమ్మెలోకి దిగడానికి సిద్ధమైంది. అమెరికన్ సామ్రాజ్యవాదం క్రూరమైన దిగ్బంధం, ఆంక్షలను ప్రతిఘటిస్తూ సోషలిస్ట్ క్యూబా ప్రజలు వీరోచితంగా పోరాడుతున్నారు. తమ మాతృభూమి హక్కుల కోసం పాలస్తీనా చైతన్యయుతంగా పోరాడుతున్నది.

పేదరికం, పెరుగుతున్న ద్రవ్యోల్బణం, ప్రభుత్వాలు అదుపు చేయలేని అధిక ధరలు, నిరుద్యోగం, ఉద్యోగాల తొలగింపులు, పెన్షన్, ఆరోగ్య సంరక్షణ, శ్రామిక మహిళల హక్కులు, ధనిక, పేద అంతరాలు 2023 మేడే సంద ర్భంలో సాక్షాత్కరిస్తున్న ప్రధానమైన సమస్యలు. వీటిని పరిష్కరించుకోకుండా శ్రామికులను, పేద ప్రజల జీవితాలకు విముక్తిరాదు. దోపిడీ రహిత సమ సమాజం నిర్మితమైతేనే మౌలిక సమస్యలకు పరిష్కారం దొరుకుతుంది. ఈ లక్ష్య సాధనకు శ్రామికవర్గ ఐక్యత కీలకం. అనేక దేశాల్లో, మన దేశంలోని కేంద్ర ప్రభుత్వంతో సహా కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను ఓడించడం, ప్రత్యామ్నాయ, విధానాల కోసం కార్మికవర్గ పోరాటాలను ఉధృతం చేయడమే కర్తవ్యాలు, కర్తవ్య సాధన కోసం కార్మికవర్గం కార్యోన్ముఖులై మేడే స్ఫూర్తితో పోరాటాలను ఉధృతం చేద్దాం. •

రిపోర్టర్స్ డైరీ

మొహం చూసి బొట్టు పెట్టినట్టు..

మొహం చూసి బొట్టు పెట్టినట్టు...వడ్డించేటోడు మనోడైతే కడబంతిలో కూసున్నా మూల్లబొక్క పడ్డట్టు బంగారు తెలంగాణ సర్కారు తీరుంది. కాళ్లేతులు విరగ్గొట్టుకుని, కెమెరాలు కింద పడి పగిలినా వెనకడుగు వేయకుండా తెలంగాణ ఉద్యమాన్ని సమాజానికి కండ్లకు కట్టినట్టు చూపెట్టడంలో ఫొటో జర్నలిస్టులు, వీడియో జర్నలిస్టుల పాత్ర మరువలేనిది. తెలంగాణ రాష్ట్రం సిద్ధించడంలో వారి శ్రమను ఎవ్వరూ కాదనలేరు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోని సర్కార్లూ వారి పట్ల గౌరవంగానే ఉండేవి. సీఎంలు సైతం పేర్లు పెట్టి పిలిచేటంతటి చనువు ఉండేది. పెద్దపెద్ద ప్రోగామ్స్‌లలో సైతం వేదికలెక్కి ఫొటోలు తీసేవారు. రాష్ట్రానికి బిల్‌క్లింటన్, యాసర్ అరాఫత్, ప్రిన్స్ చార్లెస్, కోఫీ అన్నన్, జార్జ్‌బుష్ వంటి అంతర్జాతీయ ప్రముఖులు వచ్చినప్పుడు కూడా వారిపై ఆంక్షలు లేవు. ఇదంతా గత చరిత్ర. బంగారు తెలంగాణలో ఫొటోజర్నలిస్టులపై రాష్ట్ర సర్కారు అడుగడుగునా వివక్ష చూపుతున్నది. ఏ ప్రోగ్రామ్‌కి కూడా వారిని అనుమతించడం లేదు. చివరకు పరిస్థితి ఎంతకు దిగజారిదంటే రాష్ట్ర ప్రభుత్వం గొప్పగా చెప్పుకుంటున్న అంబేద్కర్ భారీ విగ్రహావిష్కరణకు, సచివాలయ ప్రారంభానికి కూడా ఆహ్వానం అందలేదు. దీనిపై ఫొటో, వీడియో జర్నలిస్టులంతా గుర్రుగా ఉన్నారు. ఇదే కాదండోయ్...టీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగానూ పిలిచి బొట్టు పెట్టినట్టుగా 'చిన్నసార్' కొన్ని పత్రికలకే ఇంటర్వ్యూలు ఇవ్వడంపైనా సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. అధికారముందీ, యాజమాన్యాలు చేతుల్లో ఉన్నాయని పాలకవర్గాలు భ్రమల్లో మునిగి... జర్నలిస్టులపై చిన్నచూపు చూపితే పుట్టి మునగడం ఖాయం సుమా!

- కె.ఎన్.హరి

బండీ ఎందుకీ తొండీ

బూర్జువా పార్టీలు యాడ సభలు పెట్టినా మాటలతో మాయబుచ్చి, బీరూబిర్యానీ ఇచ్చి పోరగాండ్లను పట్టుకొస్తున్నదన్నది జగమెరిగిన సత్యం. ఎన్నికల్లో పైసలిచ్చి గెలుస్తున్నరనే విషయాన్నీ ఎవ్వరూ కాదనలేరు. కమ్యూనిస్టులు ఎన్నికల్లో ఎందుకు ఓడిపోతున్నారంటే...'వారు ఎన్నికల్లో ఇతర పార్టీల లెక్క పైసలు పంచరు...మీటింగ్‌లకు బీరూబిర్యానీ ఇచ్చి తీసుకపోరు. మీటింగ్‌లకు కార్యకర్తలు ఎవ్వరి సద్ది వారే కట్టుకుపోతారు. పార్టీ గెలుపు కోసం శాయశక్తులా పనిచేస్తరు' అనే విషయాన్ని రాజకీయాల మీద కొంచెం అవగాహన ఉన్న ఏ వ్యక్తిని అడిగినా ఇదే చెబుతాడు. ఇదీ చారిత్రక సత్యం. బండి సార్‌కు గీ కూసింత అవగాహన లేనట్టున్నది. తొండి మాటలు మాట్లాడు తూనే ఉన్నడు. అడ్డంగా బుక్కయిపోతున్నడు. కర్నాటక రాష్ట్రంలోని బాగేపల్లిలో సీపీఐ(ఎం) బలంగా ఉంటుంది. గతంలో పలుమార్లు ఆ పార్టీ తరవున ఎమ్మెల్యేలుగా కూడా గెలుపొందారు. గత ఎన్నికల్లో ద్వితీయ స్థానంలో నిలిచారు. బీజేపీకి డిపాజిట్ కూడా దక్కలేదు. అట్లాంటి చోట బీజేపీ అభ్యర్థి తరఫున ప్ర చారం చేయడానికి వెళ్లి ఇష్టమొచ్చినట్టు మాట్లాడాడు. 'కమ్యూనిస్టులను గెలిపిస్తే ఈ ప్రాంతంలో బార్, బీర్ తప్ప ఏం అభి వృద్ధి జరగలేదు' అని కూసిండు. ఇది బీజేపీకి మరింత నష్టదాయకంగా మారింది. 'మా ప్రాంతానికొచ్చి మమ్ముల్ని తాగుబోతులు' అంటవా? అని ఆ ప్రాంత ప్రజలు గుస్సా అవుతున్నరు. సీపీఐ(ఎం) అభ్యర్థిగా పోటీచేస్తున్న డాక్టర్ అనిల్ కుమార్ నిత్యం ప్రజల్లో ఉంటూ సేవా కార్యక్రమాలు చేసి ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకున్నారు. ప్రజా పోరాటాల్లోనూ బాగేపల్లికి ఓ చరిత్ర ఉంది. అలాంటి చోటికెళ్లి కమ్యూనిస్టులపై నిందలేయడమంటే సూర్యుడిపై ఉమ్మేసినట్టే.

-అచ్చిన ప్రశాంత్


అదంతే... ఇదింతే...

నరంలేని నాలుక ఎన్నైయినా మాట్లాడుతుంది అనేది నానుడి. అబద్దాలు మాట్లాడటం, చాడీలు చెప్పడం, ఉన్నది లేది కలగాపులకం చేసి మాట్లాడిన సందర్భంలో ఇలాంటి సామెతను ఉపయోగిస్తారు. కాంగ్రెస్‌లో అతివీర భయంకరుడిలా మన జగ్గన్న కూడా ఎప్పుడు ఏం మాట్లాడుతాడో చెప్పడం కొంచెం కష్టమే. తాజా గాంధీభవన్‌లో ఫ్రెండ్లీ పాలిటిక్స్ లేవు అంటూ సొంత పార్టీపై విమర్శలు గుప్పించారు. ఇలా ఎన్నోసార్లు దెప్పిపొడించే మాటలు మాట్లాడం ఆయన నైజం. ముఖ్యంగా రేవంత్‌రెడ్డికి పోటీ ఎవరూ లేరు. నేనే ఆయనకు పోటీ. నాకేం తక్కువ అంటూ మాట్లాడి అందరినీ ఆశ్చర్యపరుస్తారు. ఇద్దరు ఎదురుపడగానే కడుపులో తలకాయ పెట్టి నవ్వుకుంటారు. వీరి నటనా చాతుర్యం ప్రదర్శిస్తారు. ఒకరిపై ఒకరికి ఎంతో విశ్వాసం ఉన్నట్టు నవరసాలు పండిస్తారు. అక్కడుచ్చి కొంచెం జరిగారో లేదో...కత్తులు నూరుతారు. ఇదేమీ రాజకీయమో అర్థం కాదు. ఇలా మాట్లాడి నిత్యం వార్తల్లో ఉండటం ఆయనకు సరదా. ఆయన నటనకు మీడియా ప్రతినిధులు సైతం ఫిదా అవుతారు. ఆ రోజంతా స్క్రోలింగులు, వన్ టూ వన్లు ఒక్కటే గోల. ఆయన వచ్చాడంటే చాలు ఏదో ఒక న్యూస్. తాజాగా పాదయాత్ర చేస్తానంటూ ప్రకటిం చారు. ఇక్కడ విశేషమేంటే, రేవంత్‌రెడ్డి రెండో దఫా తిరిగే ప్రాంతాల్లో తాను పాదయాత్ర చేస్తానంటూ ప్రకటించి మరో ఒక చర్చకు తెరతీశారు. పాదయాత్రకు అనుమతి ఇవ్వకపోతే ఏంటి అని ప్రశ్నిస్తే... నాకేందుకు రాదు.... కచ్చితంగా అనుమతి ఇస్తారని చెబుతారు. అప్పుడు అలా మాట్లాడారు. ఇప్పుడు ఇలా మాట్లాడుతున్నారంటే, అదంతే...ఇదింతే...అని నవ్వుతారు.

-గుడిగ రఘు

మౌనమేలనోయి!

నజర్



ప్రధాని కార్యాలయం, అంతే హడావుడిగా ఉంది. ఈసారి పెద్దాయన తన మనసులోని మాట చెప్పటానికి ఒక కొత్త అంశం కావాలని ఆలోచిస్తున్నారని అంతరంగికులకు తెలిసింది. ఇంతలో మరోవార్త వచ్చింది. తన మనసులోని మాట ఏమై ఉంటుందో ఊహించి ఫేస్‌బుక్, ట్విట్టర్ మొదలైన సోషల్ మీడియా వేదికల్లో చర్చలకు పెట్టాలని పెద్దాయన ఆలోచిస్తున్నారట.

ఇంకేం! సోషల్ మీడియాకన్నా ముందే ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాలు నిద్రలేచాయి. వేడి వేడి డిస్కషన్లు, చర్చావేదిక లైవ్ ప్రోగ్రాములు ఎలక్ట్రానిక్‌మీడియాలో హోరెత్తాయి. ఇక ప్రింట్ మీడియా తక్కువ తింటుందా! అక్షయ్‌కుమార్, సచిన్, ఇళయరాజా లాంటి సెలబ్రిటీలతో పేజీల కొద్దీ ఇంటర్వ్యూలతో స్పెషల్ టాబ్లాయిడ్లు ముద్రించి వాకిళ్ళలో గుమ్మరించేశాయి. అన్నింటిపైనా పెద్దాయన ముఖచిత్రం షరా మామూలే కదా!

ఎలక్ట్రానిక్, ప్రింట్ మీడియాలో వస్తున్న కథనాల సారాంశమంతా ఒకటే! గత 60ఏండ్లలో సాధించని అభివృద్ధి పెద్దాయన అధికారంలోకి వచ్చిన పదేండ్లలోనే జరిగిందని, మరో ఐదేండ్లలో ట్రిలియన్ డాలర్ల స్థాయికి దేశ ఆర్థిక వ్యవస్థ చేరేందుకు పెద్దాయన మనసులో ఏముందో చెప్పాలని రెండు మీడియాలు వేయి విధాలుగా తాపత్రయపడుతున్నాయి. సోషల్ మీడియాలో కూడా "పెద్దాయన మనసులోని మాట కోసం దేశమే కాదు! ప్రపంచం కూడా ఎదురుచూస్తోందని" ఊరూ పేరూ లేని పోస్టులు పుంఖాను పుంఖాలుగా వెల్లువెత్తుతున్నాయి!

మొత్తానికి ఆ రోజు రానే వచ్చింది! అది పెద్దాయన మనసులోని మాట బయటపెట్టే రోజు. ఇంతకుముందు కూడా పెద్దాయన మనసులోని మాటలు చాలా చెప్పారు. కాని ఈసారి మాత్రం ఎందుకో చర్చ ఎక్కువగా జరుగుతున్నది. లేబాన్ కళ్ళద్దాలు, ఇటలీ సూటు ధరించిన పెద్దాయన టీవీల్లో కనబడగానే పెద్దాయన భక్త బృందం ఆనందం, ఆవేశంగా మారింది.

"చూశారా! భగవంతుని అవతారం! ఆయన్ని చూడటం కన్నా ఈ కళ్ళకి సంతోషకరమైన విషయం ఏముంటుంది!" అన్నాడు ఒక భక్తాగ్రేసరుడు భక్తి పారవశ్యంతో.

"ముందు నువ్వు నోరు మూసుకో!" అన్నాడు ఒకాయన విసుగ్గా!

"మిత్రో<" అన్నాడు పెద్దాయన.

టీవీలు చూస్తున్నవారు, రేడియోలో వింటున్నవారు ఒక్కసారి నిశ్శబ్దమైపోయారు.

"మిత్రో<" అన్నాడు మళ్ళీ పెద్దాయన.

"ఆగు పెద్దాయనా!" అంటూ శబ్దం వచ్చింది. చూస్తున్న వారూ, వింటున్న వారూ ఆశ్చర్యపోయారు.

పెద్దాయన ముందు ఆశ్చర్యపడ్డాడు. ఆ తర్వాత ఆగ్రహానికి లోనయ్యాడు. తన ఉపన్యాసానికి అడ్డు తగలటమా! ఎంత ధైర్యం? ఎంత సాహసం? ఈ మనసులోని మాట వినటానికి మొత్తం ప్రపంచమే ఎదురు చూస్తుంటే.. ఆగ మన్న అల్పజీవి ఎవరా అని అటూ ఇటూ చూశాడు! ఎవరూ కనబడలేదు. ఆగు అని విన్నది తన భ్రమ కావచ్చునని అనుకున్నాడు. మళ్ళీ ప్రారంభించబోయాడు.

"మిత్రో<!" అంటుండగానే మళ్ళీ ఆగమంటూ శబ్దం వచ్చింది. అటూ, ఇటూ చూడబోయాడు.

"అటూ, ఇటూ చూడొద్దు! ఆగమంటున్నది నేనే" పెద్దాయన మాట్లాడుతున్న మైకు నుండే శబ్దం వచ్చింది.

గత పది సంవత్సరాలుగా నీ మనసులోని మాటలు వింటూ ఉన్నాను. ప్రతిసారీ ఒక కొత్త సమస్యను ప్రస్తావించి, దానికి సమానమో వివరణో ఇస్తున్నారు. ఈసారి చిన్న మార్పు చేసుకుందాం! నా మనసులోని మాటలు మీకు చెబుతాను. ఆ మాటలకు మీ స్పందన ఏమిటోచెప్పండి" అన్నది మైకు.



పెద్దాయనకు తన వాక్ ప్రవాహం మీదా, తన విజ్ఞానం మీదా తిరుగులేని నమ్మకం. అందుకే కానివ్వమంటూ ఎడమ చేయి ఊపాడు. అచ్చు ప్రారంభోత్సవానికి జెండా ఊపినట్లే చేయి ఊపాడు.

"అయితే ఒక షరతు! నేనడిగే ప్రతి మాటకు మీ మనసులో ఉన్నది ఉన్నట్లు బయటకు చెప్పాలి! మీరు అబద్ధం చెప్పినా, నిజం బయటకు చెప్పకపోయినా మీరు శిలగా మారిపోతారు!" అన్నది మైకు.

పెద్దాయన ఒక్కక్షణం ఆలోచిం చాడు. తర్వాత సరేనన్నా తన శక్తి సామర్థ్యాల మీద అంత నమ్మకం మరి!

త"దేశంలోని సహజవనరులను, ఓడ రేవులను, విమానాశ్రయాలను, గోడౌన్లను ఆదానికి కట్టబేట్టడానికి మీ అధికారాన్ని వినియోగిస్తున్నారు! ఆదానికోసం నిబంధనలు మార్చు కున్నారు. అవసరమైతే చట్టాలు కూడా మార్చుతున్నారు. ఇటీవల ఆయనకు జీఎస్‌టీ నుండి మినహాయింపు కూడా ఇచ్చారు! ఇదంతా దేనికోసం చేస్తున్నారు? అడిగింది మైకు.

పెద్దాయన తనకు అలవాటైన రీతిలో మైనంగా ఉండిపోయాడు! అయిదు నిమిషాలు తడిచాయి. చూస్తుండగానే పెద్దాయన తొడల వరకూ శిలగా మారిపోయాడు.

మైకు మళ్ళీ ప్రారంభమైంది.

"దేశ రక్షణకు సైనికులు తమ ప్రాణాలు పణంగా పెడతారు. గత ప్రభుత్వాలు, సైనికులను పట్టించుకోలేదని మీరు పలుమార్లు విమర్శించారు! కాని పుల్వామాలో సైనికుల ప్రయాణానికి మీ ప్రభుత్వాన్ని హెలికాప్టర్లు కోరితే నిరాకరించారు! దాంతో అత్యంత ప్రమాదకరమైన రోడ్డు మార్గంలో ప్రయాణించి, పాకిస్థాన్ కుట్రకు బలై 39మంది వీరసైనికులు ప్రాణాలు కోల్పోయారు. ఈ విషయమంతా మీకు తెలిసే జరిగిందని, మీ గవర్నరే స్వయంగా ప్రకటిస్తే, ఆయనపై సీబీఐ ఎంక్వైరీ పెట్టారు! పుల్వామా దుర్ఘటన గురించి మీ మనసులోని మాట బయటకు చెప్పండి!" అడిగింది మైకు.

మైకు అడిగింది విననట్లు చూశాడు పెద్దాయన. మైకు నుండి చిన్న నవ్వు వినిపించింది." మీకు వినిపించింది! కాని మాకు కావల్సింది మీ మనసులోని మాట!

పెద్దాయన ఆలోచిస్తున్నాడు. సమయం గడుస్తోంది! ఇంకా ఆలోచిస్తూనే ఉన్నాడు. ఐదు నిమిషాలు గడిచాయి. పెద్దాయన 56అంగుళాల ఛాతీవరకు శిలగా మారిపోయింది!

"ఇక చివరి ప్రశ్న! దేశం తరపున ఎక్కడైనా ప్రాతినిధ్యం వహించి, పతకాలు, అవార్డులు సాధిస్తే మీరు వెంటనే వారికి అభినందనలు తెలుపుతారు! వారితో ఫొటోలు దిగుతారు! వారి విజయానికి మీ ప్రభుత్వం చేసిన కృషిని వివరిస్తారు! మంచిదే కాని గత కొంత కాలంగా దేశానికి బంగారు పతకాలు సాధించిన మహిళా రెజ్లర్లు, తమను ఒక ఎంపీ వేధిస్తున్నాడని నిరసన దీక్షలు చేస్తుంటే మీరు వారిని పిలిపించి మాట్లాడలేదు! కనీసం వారికి మద్దతుగా ఒక్క మాటైనా మాట్లాడలేదు! దేశానికి పతకాలు సాధించిన రెజ్లర్లు అందునా మహిళలు ఈ దేశంలో అవమానాలే జరుగుతాయా? దేశానికి గర్వకారణమైన మహిళా రెజ్లర్లు గురించి, మీ మనసులోని మాటను ఈ కార్యక్రమంలో తెలియచేయండి!" కోరింది మైకు.

పెద్దాయన తల అటూ ఇటూ ఆడిస్తున్నాడు. మాట్లాడాలని ప్రయత్నిస్తున్నాడో లేదో తెలియదు! మౌనం మాత్రం వీడలేదు. సమయం ముగిసింది. పెద్దాయన పూర్తి శిలగా మారిపోయాడు!

- ఉషాకిరణ్

అనుదినం...జనస్వరం
www.praja.khammam@gmail.com
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
5
ఖమ్మం
ఆదివారం 30 ఏప్రిల్ 2023



అన్ని గ్రామాల్లో, పట్టణాల్లో మేడే వారోత్సవాలను జరపండి

- అరుణ పతాకాలను ఆవిష్కరించండి
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు

నవతెలంగాణ-ఖమ్మం

అంతర్జాతీయ కార్మిక దినోత్సవం 137వ "మేడే" వారోత్సవాలను ఖమ్మం జిల్లాలో పార్టీ శాఖ ఉన్న అన్ని గ్రామాలు, పట్టణాలు, మున్సిపల్ వార్డులలో జరపాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. శ్రామిక వర్గానికి కొండంత అండగా ఉండే ఎర్ర జెండాలను వీధి వీధిన ఆవిష్కరించాలని ఆయన కోరారు. నేడు దేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్మిక హక్కులను హరించి, లేబర్ కోడ్‌ల పేరుతో కార్పొరేట్లకు అధికారాలను కట్టబెడుతున్నారని, పేదలపైన భారాలు మోపి, కార్పొరేట్ దోపిడీదారులకు రాయితీలు యిస్తున్న విధానాలను ఎండగట్టాలన్నారు. మతోన్మాదాన్ని రెచ్చగొడుతూ కులం, మతం పేరుతో కార్మిక వర్గాన్ని, ప్రజలను విడదీసే కుట్రలను కార్మికులు తిప్పికొట్టాలన్నారు. కార్మికులు, రైతు కూలీల ఐక్యతతోనే బిజెపి దోపిడీ పాలనను అంతం చేయాలన్నారు. శ్రమ దోపిడీకి వ్యతిరేకంగా కార్మికుల రక్తంతోనే ఎర్రజెండా ఆవిర్భవించిందన్నారు. మేడే పేరుతో శ్రమ జీవుల జెండా అయిన ఎర్ర జెండాను కాకుండా, రకరకాల జెండాలు ఆవిష్కరించి కార్మికవర్గాన్ని అవమానించటాన్ని కార్మికులు నిరసించాలన్నారు. అన్ని రకాల దోపిడీల నుండి ప్రజలను, కార్మిక వర్గాన్ని విముక్తి చేయగలిగేది మేడే కార్మిక వీరులు తమ రక్తంతో ఆవిష్కరించిన ఎర్రజెండా మాత్రమేనని, ఆ స్ఫూర్తితో మేడేను జరపాలని నున్నా విజ్ఞప్తి చేశారు. శనివారం జిల్లా సెంటర్‌లో వున్న పార్టీ జిల్లా బాధ్యుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వై.విక్రం, సోషల్ మీడియా రాష్ట్ర బాధ్యులు పిట్టల రవి, పార్టీ జిల్లా కమిటి సభ్యులు పి.ఝాన్సీ, నవీన్‌రెడ్డి, ఆర్.ప్రకాష్ నాయకులు కొండలు, రామారావు పాల్గొన్నారు.

గ్రామదీపికలను ప్రభుత్వ ఉద్యోగులుగా నియమించాలి

వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పొన్నం వెంకటేశ్వరరావు

నవతెలంగాణ-ముదిగొండ



ఐకెపి గ్రామదీపికలను ప్రభుత్వ ఉద్యోగులుగా నియమించి రాష్ట్ర ప్రభుత్వం, పేస్కేలను ప్రకటించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పొన్నం వెంకటేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ముదిగొండ తాసిల్దార్ కార్యాలయం ఎదుట శనివారం సిఐటియు ఆధ్వర్యంలో గ్రామదీపికలు నిర్వహిస్తున్న నిరవధిక సమ్మెలో ఆయన పాల్గొని మద్దతు తెలిపి మాట్లాడారు. గ్రామదీపికల న్యాయమైన సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు.గ్రామదీపికలకు వ్యవసాయ కార్మిక సంఘం అండగా నిలుస్తుందని ఆయన భరోసా ఇచ్చారు. ఐక్య ఉద్యమాల ద్వారానే సమస్యలను పరిష్కరించుకోవచ్చని అయిన చెప్పారు.ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా అధ్యక్షులు బండి పద్మ,సిఐటియు మండల కన్వీనర్ టీఎస్ కళ్యాణ్,వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షకార్యదర్శి రాయల శ్రీనివాసరావు, వేల్పుల భద్రయ్య, రైతు సంఘం మండల కార్యదర్శి కోలేటి ఉపేందర్, నాయకులు మందరపు వెంకన్న, కటారి హుస్సేన్, మరికంటి వెంకన్న, చిరుమర్రి ఎంపీటీసీ సభ్యురాలు కోలేటి అరుణ, గ్రామదీపికల సంఘం కన్వీనర్ మండల కన్వీనర్ దమ్మాలపాటి శారద పలువురు గ్రామదీపికలు పాల్గొన్నారు.

ఆలయానికి పోటెత్తిన భక్తులు

నవతెలంగాణ -ఎర్రుపాలెం

జమలాపురం శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయానికి శనివారం కావడంతో అధిక సంఖ్యలో భక్తులు పోటెత్తారు. ప్రధాన అర్చకులు ఉప్పల శ్రీనివాస్ శర్మ ఆధ్వర్యంలో అర్చకులు పంచామృతాలతో సర్వాంగ అభిషేకం నిర్వహించి ప్రత్యేక పూజలు నిర్వ హించారు. అనంతరం స్వామి వారికి పట్టు వస్త్రములు ధరింపజేసి, పూల మాలలతో అలంకరించి ప్రత్యేక అ లంకరణ చేసి అంగ రంగ వైభంగా భక్తులకు దర్శనం కల్పించారు. ఆలయానికి వచ్చిన భక్తులకు ఉచిత అన్నదానం అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు పాల్గొన్నారు.

విద్యార్థుల నైపుణ్యాన్ని పెంపొందించుకోవడానికి మోడల్ ఎంసెట్, నీట్ దోహదం

అడిషనల్ డిసిపి సుభాష్ చంద్రబోస్

నవతెలంగాణ- ఖమ్మం

మోడల్ ఎంసెట్, నీట్ పరీక్షలు విద్యార్థులు నైపుణ్యాన్ని సృజనాత్మకతను వెలికితీయటానికి దోహదపడతాయని అడిషనల్ డిసిపి సుభాష్ చంద్రబోస్ అన్నారు. శనివారం ఖమ్మంలోని కృష్ణవేణి జూనియర్ కళాశాలలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి మోడల్ ఎంసెట్ నీట్ పరీక్ష పేపర్ విడుదల ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటువంటి ప్రతిభా పరీక్షలు నిర్వహించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో సంఘం మాజీ జాతీయ నాయకులు పోటు ప్రసాద్, జాతీయ ఉపాధ్యక్షులు రావి శివరామకృష్ణ, రాష్ట్ర సహాయ కార్యదర్శి ఇటికాల రామకృష్ణ మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా ఎనిమిది సెంటర్లో 1500 మంది విద్యార్థులు మోడల్ ఎంసెట్, నీట్ రాశారాన్నరు. కార్యక్రమంలో కృష్ణవేణి కళాశాల ప్రిన్సిపాల్ రామచంద్రయ్య, జిల్లా అధ్యక్షులు మడుపల్లి లక్ష్మణ్ , జిల్లా నాయకులు యువరాజు, సతీష్ ,చందులాల్, శివ ,గోపి ,వెంకటేష్, నరేష్ తదితరులు పాల్గొన్నారు

ఉపాధి హామీ కార్మికులకు రూ.600 వేతనం ఇవ్వాలి

నవతెలంగాణ- ఖమ్మం

మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ చట్టం ప్రకారం కూలీలకు 200 రోజుల పని దినాలు కల్పించాలని, కనీస వేతనం 600 రూపాయలు ఇవ్వాలని అఖిల భారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం(ఏఐకెఎంఎస్)రాష్ట్ర కార్యదర్శి గోకినేపల్లి వెంకటేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం ఖమ్మంలోని సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం కార్మికులకు రోజుకూలీ 600 రూపాయలు, రెండువందల పని దినాలు కల్పించాలని ఖమ్మం కలెక్టర్ కార్యాలయ ఎదుట ధర్నా నిర్వహించారు. కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆర్.శివలింగం, బందెల వెంకయ్య, నాయకులు సోమనపల్లి వెంకటేశ్వర్లు, రెంటాల యాదగిరి, పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

కారేపల్లి : కారేపల్లి మండల ఎర్రబోడు పంచాయతీ పరిధిలోని కోయగుంపులో శనివారం సీసీ రోడ్డు పనులను సర్పంచ్ కుర్సం సత్యనారాయణ, ఎంపీటీసీ శివరాత్రి పార్వతిఅచ్చయ్య ప్రారంభించారు. ఎమ్మెల్సీ తాత మధు మంజూరు చేసిన రూ.5 లక్షల నిధులతో కోయగుంపు సమ్మక్కసారలమ్మ గద్దెల నుండి కరపటి రాంబాబు ఇంటి వరకు సీసీ రోడ్డును నిర్మించనున్నారు. ఈసందర్బంగా సర్పంచ్ మాట్లాడుతూ పంచాయతీ ప్రజలు, ప్రజాప్రతినిధుల సహకారంతో ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి పనులను చేపట్టుతున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో సొసైటి మాజీ చైర్మన్ ఈసాల నాగేశ్వరరావు, గ్రామపెద్దలు కరపటి సీతారాములు, శివరాత్రి అచ్చయ్య, గడిపర్తి వీరభద్రరావు, కల్తి రామచంద్రయ్య, కుర్సం నాగేశ్వరరావు, వర్స సుందరయ్య, మోకాళ్లరామారావు, పాయం యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

నూతన చర్చి ప్రతిష్ట

ఎర్రుపాలెం : చొప్పకట్లపాలెం గ్రామంలో క్రైస్తవ సోదరులు నూతనంగా నిర్మించిన తెలుగు బాప్టిస్ట్ చర్చిని శనివారం ప్రతిష్ఠించారు. నూతనంగా నిర్మించిన చర్చిలో సంఘ కాపరి చిట్టిబాబు సంఘస్తులతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ప్రతిష్ట కార్యక్రమానిక మధిర వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ చావా రామకృష్ణ, మండల పార్టీ అధ్యక్షులు పంబి సాంబశివరావు, ఎంపీపీ దేవరకొండ శిరీష, ఎంపీటీసీలు సంక్రాంతి కృష్ణారావు, సగ్గుర్తి కిషోర్ బాబు, సర్పంచ్ మొగిలి అప్పారావు, నాయకులు ఇనవనూరి భాస్కర్, పల్లెకంటి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

దేశానికే తెలంగాణ ఆదర్శం

- గట్టు అవతల ఏముందో.. ఇవతల ఏముందో ప్రజలు గ్రహిస్తున్నారు
- ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి శ్రీనివాస్‌గౌడ్

నవతెలంగాణ-వేంసూరు





ఆంధ్ర సరిహద్దుల్లో ఆత్మీయ సమ్మేళనం జరుపుకోవడం ఆనందంగా ఉందని, గట్టు అవతాల ఏముందో గట్టు ఇవతల ఏముందనేది ప్రజలు గ్రహిస్తున్నారని రాష్ట్ర ఎక్సైజ్, క్రీడా,పర్యాటక, యువజన సర్వీసుల శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. శనివారం వెంకటాపురంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో జరిగిన ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి మాట్లాడుతూ తెలంగాణ ఏర్పడితే ఆగమవుతుందని అనుకున్న నాయకులు నేడు తెలంగాణను ఆదర్శంగా తీసుకుంటున్నారని అన్నారు. అన్ని వర్గాలకు దళిత బంధు లాగా అందరికీ త్వరలో వర్తింపచేస్తుందని, ఖమ్మం జిల్లాలో ప్రజాప్రతినిధులు మంచి మనసున్న నాయకులని, ప్రజలకు సేవ చేయడంలో ముందు ఉంటారని తెలిపారు. అనునిత్యం కార్యకర్తల కోసం కష్టపడుతున్న ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య స్వప్రయోజనాలు కోసం కాకుండా నియోజకవర్గ సమస్యలపైనే అనునిత్యం కృషి చేస్తున్నారన్నారు. అటువంటి ఎమ్మెల్యే ఈ నియోజకవర్గానికి దొరకటం ప్రజల అదృష్టం అని అన్నారు. రాజ్యసభ సభ్యులు బండి పార్థసారథిరెడ్డి మాట్లాడుతూ సీఎం కెసిఆర్ తనకు ఇచ్చిన రాజ్యసభ పదవి ద్వారా రానున్న ఆరు సంవత్సరాలు ఈ ప్రాంత ప్రజలకు ఏం చేశాననేది చూపిస్తానని, వెనుకబడిన మండలం వేంసూర్ అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి సహకరించాలని కోరానని తెలిపారు. రాష్ట్రంలో ఎమ్మెల్యేల పనితీరులో సండ్ర వెంకట వీరయ్య ఏడో స్థానంలో ఉన్నట్లు స్వయానా ముఖ్యమంత్రి వెల్లడించటం ఎమ్మెల్యే పనితీరుకు నిదర్శనమని అన్నారు. ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య మాట్లాడుతూ నియోజవర్గంలో చేపట్టిన అభివృద్ధి నోటి మాటలతో చెప్పకుండా కరపత్రాల ద్వారా ప్రజల ముందు ఉంచామని, పనిచేసే ప్రభుత్వాన్ని ప్రజలు ఆదరించాలని కోరారు. ఈ ఆత్మీయ సమ్మేళనంలో ఎంపీలు నామా నాగేశ్వరరావు, వద్దిరాజు రవిచంద్ర, బండి పార్థసారథిరెడ్డి, రాయల శేషగిరిరావు, నల్లమల వెంకటేశ్వరరావు, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పాల వెంకటరెడ్డి, ఎంపీపీ పగుట్ల వెంకటేశ్వరరావు, జడ్పిటిసి మారోజు సుమలత, సురేష్, వెంకటేశ్వరరావు, మందపాటి మహేశ్వం రెడ్డి, గుత్తా శ్రీనివాసరావు, గొర్ల శ్రీనివాసరెడ్డి, శంకర్ రెడ్డి, దొడ్డ వెంకట కృష్ణారెడ్డితో పాటు పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

కల్లూరు : దేశంలో క్రీడారంగంలో తెలంగాణ అగ్రగామిగా ఉండి తెలంగాణ సత్తా చాటేందుకే క్రీడలను ప్రోత్సహిస్తున్నట్లు తెలంగాణ క్రీడల శాఖ మంత్రి శ్రీనివాస గౌడ్ అన్నారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో 3.40 కోట్ల రూపాయలతో నిధులు వెచ్చించి నిర్మించిన మినీ స్టేడియంనుమంత్రి శ్రీనివాస్‌గౌడ్ ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవ వేడుకల్లో ఆయనతో పాటుగా పార్లమెంట్ సభ్యులు నామా నాగేశ్వరరావు, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య జిల్లా కలెక్టర్ వి.పి.. గౌతమ్ తో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ వేసవి శిక్షణ శిబిరాలు, క్రీడాకారులు క్రీడాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. క్రీడా కోటాలో ఉద్యోగం సాధించేలా ప్రతి క్రీడాకారుడు ఆ దిశగా ప్రయత్నం చేయాలన్నారు. కలెక్టర్ వి.పి.గౌతమ్ మాట్లాడుతూ సత్తుపల్లి శాసనసభ్యులు, అధికారుల చొరవతో ఒక సంవత్సరంలోనే మినీ స్టేడియం ప్రారంభించుకోగాలిగమని, క్రియాశీలక పాత్ర వహించిన అధికారులను అభినందించారు.

ఈ సందర్భంగా స్టేడియం నిర్మాణం పొందు చేపట్టిన కాంట్రాక్టర్ గుమ్మ నాగేశ్వరావును మంత్రి శ్రీనివాసగౌడ్ ఎంపీ నామ నాగేశ్వరరావు రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర సండ్ర వెంకట వీరయ్య కలెక్టర్ సన్మానించారు. వేసవి క్రీడల శిక్షణ కార్యక్రమాన్ని మంత్రి ప్రారంభించారు. అనంతరం బ్యాడ్మెంటన్ ఆడారు. ఈ సందర్భంగా కబడ్డీ క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఉమామహేశ్వరరావు, జడ్పిటిసి అజయ్ కుమార్, ఎమ్.పి పి.రఘు, సర్పంచ్ నీరజ, రెవిన్యూ డివిజన్ అధికారి సూర్య నారాయణ, జిల్లా విద్యా శాఖ అధికారి సోమశేఖర్‌శర్మ జిల్లా క్రీడల శాఖాధికారి పరందరెడ్డి, సత్తుపల్లి పంచాయతీరాజ్ ఇ.ఇ.చంద్రమౌళి, ఆర్అండ్‌బి ఇ.ఇ.హేమలత అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



సత్తుపల్లి : దోపిడీ వ్యవస్థ నుంచి ప్రజల జీవితాలను కాపాడిన మహోన్నత వ్యక్తి సర్దారు సర్వాయి పాపన్నగౌడ్ అని రాష్ట్ర ఎక్సైజ్, క్రీడల శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. శనివారం సత్తుపల్లి మండలం గంగారంలో మంత్రి శ్రీనివాస్‌గౌడ్ గౌడల ఆరాధ్యుడు పాపన్నగౌడ్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సభలో శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడారు. తెలంగాణ వచ్చి కేసీఆర్ ముఖ్యమంత్రి అయ్యాక గౌడలకు సముచిత ఇస్తున్నారన్నారు. వైన్స్‌ల్లో 15శాతం రిజర్వేషన్ కల్పిస్తానని కేసీఆర్ ప్రకటించడం జరిగిందన్నారు. గౌడ వృత్తిని కపాడే విధంగా తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. గత ప్రభుత్వాల్లో ఉన్నంత భయాందోళనలు ఉండేవని, చెట్లను అమ్మి పన్నులు కట్టే పరిస్థితి ఉండేదన్నారు. ఇప్పుడా పరిస్థితి లేదన్నారు. కేసీఆర్ వచ్చాక అలాంటి భయాందోళనలకు తావులేకుండా పోయిందన్నారు. పన్ను కట్టే పరిస్థితి లేదన్నారు. సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎంపీ నామ నాగేశ్వరరావు, రాజ్యసభ సభ్యులు బండి పార్థసారథిరెడ్డి, వద్దిరాజు రవిచంద్ర, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ కొత్తూరు ఉమామహేశ్వరరావు, ఆత్మ కమిటీ చైర్మెన్ వనమా శ్రీనివాసుదేవరావు, గంగారం సర్పంచ్ మందపాటి శ్రీనివాసరెడ్డి, బీఆర్ఎస్ నాయకులు శీలపురెడ్డి హరికృష్ణారెడ్డి, దొడ్డా శంకరరావు, గౌడ సంఘ నాయకులు చింతలపాటి వెంకటేశ్వరరావు, చల్లారి వెంకటేశ్వరరావు, బీఆర్ఎస్ నాయకులు, పెద్ద సంఖ్యలో గౌడలు పాల్గొన్నారు.

వీవోఏలు సమ్మె నోటీసు అందజేత

నవతెలంగాణ-ఖమ్మంరూరల్

మండలంలోని ఐకేపీలో పనిచేస్తున్న విలేజ్ ఆర్గనైజేషన్ అసిస్టెంట్స్ (వీవోఏ)లు శనివారం ఐకేపీ ఏపీఎం పిడమర్తి వెంకటేశ్వర్లుకి సమ్మె నోటీసు అందజేశారు. కనీస వేతనం రూ.26 వేలు చెల్లించాలని, గుర్తింపుకార్డులు అందజేయాలని, ఒకే రకమైన డ్రెస్ కోడ్ కల్పించాలని, రూ.10 లక్షలు బీమా సౌకర్యం కల్పించాలని, పని భారాన్ని తగ్గించాలని వీవోఏలు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సుగుణ, విజయ, రాధ, వెంకట్రావమ్మ, లక్ష్మి, పాల్గొన్నారు.

నేడు బోనకల్‌లో వైఎస్ షర్మిల పర్యటన

నవ తెలంగాణ - బోనకల్

మండల పరిధిలోని లక్ష్మీపురం గ్రామంలో ఇటీవల అకాల వర్షాలకు దెబ్బతిన్న మొక్కజొన్న పంటను పరిశీలించేందుకు వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఆదివారం బోనకల్ మండల పరిధిలోని లక్ష్మీపురం గ్రామంలో పర్యటించనున్నట్లు ఆ పార్టీ మధిర డివిజన్ కన్వీనర్ దొంతమాల కిషోర్ కుమార్ ఆ పార్టీ నాయకులు షేక్ మౌలాలి, ఇరుగు జానేసు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

4న కెవీపీఎస్ పాలేరు డివిజన్ విస్తృతస్థాయి సమావేశం

నవతెలంగాణ-తిరుమలాయపాలెం

4న మంచికంటి హాల్‌లో కెవిపిఎస్ పాలేరు డివిజన్ విస్తృతస్థాయి సమావేశం ఉంటుందని కెవిపిఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు పి.సత్యనారాయణ తెలిపారు. శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో కెవిపిఎస్ మండల అధ్యక్షుడు పుట్టల ఉపేందర్, కెవిపిఎస్ మండల కార్యదర్శి పల్లి రమేష్, నాయకులు నాగటి సురేష్, కొమ్ము నాగేశ్వరరావు, కొమ్ము శ్రీను, విజయ్, గోపి పాల్గొన్నారు.

దళితులను ఇంకెంత కాలం మోసం చేస్తారు : సంభాని

నవతెలంగాణ-కల్లూరు

తెలంగాణ సాధిస్తే దళితున్ని ముఖ్యమంత్రి చేస్తానని చెప్పిన కెసిఆర్ దళితున్ని మోసం చేసి తానే ముఖ్యమంత్రి అయ్యారని మాజీ మంత్రి టీపీసీసీ సీనియర్ ఉపాధ్యక్షులు సంభాని చంద్రశేఖర్ అన్నారు. శనివారం మండలంలోని చంద్రుపట్ల, రఘునాథబంజర గ్రామాల్లో సంబాని చంద్రశేఖర్ కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం ఇంటింటికీ తిరిగారు. దళిత బంధు పథకంలో రాష్ట్రంలోని కొంతమంది ఎమ్మెల్యేలు రూ.3లక్షలు దాకా వసూలు చేశారని రాష్ట్ర సీఎం చెప్పడం ప్రభుత్వ అవినీతికి అద్దం పడుతోందని, ప్రజలు దీనిని గమనించాలని కోరారు.కార్యక్రమంలో స్టేట్ ఎస్సీ డీపీటీ కన్వీనర్ కొండూరు కిరణ్, మండల ఉపాద్యక్షులు కీసర శ్రీనివాసరెడ్డి, మాజీ ఎంపిటిసి కృష్ణారెడ్డి, పడిగల రమేష్, పోతురాజు రాము, కుక్కా సాంబయ్య పాల్గొన్నారు.

ఉచిత కరాటే తరగతులు

నవతెలంగాణ-సత్తుపల్లి

వేసని సెలవుల నేపధ్యంలో స్థానిక జేవీఆర్ కళాశాల మైదానంలో చిన్నారులకు మే నెల మొత్తం ఉచిత కరాటే శిక్షణా తరగతులు నిర్వహించనున్నట్లు లయన్ బుడోకాన్ కరాటే హెల్త్‌క్లబ్ బాధ్యులు పిచ్చయ్య తెలిపారు. మే 1వ తేదీ నుంచి 31వ తేదీ, ఉదయం 5:30 నుంచి 7:00 గంటల వరకూ ఈ తరగతులు నిర్వహించనున్నామని, ఆసక్తి గల విద్యార్థులు 9441201769 నెంబరుకు సంప్రదించాల్సిందిగా కోరారు.

దేవాలయం భూములకు సరిహద్దు బోర్డు ఏర్పాటు

నవతెలంగాణ-వైరాటౌన్

వైరా మండలం రెబ్బవరం గ్రామం నందు ఉన్న శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానమునకు చెందిన ఇనాం భూములకు శనివారం సరిహద్దు బోర్డులను ఏర్పాటు చేశారు. సర్వే నెంబర్లు 172, 191, 192 ఉన్న 6.39 ఎకరాల ఇనాం భూమి పరిరక్షణ కోసం సరిహద్దు బోర్డులను ఏర్పాటు చేశారు. అనంతరం ఆలయ భూముల పరిరక్షణ కొరకు రెబ్బవరం గ్రామస్తులు గత నాలుగు రోజులుగా చేస్తున్న రిలే నిరాహార దీక్షలను విరమించినారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ వైరా మండల ఇన్చార్జి ఎస్.వి.డి ప్రసాద్, క్లర్కు డి.శ్రీనివాస్, గ్రామస్తులు గుత్తా మధు తదితరులు పాల్గొన్నారు.

బొగ్గుగనుల ప్రయివేటీకరణను విరమించుకోవాలి

- అభివృద్ధి నిధులు నేరుగా ప్రభావిత పంచాయతీలకు అందించాలి
- నిర్వాసితులకు ఉద్యోగాలు ఇవ్వాల్సిందే
- ప్రజాభిప్రాయ సేకరణ సభలో సీపీఐ(ఎం) ఆందోళన

నవతెలంగాణ-కారేపల్లి



ప్రభుత్వ రంగ సంస్థ సింగరేణి కాలరీస్ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రయివేటీకరణకు యత్నిస్తుందని దానిని విరమించుకోవాలని సీపీఐ(ఎం) డిమాండ్ చేసింది. జేకే-5 ఓసీ విస్తరణలో భాగంగా శనివారం కారేపల్లి మండలం శాంతినగర్(ఉసిరికాయపల్లి) ఆశ్రమ పాఠశాలలో పబ్లిక్ ఇయరింగ్ జరిగింది. ఈసందర్భంగా సీపీఐ(ఎం) ప్రతినిధి బృందం అధికారులకు వినతిప్రతం అందజేసింది. ఈసభలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు భూక్యా వీరభద్రం మాట్లాడుతూ సింగరేణి సంస్థ ఓపెన్ కాస్ట్ ల కన్న బొగ్గు బావుల ద్వారా బొగ్గు ను వెలికితీయటానికి ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. బొగ్గుబావుల ద్వారా చాలా మందికి ఉద్యోగ, ఉపాధి తోపాటు కాలుష్యం, ఆవాసాల ధ్వంసం వంటి కాకుండా అరికట్టగల్గుతామన్నారు. సింగరేణి కాలరీస్‌కు భూములిచ్చిన వారు పరిహారం. ఉద్యోగాల కోసం ఏండ్ల తరబడినిరిక్షించేలా చేస్తున్నారని విమర్శించారు. ఏజన్సీలో పేదలు సంస్థకు తమ జీవనాధారాన్ని దారాదత్తం చేస్తున్నారని వారిని ఆదుకోవాల్సిన బాధ్యత సింగరేణి సంస్థదే అని అన్నారు. సింగరేణి ఓసీ, బొగ్గుబావుల ద్వారా ప్రభావిత గ్రామాల ప్రజలు ఇబ్బందులు పడుతుంటే వారిబాగోగుల కోసం కేటాయించే నిధులను ఇతర ప్రాంతాలకు దారి మళ్లించటంపై అగ్రహం వ్యక్తం చేశారు. ఇది మంచి పద్దతికాదన్నారు. అభివృద్ధి నిధులను నేరుగా ప్రభావిత గ్రామపంచాయతీలకే అందించాలని డిమాండ్ చేశారు.

30 ఏండ్లైనా ఉద్యోగ రాలేదు : భూ నిర్వాసితులు

జవహర్ ఖని(జేకే)-2 కు 1992లో భూములు కోల్పోయిన రైతులకు 30 ఎండ్లు గడిచిన నేటికి పరిహారం, ఉద్యోగం రాలేదని తెలంగాణ భూ నిర్వాసితుల సంఘం రాష్ట్ర నాయకులు రేపాకుల శ్రీనివాస్ ఆవేదన వ్యక్త చేశారు. సింగరేణి ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఉద్యోగ సింగరేణి కాలరీస్ సంస్థ జీవోఆర్టీ నెం. 188 ప్రకారం 1992లో 126.07 ఎకరాలను ఉసిరికాయలపల్లి, సీతారంపురం, శాంతినగర్ గ్రామాల రైతుల నుండి సేకరించిందన్నారు. ఆ రైతు కుటుంబాలకు పరిహారం గాని, జీవోఆర్టీ నెం. 424 ప్రకారం ఉద్యోగాల కల్పన చేస్తామని చెప్పిన హామీ గాని నేరవేర్చలేదన్నారు. భూములిచ్చిన రైతులు మృతిచెందారని వారి కుటుంబాలు దీనావస్థలో ఉన్నాయన్నారు. ఇప్పటికైన నిర్వాసితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

ఓసీలతో మట్టిదెబ్బలే మిగిలాయి : మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య

సింగరేణి మండలం ఉసిరికాయలపల్లి ప్రాంతంలో ఏర్పాటు చేసిన జేకే-5 ఓసీతో ఈ ప్రాంత ప్రజలకు ఒరిగింది ఏమి లేదని, మట్టి దిబ్బలే మిగిలాయని ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య ఆవేదన వ్యక్తం చేశారు. బొగ్గును తరలించిన సింగరేణి యాజన్యం దిబ్బలు, పెద్దగోతులు మిగిల్చారన్నారు. నిర్వాసితులకు పరిహారం సైతం అందలేదన్నారు. ఎప్పటినుండో భూములు కొనుగోలు చేసి సాగు చేస్తున్న రైతులకు పరిహారం ఇవ్వకుండా పట్టాదారులైన భూస్వాములకు పరిహారం ఇచ్చిన అసలైన రైతులకు అన్యాయం చేశారన్నారు. ప్రజాభిప్రాయ సేకరణలో ఎంపీపీ మాలోత్ శకుంతల, జడ్పీటీసీ వాంకుడోత్ జగన్, సర్పంచ్ బానోత్ బన్సీలాల్, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు పెద్దబోయిన ఉమాశంకర్, కాంగ్రెస్ నాయకులు దారావత్ భద్రునాయక్‌లు నిర్వాసితులు, బాధితుల సమస్యలపై మాట్లాడారు.

ప్రజాభిప్రాయ సేకరణలో సీపీఐ(ఎం) ఆందోళన

జేకే-5 ఓసీ విస్తరణ పై పర్యవరణ ప్రజాభిప్రాయ సేకరణ సందర్బంగా ప్రభావిత గ్రామాల ప్రజల సమస్యలు వినాలని డిమాండ్ చేస్తూ సీపీఐ(ఎం) అధ్వర్యంలో అందోళన చేసింది. ప్రజాప్రతినిధులు, అధికారులు ప్రసంగాలతో విసిగెత్తిన ప్రజలు అసలు సమస్యలను వినాలని డిమాండ్ చేస్తూ అధికారులకు వినతిపత్రాలు ఇవ్వటానికి దూసుకవచ్చారు. ఈసందర్బంగా పోలీసులు అందోళన కారులను అడ్డుకున్నారు. తమకు ప్రజా సమస్యలను వివరించే అవకాశం ఇవ్వాలని డిమాండ్ చేశారు. దీంతో జోక్యం చేసుకున్నజేసీ సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఇచ్చిన వినతిపత్రాన్ని స్వీకరించారు. ఈకార్యక్రమంలోఉసిరికాయలవల్లి సర్పంచ్ బానోత్ బన్సీలాల్, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు భూక్యా వీరభద్రం, జిల్లాకమిటీ సభ్యులు కొండెబోయిన నాగేశ్వరరావు, మండల కార్యదర్శి కే.నరేంద్ర, తెలంగాణ భూ నిర్వాసితుల సంఘం రాష్ట్ర నాయకులు రేపాకుల శ్రీనివాస్ సీపీఐ(ఎం) నాయకులు వజ్జా రామారావు, దాసరి మల్లయ్య, కృషకాంత్, చందర్, బీఆర్ఎస్ నా తదితరులు పాల్గొన్నారు.

కార్యదర్శులను ప్రభుత్వ ఉద్యోగులుగా నియమించాలి

సిఐటీయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్

నవతెలంగాణ-ముదిగొండ







జూనియర్ పంచాయతీ కార్యదర్శులను ప్రభుత్వ ఉద్యోగులుగా నియమించి, పేస్కేలు ప్రకటించాలని సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ముదిగొండ మండల పరిషత్ కార్యాలయం ఎదుట శనివారం జూనియర్ పంచాయతీ కార్యదర్శులు సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సమ్మె రెండో రోజు నిర్వహించారు. ఈసమ్మెలో ఆయన పాల్గొని పంచాయతీ కార్యదర్శులకు సంఘీభావం తెలిపి మాట్లాడారు. జూనియర్ పంచాయతీ కార్యదర్శులకు సిఐటియు అండగా ఉంటదని ఆయన భరోసా ఇచ్చారు. సమస్యను పరిష్కరించే వరకు ఉద్యమం నిర్వహించి హక్కులను సాధించుకోవాలన్నారు. అనంతరం పంచాయతీ కార్యదర్శుల సమ్మెకు ఐద్వా జిల్లా అధ్యక్షులు బండి పద్మ మద్దతు తెలిపారు. కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ టీఎస్ కళ్యాణ్,వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి వేల్పుల భద్రయ్య, రైతు సంఘం మండల కార్యదర్శి కోలేటి ఉపేందర్, నాయకులు మందరపు వెంకన్న, మరికంటి వెంకన్న, కటారి హుస్సేన్, చిరుమర్రి ఎంపీటీసీ సభ్యురాలు కోలేటి అరుణ, పంచాయతీ కార్యదర్శుల సంఘం మండల అధ్యక్ష కార్యదర్శి ఎస్కే యాకూబ్ పాషా, మహమ్మద్ సాహెబ్ ఆలి, కోశాధికారి ఓబినబోయిన రాంబాబు పలువురు గ్రామ కార్యదర్శులు పాల్గొన్నారు.

ఖమ్మంరూరల్ : తమ సమస్యలు పరిష్కరించాలని, ఉద్యోగాలు రెగ్యూలర్ చేయాలని డిమాండ్ చేస్తూ జూనియర్ పంచాయతీ కార్యదర్శులు చేస్తున్న సమ్మెకు సిమియర్ పంచాయతీ కార్యదర్శులు,పంచాయతీ సిబ్బంది, పలువురు సర్పంచులు శనివారం సంఘీభావం తెలిపారు. జలగంనగర్ లోని ఎంపీడీవో కార్యాలయం ఎదుట పంచాయతీ కార్యదర్శులు చేస్తున్న నిరసన దీక్ష శిబిరాన్ని సందర్శించి తమ సంఘీబావం తెలియజేశారు. కార్యక్రమంలో సీనియర్ పంచాయతీ కార్యదర్శులు చంద్రశేఖర్, అనురాధ, నర్సింహా, సాయికృష్ణ, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, కృష్ణ, పల్లెగూడెం, తనగంపాడు, ముత్తగూడెం సర్పంచులు, పంచాయతీ సిబ్బంది నాగరాజు, లాలయ్య అజీజ్ పాషా, సైదులు, రాంబాబు, దర్మేందర్, రాములు, ఉపేందర్ సంఘీభావం తెలిపారు.

వేంసూరు : మండల పరిషత్ కార్యాలయం ఎదురుగా పంచాయతీ కార్యదర్శుల సమ్మె కొనసాగోంది. సమ్మె శిబిరాన్ని సిపిఎం మండల కార్యదర్శి అరవపల్లి గోపాలరావు, నాయకులు సాదు శరత్, బూరుగు శ్రీదేవి, రాణి రుద్రమదేవి, మురళి, లక్ష్మీ తదితరులు ఉన్నారు.

బోనకల్ : జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సమస్యలను వెంటనే పరిష్కారం చేయాలని ఎంపీపీ కంకణాల సౌభాగ్యం సిపిఎం మండల కార్యదర్శి దొండపాటి నాగేశ్వరరావు ఆళ్ళపాడు, గోవిందాపురం ఏ, నారాయణపురం సర్పంచులు మర్రి తిరుపతిరావు, భాగం శ్రీనివాసరావు, సాదినేని చంద్రకళావతి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేస్తూ స్థానిక మండల పరిషత్ కార్యాలయం ముందు జూనియర్ పంచాయతీ కార్యదర్శులు శుక్రవారం నుంచి సమ్మెకు దిగారు. ఈ సమ్మె శిబిరాన్ని కంకణాల సౌభాగ్యం దొండపాటి నాగేశ్వరరావు సర్పంచులు చిరునోముల సర్పంచ్ ములకారపు రవి, పెద్దబీరవల్లి సర్పంచ్ ఆళ్ల పుల్లమ్మ, గోవిందపురం ఎల్ సర్పంచ్ ఉమ్మినేని బాబు, లక్ష్మీపురం సర్పంచ్ నన్నక లక్ష్మీ తదితరులు సందర్శించి సంపూర్ణ మద్దతు ప్రకటించారు. గ్రామ పంచాయతీలలో పంచాయతీ కార్యదర్శులు లేకుండా పరిపాలన కొనసాగే పరిస్థితి లేదన్నారు. వీరి సమ్మె ఇలాగే కొనసాగితే గ్రామపంచాయతీలన్ని అపరశుభ్రతకు నిలయాలుగా మారే ప్రమాదం ఉందని వారు ఆవేదన, ఆందోళన వ్యక్తం చేశారు. పంచాయతీ కార్యదర్శులు చేస్తున్న సమస్య న్యాయమైనదని వెంటనే ప్రభుత్వం మేనమేషాలకు వెళ్లకుండా సమస్యలను పరిష్కారం చేయాలని కోరారు. సమ్మె శిబిరంలో జూనియర్ పంచాయతీ కార్యదర్శులు దామల్ల కిరణ్, బంధం అర్జున్, బోయినపల్లి శ్రీనివాసరావు, ఆకుల రేణుక, జొన్నలగడ్డ అశోక్ కుమార్, బోళ్ల హిమబిందు, కళ్యాణపు సౌమ్య, చల్లా భాస్కరరావు, జొన్నలగడ్డ పరశురాములు, నల్లబెల్లి రఘు, చావా తులసి, ధనలక్ష్మి, గుడికందుల కోటేశ్వరరావు ఉన్నారు.

చింతకాని : జూనియర్ పంచాయతీ కార్యదర్శులు తక్షణమే పర్మినెంట్ చేయాలని సిపిఐ(ఎం) చింతకాని మండల కార్యదర్శి మడిపల్లి గోపాలరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చింతకాని ఎంపీడీవో ఆఫీస్ ఎదుట జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సమ్మె శిబిరాన్ని శనివారం సిపిఐ(ఎం) మండల పార్టీ సందర్శించి సంఘీభావం తెలిపింది. సంఘీభావం తెలిపిన వారిలో పార్టీ మండల కమిటీ సభ్యులు వత్సవాయి జానకిరాములు గడ్డం రమణ, దేశబోయిన ఉపేందర్ తదితరులు ఉన్నారు.

ఫీల్డ్ అసిస్టెంట్‌ల సంఘీభావం

జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సమ్మెకు ఫీల్డ్ అసిస్టెంట్లు సంఘీభావం తెలిపారు. సంఘీభావం తెలిపిన వారిలో సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు గంటెల శ్రీనివాసరావు, మండల అధ్యక్షుడు వి.వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షుడు టి.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

తల్లాడ : ఎంపీడీవో కార్యాలయం వద్ద జూనియర్ పంచాయతీ కార్యదర్శులు చేస్తున్న సమ్మెకు సిపిఎం నాయకులు నల్లమోతు మోహన్‌రావు, అయినాల రామలింగేశ్వర రావు సంఘీభావం తెలిపారు.

మేడేను విజయవంతం చేయండి : సీఐటీయు

నవతెలంగాణ-వైరాటౌన్

మే డే వారోత్సవాలను విజయవంతం చేయాలని సిఐటియు వైరా పట్టణ కన్వీనర్ అనుమోలు రామారావు, జిల్లా నాయకులు సంకర సుధాకర్ పిలుపు ఇచ్చారు. శనివారం వైరా బోడేపుడి భవనం నందు సిఐటియు వైరా పట్టణ కమిటీ సమావేశం చేబ్రోలు కృష్ణమూర్తి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో సిఐటియు వైరా పట్టణ కన్వీనర్ అనుమోలు రామారావు, జిల్లా నాయకులు సంకర సుధాకర్ మాట్లాడుతూ లక్షల మంది కార్మికుల బలిదానాలతో మే డే ఏర్పడిందని, కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మికులు యూనియన్లు పెట్టుకోకుండా చట్టాలను తయారు చేస్తుందని, ఎందరో కార్మికులు పోరాటాల ఫలితంగా సాధించుకున్న ఎనిమిది గంటలు పని దినాన్ని 12 గంటలుగా మార్చేస్తుందని, 42 కార్మిక చట్టాలను నాలుగు కోడులుగా విభజించి కార్మికుల జీవనాన్ని దుర్భరం చేస్తుందని అన్నారు. పట్టణంలోని అన్ని రంగాల కార్మికులు పాల్గొని మే డే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రవి, శైలజ, రేణుక, గిరి, శ్రీను, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

యుద్ధ ప్రాతిపదికన మార్క్‌ఫెడ్‌లు ప్రారంభించాలి

నేటికీ పంట నష్టపరిహారం అందలేదు

జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్

నవతెలంగాణ-ఖమ్మం

యుద్ధ ప్రాతిపదికన కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి వరి, మొక్కజొన్న పంటలను కొనుగోలు చేయాలని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. అకాల వర్షాలతో పంట నష్టపోయిన రైతులకు నేటికీ నష్టపరిహారం అందలేదని తెలిపారు. ముఖ్యమంత్రి కేసీఆర్ హామీలు ప్రకటనలకే పరిమితం అవుతున్నాయని పేర్కొన్నారు. అకాల వర్షాలతో రైతులు తీవ్రంగా నష్టోయి ఉన్నారని ప్రభుత్వం ప్రకటించిన పరిహారం చెల్లించడానికి జాప్యం ఏంటి అని ప్రశ్నించారు.

రజిత, కాంస్య పతకాలను సాధించిన 'సిరి'కి కలెక్టర్ అభినందనలు

నవ తెలంగాణ - బోనకల్

మండలంలోని జానకీపురం గ్రామానికి చెందిన గద్దల రామారావు కుమార్తె గద్దల సిరి ఈ నెల 22, 23 తేదీల్లో నలగొండలో జరిగిన రాష్ట్ర స్థాయి ఓపెన్ టేబుల్ టెన్నిస్ టోర్నమెంట్‌లో అండర్ -15 బాలికల విభాగం నందు సింగిల్స్‌లో కాంస్య పతకం, డబుల్స్‌లో రజిత పతకాలను కైవసం చేసుకుంది. టేబుల్ టెన్నిస్ టోర్నమెంట్ సాధించిన రెండు మెడల్స్‌ను నల్గొండ శాసన సభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి చేతులు మీదగా అందుకున్నది. కాంస్య పతకం, రజిత పతకాలను సాధించిన సిరిని జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్, డివైఎస్ఓ యం.పరంధామరెడ్డి, టేబుల్ టెన్నిస్ సంఘం అధ్యక్షులు డా.జంగాల సునిల్ కుమార్, గౌరవాధ్యక్షులు డా.కూరపాటి ప్రదీప్, కార్యదర్శి ఓలేటి సాంభమూర్తి సిరిని ఖమ్మంలో శుక్రవారం అభినందించారు. మెడల్స్ సాధనకు కృషి చేసిన కోచ్ వి.వి సాంబమూర్తికి సిరి తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు.

మద్యం మత్తులో భార్యను హత్య చేసిన భర్త

నవతెలంగాణ- కొణిజర్ల

మద్యం మత్తులో భార్యను హత్య చేసిన సంఘటన ఎల్లన్నకర గ్రామంలో శుక్రవారం చోటుచేసుకుంది. స్థానిక ఎస్ఐ జే.శంకర్‌రావు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన జరపల లాల్‌సింగ్ మద్యానికి బానిస అయ్యాడు. ఈ నేపథ్యంలో భార్యాభర్తల మధ్య తరచూ ఘర్షణలు జరుగుతుండేవి. భార్య నీల (45)ను నిత్యం అనుమానిస్తూ అక్రమ సంబంధాలు అంటగడుతూ మానసికంగా, శారీరకంగా వేధిస్తుండేవాడు. ఈ క్రమంలో గతంలో పలుమార్లు పెద్దమనుషుల సమక్షంలో పంచాయతీలు నిర్వహించిన బంధువులు నీలను భర్త వద్దకు పంపించారు. అయినా లాల్ సింగ్ ప్రవర్తనలో మార్పు రాలేదు. అనుమానం పెంచుకున్న లాల్ సింగ్ శుక్రవారం రాత్రి భార్య నీలతో ఘర్షణ పడ్డాడు. ఈ క్రమంలో తలపై బలంగా కొట్టడంతో నీల అక్కడికక్కడే మృతి చెందింది. దీంతో లాల్ సింగ్ ఇంటి నుండి పరారయ్యాడు. శనివారం ఉదయం ఇంటి పక్కన వాళ్ళు చూసి పోలీసులకు సమాచారం అందజేశారు. సంఘటన స్థలాన్ని సీఐ సురేష్ కుమార్, ఎస్సై జె శంకర్రావు సందర్శించి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతురాలి సోదరుడు గుగులోతు శ్రీను ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతురాలికి కుమారుడు ఉన్నారు.

ఓటర్ నమోదుపై అఖిలపక్ష సమావేశం

నవతెలంగాణ - ఎర్రుపాలెం

మండలంలో జరుగుతున్న నూతన ఓటర్ నమోదు కార్యక్రమంపై శనివారం తాసిల్దార్ తిరుమలచారి అఖిలపక్ష రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం నిర్వహించారు. మండల కేంద్ర మైన ఎర్రుపాలెం తాసిల్దార్ కార్యాలయం నందు సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ మాట్లాడుతూ 18 సంవత్స రాలు నిండిన ప్రతి ఒక్కరిని ఓటరుగా నమోదు చేయించాలని అఖిలపక్ష నాయకులకు తెలిపారు. ప్రభుత్వం ప్రతి ఒక్కరిని ఓటరుగా నమోదు చేసుకోవడానికి అవకాశం కల్పించిందని, దానిపై ప్రజలకు అవగాహన కల్పించి ఓటరుగా నమోదు చేయించుకునేందుకు వారికి తెలియజేయాలన్నారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు సగ్గుర్తి సంజీవరావు, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పంబి సాంబశివరావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్‌రెడ్డి, కంచర్ల వెంకట నరసయ్య, నాయకులు శ్రీనివాసరావు, చంద్ర మౌళి తదితరులు పాల్గొన్నారు.



సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన

నవతెలంగాణ - ఖమ్మం కార్పొరేషన్

ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 7, 37, 38, 39 వ డివిజన్లలో సుడా నిధులు నుండి రూ.80 లక్షల వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్ల నిర్మాణ పనులకు నగర మేయర్ పునుకొల్లు నీరజతో సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్ కలిసి కొబ్బరికాయలు కొట్టి ప్రారంభించారు. 7వ డివిజన్ ఖానాపురం, 37వ డివిజన్ లక్ష్మీనరసింహస్వామి టెంపుల్ పెంటగడ్డ బజార్, 38 డివిజన్ ఖిల్లా, 39వ డివిజన్ శివాలయం వద్ద సీసీ రోడ్ల నిర్మాణ పనులకు కొబ్బరికాయలు కొట్టి ప్రారంభించారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహార,ముక్తార్, డిఈ నవ్య జ్యోతి, ఏఈ శోభన్ బాబు, వర్క్ ఇన్స్పెక్టర్లు సతీష్, కార్పొరేటర్లు ఆలియా సౌకత్ అలీ, మడూరి ప్రసాద్, పసుపులేటి వెంకటేశ్వర్లు, సాజీద్, గౌతమ్ బాబా, శ్రీను, జవాన్ వెంకటేశ్వర్లు, విజయలక్ష్మి, చంద్రిక, ముఖ్య నాయకులు రియాసాత్, ఇషాక్, సలీం, హనుమ, లింగబోయిన లక్ష్మణ్, చిలకల వెంకటనరసయ్య, నరసింహారావు పాల్గొన్నారు.



ప్రభుత్వ మెడికల్ కాలేజీ రావడం పట్ల హర్షం

నవతెలంగాణ-ఖమ్మం

ఖమ్మం జిల్లా విద్యార్థుల చిరకాల వాంఛ ప్రభుత్వ మెడికల్ కాలేజి ఖమ్మంకు రావడానికి కృషి చేసిన మంత్రి పువ్వాడ అజయ్ కుమార్‌ని అభినంధిస్తూ నగరంలోని డాక్టర్ మెడికల్ అకాడమీ విద్యార్థులు ఫ్లాష్ మాప్ నిర్వహించారు. మెడికల్ సీటు తెచ్చుకోవాలన్న చాలా మంది విద్యార్థులు, వారి తల్లిదండ్రుల కోరికలను డాక్టర్స్ మెడికల్ అకాడమీ నెరవేర్చిన సంగతి విదితమే అని అకాడమీ డైరెక్టర్లు రాయల సతీష్‌బాబు, ఈగా భరణికుమార్ అన్నారు. గత సంవత్సరం కేవలం ఒకే సంవత్సరం నుండి 75 మంది విద్యార్థులకు గవర్నమెంట్ కోటాలో మెడికల్ సీట్లు సాధింపచేసిందని, ఫ్లాష్ మాప్ ద్వారా విద్యార్థినులు ఖమ్మం నగర పలు ప్రాంతాల్లో నృత్యం చేయడం చాలామంది ప్రజలకు ఆకట్టుకొందని, ఈ విధంగా వినూత్న తరహాలో మంత్రిని అభినందించడం హర్షదాయకమని పలువురు వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గ్రామసభలో ప్రభుత్వ ప్రత్యేక నిధులపై చర్చ

నవతెలంగాణ-ఖమ్మంరూరల్



మండల పరిధిలోని ఏదులాపురంలో శనివారం నిర్వహించిన గ్రామ సభలో మంజూరు చేసిన ప్రత్యేక నిధులు రూ.10 కోట్లపై చర్చించారు.వాటికి సంబంధించిన పనులు ప్రతిపాదనలు, ప్రజల అవసరాలపై అధికారులు గ్రామస్థులకు వివరించారు. గ్రామ ప్రత్యేకాధికారి ఎంపీడీవో అశోక్ కుమార్ మాట్లాడుతూ.. గ్రామంలో ఉన్న సమస్యలను, వాటికి తీసుకుంటున్న చర్యలను వివరించారు.గ్రామ పంచాయతీ నిధుల నుంచి రూ.4 కోట్లతో నిర్మించనున్న సిమెంట్ రహదారుల నిర్మాణానికి గ్రామస్థుల నుంచి ప్రతిపాదనలు తీసుకున్నారు.వీధి దీపాల ఏర్పాటు, విద్యుత్తు స్తంభాలు ఏర్పాటు చేయడం వంటివాటిపై చర్చించారు. వేసవిలో తాగునీటి ఎద్దడి రాకుండా తీసుకోవాల్సిన చర్యల గురించి సమావేంలో చర్చకు వచ్చింది. గ్రామ పెద్దలు గ్రామంలోని వివిధ సమస్యలను సమావేశం దృష్టికి తీసుకొచ్చి వాటిపై చర్చించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కృష్ణ, సుడా డైరెక్టర్ సంజీవరెడ్డి, గ్రామ పెద్దలు ఉరడీ సుదర్శన్‌రెడ్డి, దండి సురేష్, వివిధ పార్టీల నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



జేఈఈ మెయిన్స్ అగ్రగామిగా నిలిచిన శ్రీ చైతన్య

నవతెలంగాణ- ఖమ్మం

జాతీయ స్థాయిలో ప్రతిష్టాత్మక ఇంజనీరింగ్ ప్రవేశ పరీక్ష జేఈఈ మెయిన్స్ పరీక్షా ఫలితాలలో శ్రీచైతన్య విద్యార్థులు ఆల్ ఇండియా ర్యాంకులతో పాటు 70, 78, 79, 104, 129, 149, 258, 275, 297, 370, 431, 496, 556, 598, 610, 665, 718, 785, 854, 892, 948 వరుస ర్యాంకులతో 100లోపు, 1000లోపు అల్ ఇండియా ర్యాంకులను వివిధ కేటగిరిలలో సాధించి విజేయకేతనం ఎగురవేశారని తెలంగాణ శ్రీ చైతన్య విద్యాసంస్థల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్ తెలిపారు. వీటితో పాటుగా ఆలిండియా స్థాయిలో 99 పర్సంటైల్ పైన 21 మంది, 98 పర్సంటైల్ పైన 38 మంది, 97 పర్సంటైల్ పైన 52 మంది, 96 పర్సంటైల్ పైన 70 మంది, 90 పర్సంటైల్ పైన 108 మంది విద్యార్థులతో పాటు ఆలిండియా స్థాయిలో 100 లోపు 4 ర్యాంకులుతో తిరుగులేని ఫలితాలను సాధించార తెలిపారు. 500 లోపు 13 ర్యాంకులు, 1000 లోపు 22 , 2000 వేల లోపు 35 ర్యాంకులు, 5000 వేల లోపు 76 ర్యాంకులు, అదేవిధంగా జేఈఈ అడ్వాన్స్ పరీక్షకు అర్హత సాధించిన విద్యార్థులు 541 మంది అని తెలిపారు. విద్యాసంస్థల డైరెక్టర్ శ్రీ విద్య మాట్లాడుతూ మారుతున్న విధానాలకు అనుగుణంగా విద్యా ప్రణాళికను తయారు చేసి దానికి తగిన అత్యుత్తమ స్థాయి బోధన సిబ్బందిని విద్యార్థులకు కల్పించడం వలన తమ విద్యార్థులకు జాతీయ స్థాయి ప్రతిష్టాత్మకమైన పోటీ పరీక్షలలో ప్రతికూల పరిస్థితులలో సైతం సునాయాసంగా ఆలిండియా అత్యుత్తమ ర్యాంకులను సాధించగలుగుతున్నారని అన్నారు. నేటి ఫలితాలలో ఒక్క శ్రీచైతన్య, ఖమ్మం నుండే సూమరు 170 మంది అత్యుత్తమ ఎన్ఐటి, ఐఐఐటి లలో సీట్లను సాధించ బోతుండడం జిల్లాకే గర్వకారణం అన్నారు. ఈ విజయాన్ని సాధించిన విద్యార్థులను అకడమిక్ డైరెక్టర్ బి.సాయిగీతిక, డి.జి.యమ్ సిహెచ్.చేతన్ మాథుర్, అకడమిక్ డీన్ ఎన్.ఆర్.యస్.డి వర్మ, ఎజియంలు సి.హెచ్. బ్రహ్మం, జి.ప్రకాష్, జి.గోపాలక్రిష్ణ, ప్రిన్సిపాల్స్, అధ్యాపక బృందం అభినందనలు తెలిపారు.

తెలంగాణలో బిజెపిని అడ్డుకునేది కమ్యూనిస్టులే

- దేశాన్ని నాశనం చేస్తున్న బిజెపిని గద్దెదింపాలి
- సీపీఐ(ఎం) రాష్ట్ర నాయకులు పాలడుగు భాస్కర్, పొన్నం వెంకటేశ్వరరావు

నవతెలంగాణ-ముదిగొండ



రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో మధిర బరిలో సిపిఐ (ఎం) పోటీ చేస్తుందని సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యులు, మధిర నియోజకవర్గ ఇన్చార్జ్ పాలడుగు భాస్కర్ అన్నారు. ముదిగొండ మచ్చా వీరయ్య భవనంలో పార్టీ మండల కమిటీ సభ్యులు వేల్పుల భద్రయ్య అధ్యక్షతన శనివారం కార్యకర్తల విస్తృస్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం దేశాన్ని సర్వనాశనం చేస్తుందన్నారు. ప్రజాస్వామ్యాన్ని రాజ్యాంగ వ్యవస్థలను నిర్వీరం చేస్తూ దేశానికి ప్రమాదకారిగా మారిన ప్రధాని మోడీ పాలనకు చరమగీతం పాడాలన్నారు. సంపన్నులకు వత్తాసు పలుకుతూ సామాన్యులపై భారాల మోపుతూ బిజెపి ప్రభుత్వం ప్రజావ్యతిరేక చర్యలకు పాల్పడుతుందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేస్తూ ప్రజలకు ఉపాధి లేకుండా చేస్తున్న బిజెపి పాలనపై ప్రజా ఉద్యమాలు ఉధృతం చేయాలన్నారు. మధిర గడ్డపై ఎర్రజెండాను ఎగరవేయాలన్నారు. సిపిఐ(ఎం) రాష్ట్ర నాయకులు పొన్నం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ మతతత్వ పార్టీ బిజెపిని తెలంగాణలో అడ్డుకునేది కమ్యూనిస్టులేనన్నారు. కేంద్ర ప్రభుత్వ ఫాసిస్టు పాలనకు వ్యతిరేకంగా కార్మికుల దీక్షదినం మేడేను వాడ, వాడన ఎర్రజెండాలు ఎగరవేసి కార్మికుల ఐక్యతను చాటి చెప్పాలన్నారు. ఈ సమావేశంలో సిపిఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు బండి పద్మ, మండల కార్యదర్శి బట్టు పురుషోత్తం, వైస్ఎంపీపీ మంకెన దామోదర్, మందరపు వెంకన్న, పద్మావతి, రాయల శ్రీనివాసరావు, టీఎస్ కళ్యాణ్, కోలేటి ఉపేందర్, కోలేటి అరుణ, కందుల భాస్కరరావు, మరికంటి వెంకన్న, కటారి హుస్సేన్, మోర రామారావు, నల్లగొండ యల్లేశ్వరరావు, గంగుల పుల్లమ్మ నెమలి సైదులు, పుచ్చకాయల లక్ష్మయ్య, మేడా నారాయణ, కె కుటుంబరావు, పురిమెట్ల సాయిరాం, బుగ్గవీటి పిచ్చయ్య, కుర్రి ఉపేందర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

జేఈఈ మెయిన్స్ ఫలితాలలో 'హార్వెస్ట్'కు అగ్రశ్రేణి ర్యాంకులు

నవతెలంగాణ- ఖమ్మం



దేశవ్యాప్తంగా వివిధ ఇంజనీరింగ్ కళాశాలల్లో విద్యనభ్యసిం చుటకు 2023-24 సంవత్సరానికి ఎన్‌టిఏ వారు నిర్వహించిన జేఈఈ మెయిన్స్ 2వ దఫా పరీక్షలలో తమ విద్యార్థినీ, విద్యార్థులు విశేష ప్రతిభ కనబరచి, జాతీయ స్థాయిలో ఉత్తమ ర్యాంకులు సాధించడమే కాకుండా, ఎక్కువ సంఖ్యలో అడ్వాన్స్ పరీక్షకు అర్హత సాధించడం జరిగిందని 'హార్వెస్ట్' కళాశాల కరస్పాండెంట్ పి.రవిమారుత్, ప్రిన్సిపల్ ఆర్.పార్వతీరెడ్డి తెలిపారు. జేఈఈ మెయిన్స్ 2వ దఫా పరీక్ష ఫలితాలు శనివారం ప్రకటించగా, తమ కళాశాల విద్యార్థిని ఎల్.వెన్నెల జాతీయస్థాయి. 264వ ర్యాంకు సాధించడం తమకెంతో గర్వకారణమన్నారు. కళాశాల నుండి 208 మంది, రెండవ దఫా మెయిన్స్‌కు హాజరవగా 72మంది అడ్వాన్స్‌కు అర్హత సాధించడం అభినందనీయమన్నారు. తమ విద్యార్థినీ, విద్యార్థులు వివిధ కేటగిరీలలో ఎల్.ప్రహ్లాద్ 689వ ర్యాంకు, పి.లత్శ్రీ 1958వ ర్యాంకు, యు.మోహన్‌సాయి 2347వ ర్యాంకు, టి.సౌమ్య 3024వ ర్యాంకు, టి.పరానీ 3612వ ర్యాంకు, వి.దేదీప్య 4153వ ర్యాంకు, డి.మణిదీప్ 4395వ ర్యాంకు, కె.నవదీప్ 4777వ ర్యాంకు, టి.తరుణ్‌గోపాల్ 4996వ ర్యాంకులు సాధించి అగ్రశ్రేణిలో నిలిచారన్నారు. కేటగిరీల వారీగా 5వేలలోపు 10 ర్యాంకులు సాధించారన్నారు. ఎస్.టి కేటగిరీలో ఎ.భానుప్రకాశ్ 1575వ ర్యాంకు, బి.సనత్ కుమార్ 1958వ ర్యాంకు, కె.నందిని 2112వ ర్యాంకు, ఆదిత్య 2644వ ర్యాంకు, కె.భావన శ్రీ 2914వ ర్యాంకులు సాధించడం జరిగిందన్నారు. 90 పర్సంటైల్ పైగా 33మంది సాధించారన్నారు. జనరల్ ఇ.డబ్ల్యు.ఎస్ విభాగంలో 15వేల లోపు 12మంది విద్యార్థులు ర్యాంకులు సాధించగా, ఓ.బి.సి విభాగంలో 20వేల లోపు 7గురు ర్యాంకులు, ఎస్.సి కేటగిరీలో 3వేలలోపు ఇద్దరు, ఎస్.టి కేటగిరీలో ఆరుగురు ర్యాంకులు సాధించడం హర్షనీయ మన్నారు. విద్యార్థులను అభినందించి, భవిష్యత్తులో ఉత్తమ ఫలితాలు సాధించాలని అభిలాషించారు. క్రమశిక్షణాయుత ప్రణాళికతో, నిరంతరం పర్యవేక్షణతో, విద్యార్థులను ప్రోత్సహిస్తూ ఎప్పటికప్పుడు తగిన సూచనలు, సలహాలను అందిస్తూ ఎంతగానో శ్రమించిన ఉపాధ్యాయ తోపాటు అలాగే తల్లిదండ్రుల ప్రోత్సాహం ఎంతగానో తోడ్పాటునందించాయని అన్నారు.

జేఈఈ మెయిన్స్ ఫలితాలలో కృష్ణవేణి విజయకేతనం

నవతెలంగాణ-ఖమ్మం



ఐఐటీ, జేఈఈ మెయిన్స్ ఫలితాలలో అత్యుత్తమ ప్రతిభతో బెస్ట్ ర్యాంకులు సాధించి కృష్ణవేణి కళాశాల విద్యార్థులు మరోసారి విజయకేతనం ఎగురవేశారని కృష్ణవేణి విద్యాసంస్థల డైరెక్టర్స్ గొల్లపూడి జగదీష్ , మాచవరపు కోటేశ్వరరావు, వెంకటేశ్వర రావు తెలిపారు. ఐఐటీ- జేఈఈ (మెయిన్స్) ఫలితాలలో తమ కళాశాల విద్యార్థులు బి.అరవింద్, నేహ 186, ఎస్.కే సుభాని 280, టి.జనేషు 367, ఎస్.వెంకట సాయితేజ 472, టి.పవన్ 823, డి.మనోజ్ 897, పి.రవి శంకర్ 1201, బి.కళ్యాణ్ 1357, బి.కిరణ్- 1535, బి.బాబా 1596, జె.సోనీ - 1957, పి.నిఖిల శ్రీ 2197, ఆర్.చంటి 2229, బి.యశ్విత 2864, కే.అనుశ్రీ 3143, బి.అమిత 3257, బి. మహేష్- 3363, జి. చైతన్య 3365, పి. అస్మిత 3593, బి. తులసి ప్రియా 3614, బి. శివరామకృష్ణ 4149, జి. దేవేందర్ 4187, బి. కార్తీక్ 4502, జి. సిసిరిబాబు - 4556, జి. సిద్ధూ 4851 ర్యాంకులు సాధించారని తెలిపారు. జాతీయ స్థాయి జే ఈఈ- మెయిన్స్ పోటీ పరీక్షలో ర్యాంకులు సాధించిన విద్యార్థులను ప్రిన్సిపాల్ గుర్రం రామచంద్రయ్య , అకాడమిక్ డిన్ శేఖరబాబు , అకాడమిక్ ఇంచార్జి వంశీ కృష్ణ , ఏవో నిరంజన్ కుమార్, అధ్యాపకుల బృందం విద్యార్థులను అభినందించారు.



నారాయణ కళాశాల విద్యార్థికి 36వ ర్యాంక్

నవతెలంగాణ- ఖమ్మం

జాతీయ స్థాయిలో ప్రతిష్టాత్మక ఇంజనీరింగ్ ప్రవేశ పరీక్ష (జేఈఈ మెయిన్స్)లో ఖమ్మంలోని నారాయణ కళాశాల విద్యార్థి 36వ ర్యాంకు సాధించి విజేయకేతనం ఎగురవేశారని కళాశాల కోర్ డీన్ వెంకటరెడ్డి, డీన్ పాటి మాధవరావు, ఎజియమ్ సురేష్ బాబు అన్నారు. మొదటి బ్యాచ్ లోని విద్యార్థులు ఆల్ ఇండియా 36 వ ర్యాంక్ లతో పాటు 166, 2311, 6801, 6984, 9715 వరుస ర్యాంకులతో 100లోపు, 5000లోపు, 10000లోపు ఆల్ ఇండియా ర్యాంకులను వివిధ కేటగిరిలలో సాధించి విజేయకేతనం ఎగురవేశారని తెలిపారు. మొత్తం 57 శాతం మంది విద్యార్థులు జేఈఈ అడ్వాన్స్ పరీక్షకు అర్హత సాధించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ , కళాశాల అధ్యాపకులు విద్యార్థులకు అభినందనలు తెలిపారు.

రెజొనెన్స్ విద్యార్థికి ఆల్ ఇండియాలో 5వ ర్యాంక్

నవతెలంగాణ-ఖమ్మం



దేశ వ్యాప్తంగా విడుదలైన జేఈఈ మెయిన్స్ ఫలితాలలో రెజొనెన్స్ విద్యార్థి టి.నిఖిల్ జాతీయ స్థాయిలో ఆల్ ఇండియాలో 5వ ర్యాంక్ సాధించి ఖమ్మం జిల్లాలోనే మొదటి స్థానంలో నిలిచి అత్యుత్తమ ర్యాంక్ సాధించడం జరిగిందని రెజొనెన్స్ కళాశాల డైరెక్టర్ ఆర్‌వి.నాగేంద్ర కుమార్, శ్రీధర్ తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఇంతటి ఘన విజయం సాధించ డానికి పటిష్టమైన ప్రణాళిక, అనుభవజ్ఞులైన అధ్యాపక బృందం, బోధనానుభవం కలిగిన మేనేజ్ మెంట్, ఈ విజయానికి కారణమని తెలిపారు. జేఈఈ మెయిన్స్‌కు 150 మందికి పైగా విద్యార్థులు అత్యుత్తమ ర్యాంక్ లను సాధించి అడ్వాన్స్ పరీక్షకు అర్హత సాధించారని తెలిపారు. వీరిలో అనేక మంది వివిధ ఎన్ఐటి లలో సీట్స్ సాధించగలిగే పొందటం విశేషమని తెలిపారు. సాధారణ విద్యార్థులతో సైతం ఇంతటి అద్భుతమైన ఫలితాలను సాధించి ఖమ్మం జిల్లా విద్యారంగంలోనే రెజొనెన్స్ నంబర్ వన్‌గా నిలిచిందన్నారు. ప్రతి విద్యార్థిపై వ్యక్తిగత శ్రద్ధ మూలంగానే ఇంతటి ఘన విజయం సాధించామని తెలిపారు. వివిధ కేటగిరీలలో రెజొనెన్స్ విద్యార్థులు సాధించిన ర్యాంకులు వివరాలు టి.నిఖిల్ 5వ ర్యాంక్, బి.రాజేష్ 447, వై.భార్గవి 517, వి.సాయి అక్షయ్ 1139, ఎ.సచిన్ 2278, బి.ప్రవీన్ తేజ 2279 ఎమ్.అభినయ్ 2945, బి.వాసు 2972, బి.ముఖేష్ 3800, బి.అశోక్ కుమార్ 4773 వంటి మరెన్నో ర్యాంకులతో పాటే జేఈఈ మెయిన్స్ విభాగంలో సుమారు 75 శాతం సక్సెస్ రేట్ ను సాధించామని తెలిపారు. ఈ విజయానికి కారణమైన విద్యార్థులను, అధ్యాపకులను, తల్లిదండ్రులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్స్ సతీష్ , భాస్కర్‌రెడ్డి, అధ్యాపకులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

అట్రాసిటీ కేసును విచారించిన వైరా ఏసీపీ

నవతెలంగాణ - బోనకల్

ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు పై వైరా ఏసిపి మహమ్మద్ అబ్దుల్ రెహమాన్ శనివారం సంఘటన స్థలంలో విచారణ నిర్వహించారు.మండల కేంద్రంలోని శ్రీ దుర్గా పిక్చర్ ప్యాలెస్ ఎదురుగా ఈనెల 25 వ తేదీన ఏపీలోనే ఎన్టీఆర్ జిల్లా వత్సవాయి మండలం చిట్యాల గ్రామానికి చెందిన కొదుముల శ్రీకాంత్ పై బోనకల్ గ్రామానికి చెందిన కొంతమంది మూకుమ్మడి దాడి చేసిన సంగతి విదితమే. బాధితుడు శ్రీకాంత్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. కూల్ డ్రింక్ షాప్ వద్ద జరిగిన సంఘటనను ఆయన పరిశీలించారు. అదేవిధంగా జరిగిన సంఘటనపై సాక్షులను విచారించారు. అనంతరం ఏపీలోని ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కోదుమల శ్రీకాంత్ ను విచారించి వివరాలు సేకరించారు. ఆయన వెంట ఎస్సై తేజావత్ కవిత, పోలీసు సిబ్బంది తదితరులు ఉన్నారు.

జేఈఈ మెయిన్ ఫలితాలలో న్యూ విజన్ ప్రభంజనం

నవతెలంగాణ-ఖమ్మంకార్పొరేషన్



దేశ వ్యాప్తంగా విడుదలయిన జేఈఈ మెయిన్ ప్రధాన పరీక్ష- 2023 ఫలితాల్లో నగరంలోని న్యూ విజన్ జూనియర్ కళాశాల మరోసారి జయకేతనం ఎగురవేస్తూ ఓపెన్ కేటగిరిలో తమ కళాశాల నుండి కె.భవ్య 254 ర్యాంకు, బి.రిత్విక్ 286, జి.నీరజ్ రెడ్డి 372, వి.వెంకట సాత్విక్ 521, పి.రోహిత్ సాయిన్వేష్ 558, పి.వరుణ్ -1045వ ర్యాంకులు సాధించి ఫలితాలలో కలికితు రాయిగా న్యూవిజన్ నిలిచిందని విద్యాసంస్థల చైర్మెన్ సిహెచ్‌జికె.ప్రసాద్ తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో హైదరాబాదు మినహా ఏ ఇతర జిల్లాల విద్యార్థులు సాధించని ఘన విజయం ఖమ్మం జిల్లా నుండి న్యూ విజన్ సాధించిందని, 99 పైగా పర్సంటైల్ 25 మంది విద్యార్థులు సాధించారని, అదేవిధంగా మ్యాథ్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ సబ్జెక్టులలో 100/100 పర్సంటైల్‌ను న్యూవిజన్ జూనియర్ కళాశాల సాధించిందని తెలిపారు. జాతీయ స్థాయిలో అత్యంత ప్రతిష్టాత్మకంగా జరిగిన జేఈఈ ప్రధాన పరీక్ష ఫలితాలలో వివిధ కేటగిరిలలో టి.జస్మితా 35, కె.భవ్య 43, బి.రిత్విక్ 48, టి.శశాంక్ 70, లూథర్‌కింగ్ 124, జి.రేవంత్ కుమార్-198, కె.లోహిత్ చంద్ర-300, బి.కార్తిక్ 473, బి.దీక్షిత్‌నాయక్ 516, డి.రేణు శ్రీ 519, బి.జశ్వంత్ సింగ్ రాథోడ్ 597, ఎ.రాహుల్ సాయి 627, పి.ఈశ్వర్ 809, జి.మహిధర్ 820, బి.హిందు 928, ఎం.సాహితీ 940 వంటి మరెన్నో ఉత్తమ ర్యాంకులు సాధించారని తెలిపారు. వివిధ కేటగిరిలలో వేయి లోపు 25 ర్యాంకులు, ఐదు వేల లోపు 38 ర్యాంకులు సాధించారని. ఐఐటీ జేఈఈ, నీట్ వంటి ప్రతిష్టాత్మక పరీక్షలలో న్యూ విజన్ కళాశాల విద్యార్థులు ప్రతి ఏట నూతన ఒరవడికి శ్రీకారం చుడుతూ వివిధ కేటగిరిలలో అత్యున్నత ర్యాంకులు సాధిస్తుందని తెలిపారు. జరగబోయే జేఈఈ అడ్వాన్స్‌డ్ మరియు నీట్ పరీక్షల్లో కూడా తమ కళాశాల విద్యార్థులు జాతీయ స్థాయిలో ఉత్తమ ర్యాంకులు సాధిస్తారన్న ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఉత్తమ ర్యాంకులు మరియు పర్సంటైల్ సాధించిన విద్యార్థులను న్యూ విజన్ విద్యాసంస్థల చైర్మన్ శ్రీ సి.హెచ్.జి.కె. ప్రసాద్ , డైరక్టర్ సి. హెచ్. గోపిచంద్, అకడమిక్ డైరెక్టర్ సి. హెచ్. కార్తీక్ అభినంధించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ బ్రహ్మాచారి, శ్రీనివాసరావు మరియు అధ్యాపకబృందం పాల్గొని అభినందించారు.



ఆమె పాటై ప్రవహిస్తోంది

తొట్ల వెంకటలక్ష్మి... సాధారణ అంగన్‌వాడీ టీచర్. చిన్నతనం నుండి ఎన్నో కష్టాలు భరించింది. చిన్న వయసులోనే పెండ్లి... కష్టాలు... కడగండ్లు కలగలసిన బాల్యం ఆమెకు మిగిల్చింది కన్నీటి జీవితం. ఏడాది కొడుకును వదిలి ఉద్యోగ శిక్షణకు వెళ్ళింది. ఆ ఎడబాటు ఆమెను గాయకురాలిగా, గీత రచయితగా మార్చింది. పల్లెపాటలు, బతుకు పాటలు, బతుకమ్మ పాటలు ఆమె స్వరం నుండి అనర్గళంగా ధ్వనిస్తాయి. 'నా ధైర్యం, నా ధనం, నా సంతోషం, నా సంబరం నా అక్షరమే. విలువైన ఆలోచనలు కలవారు ఎప్పుడూ ఒంటరి వారు కాదు. అక్షరమే నా అంతరాత్మ' అంటూ తన పాటల ప్రస్థానాన్ని కొనసాగిస్తుంది. కన్నీటిని దిగమింగుతూ నిత్యం ఓ పాటై ప్రవహిస్తోన్న ఆమె పరిచయం మానవి పాఠకులకు ప్రత్యేకం...

మాది మహబూబాబాద్ జిల్లాలోని చిన్నగూడూరు గ్రామం. దళిత కుటుంబంలో పుట్టాను. మా అవ్వ తొట్ల వీరమ్మ, మా అయ్య తొట్ల చిన్నవెంకయ్య. మా అవ్వ నాట్లు కోతల గుత్త మేస్త్రీ. పది మందికి పని నేర్పుతూ తను కూలి పని చేస్తూ మమ్ముల బతికించింది. మా అయ్య చెప్పులు కుట్టేవాడు. మా అయ్యకు ఇద్దరు భార్యలు. మొదటి భార్యకు ఇద్దరు పిల్లలు. ఆమె చనిపోవడంతో మా అవ్వను పెండ్లి చేసుకున్నాడు. మా అవ్వకు మేము ముగ్గురం. మా అన్నయ్య, మా అక్క తర్వాత నేను చిన్నదాన్ని. మా అన్నయకు పెండ్లి అయ్యిన తర్వాత నేను పుట్టానంట. నేను ఐదో నెలల పాపగా ఉన్నప్పుడు మా అన్నయ్య చనిపోయాడు. ఆ బాధతో అవ్వ నాకు సరిగా పాలు ఇవ్వలేదు. చెట్టంత కొడుకు చనిపోవడంతో అవ్వ ఎప్పుడూ కుమిలిపోతుండేది. అప్పుడు మా అక్క బొడ్డు గురిగిలో కల్లు తీసుకొచ్చి రోజూ నాకు తాపిచ్చేదట. మా అక్క తెచ్చిన ఆ తాటికల్లే తల్లిపాలయ్యాయి నాకు.

కూలికిపోయి మమ్ముల్ని బతికించింది

అవ్వ పనికి వెళ్లి వచ్చే వరకు కల్లు మత్తులో ఆకలి తెలియక పడుకునేదాన్ని. మా అయ్యేమో మమ్మలందరినీ వదిలేసి తన మొదటి సంబంధం కొడుకు మా పెద్దన్నయ్య దగ్గర ఉండేవాడు. మా అవ్వ కూలి పనికి పోయి ఎంతో కష్టపడి మమ్ముల బతికించింది. మా అయ్య ద్వారా అవ్వకు వచ్చిన భూమిని తీసుకొని వ్యవసాయం చేసుకుంటూ మా అక్కను నన్ను పెంచింది. అక్కకు పెండ్లి చేసి ఇల్లరికం పెట్టుకుంది. నాకు ఐదేండ్లు వచ్చిన తర్వాత బడికి తోలింది. బడిలో 'మీ నాన్న ఏమి పని చేస్తారమ్మా' అని సారు అడిగాడు. 'మా అయ్య చెప్పులు కుడతాడు సారు' అని చెప్పా. వెంటనే ఆ సారు తన ప్యారగాన్ చెప్పులు ఇచ్చి పది పైసలు నా చేతిలో పెట్టి 'ఈ చెప్పు మీ అయ్యతో కుట్టించుకురా' అని పంపాడు. వెంటనే నేను మా ఇంటికి వెళ్లి మా అయ్య చేతికి ఈ పైసా ఇచ్చి 'సారు చెప్పులు కుట్టమన్నాడు అయ్యా' అని చెప్పాను. వెంటనే చెప్పు కుట్టి పంపించాడు. మా ఇంటికి బడికి చాలా దూరం ఉంటుంది. నడుస్తూ నడుస్తూ వెళ్లి సార్‌కి ఇచ్చాను.

కాలుకు గాయం అయ్యేది

రెండో తరగతిలో ఉన్నప్పుడు నన్ను గొడ్ల దగ్గరకు పంపించారు మా వాళ్ళు. గొడ్లను కాస్తూ వెళ్లేటప్పుడు కాళ్లకు చెప్పులు ఉండేటివి కావు. ముళ్ళు గుచ్చుకొని కాలుకు గాయం అయ్యేది. అట్లనే గొడ్లను కాసేదాన్ని. తర్వాత చలక కాడికి పంపించేవారు. ఆ చలక మూడు కిలోమీటర్ల దూరంలో ఉండేది. నడుస్తూ వెళ్లేదాన్ని. పజ్జొన్న సేలో పిట్టకాపుకు పోయేదాన్ని. టిఫిన్‌లో జొన్న గట్క వేసుకొని పోయేదాన్ని. పాల జొన్నలు, కంకులు కొట్టుకొని తినేదాన్ని. మా అక్క కంది కాయే లొట్టిలో ఉడకబెట్టి ఇచ్చేది. ఆకలితో అవి తినేవాళ్ళము. మా అక్క పిల్లల్ని ఎత్తుకునే దాన్ని. పని లేనప్పుడు మాత్రమే నన్ను బడికి పంపించేవారు. నేను బడికి వెళ్లేసరికి సార్లు నా పేరు తీసేవారు.

ఏడేండ్లపుడు నాగలి దున్నా

ఏడేండ్ల వయసులో పెసలు విత్తనాలు వేయటానికి మా అవ్వ నన్ను మా చలక పనికి పంపించేది. విత్తనం వేస్తూ వారు అన్నం తినే సమయంలో నేను నాగలి పట్టి అటూ ఇటూ దున్నే దాన్ని. అది మా బావ చూసి 'అలా కాదురా ఇలా దున్నాలని' అని నాగలి నేర్పించాడు. అప్పట్లో ఓ సేటు దగ్గర మా వాళ్ళు అప్పు తీసుకున్నారు. వడ్డీ కింద మూడు రోజులు నాగలి నాటు వేయడానికి రమ్మని ఆ సేటు చెప్పారట. ఆ సమయంలో మా బావకు జ్వరం వచ్చింది. అప్పుడు మూడు రోజులు ఆ సేటుకు నాగలి దున్నటానికి నన్ను పంపించారు. పది నాగండ్లలో చివరి నాగలి నాది. దాన్ని తిప్పలేక చాలా ఇబ్బంది పడేదాన్ని. సేటు నా నాగలి వంకే చూసేటోడు. సేటు కోపం చేస్తాడేమో అనే భయంతో గడగడలాడుతూ మూడు రోజులు నాగలి దున్నాను. ఇలా ఎన్నో ఇబ్బందు పడ్డాను. ఇప్పుడు నా బాల్యం తలచుకుంటే కన్నీళ్లు పెట్టిస్తుంది.

పెండ్లిలో నిద్రపోయా...

నాకు తొమ్మిదేండ్లు రానేవచ్చాయి. నేను మావయ్య ప్రేమ ఎక్కువ ఎరగను. 'పిల్లకు పెండ్లి వయసు వచ్చింది' అని మా మేనమామతో చెప్పింది అవ్వ. అప్పుడు నేను 4వ తరగతి చదువుతున్నాను. మా మామయ్య ఒక సంబంధం తెచ్చాడు. మా అవ్వ ఆ సంబంధానికి ఒప్పుకుంది. 'నీకు పెండ్లి చేస్తా అమ్మా' అని నాతో అన్నది. 'నాకు ఏమీ తెలవదు అవ్వ, నీ ఇష్టం' అన్నాను. నేను చదువుకుంటా అని మాత్రం చెప్పాను. అలా నాకు తెలియని వయసులోనే పెండ్లి చేశారు. పెండ్లిలో నిద్రపోయాను. ఏం జరిగిందో, ఎలా జరిగిందో తెలియని వయసు. బండిలో కూర్చో పెట్టుకొని నన్ను తీసుకెళ్లారు. మా అత్తగారింట్లో మామయ్య లేడు. నాకు ఒక మరిది. నాకు ఇంట్లో పని, వంట పని ఏమీ రాదు. వాకిలి ఊడవడం కూడా రాదు. అంతా మా అత్తగారే నేర్పించారు. పెండ్లయిన రెండేండ్లకు పెద్దమనిషినయ్యాను. నాట్లేసి, కోతలు కోసి, కలుపులు తీసి, ఎండకెండి, వానకు తడిచాను. బాల్యంలో బహు బాధలు పడ్డాను. తల్లి కోసం తల్లడిల్లేదాన్ని, ఇంకా రావట్లేదని. నా తల్లి కోసం ఓసారి బావిలో పడ్డాను. చనిపోతా అని తెలియదు నాకు. బావిలో పడితే మా అవ్వ వస్తది కదా అనే ఆలోచనలతోనే 9 ఖండాలలోతు ఉండే బాయిలో నీళ్ల చేది అందులో పడ్డాను.


దళిత మహిళనని..

అత్తగారింట్లో ఒడ్లు దంచుడు, కారం కొట్టుడు, జొన్నలు తొక్కుడు, ఘటక ఇసిరి పోయటం ఈ పనులన్నీ చేసి మళ్లీ అడవి పనికి పోయేదాన్ని. చేతులు వాసి గంటెతో బువ్వతినే దాన్ని. పుట్టింటికి పోయినపుడు తిరిగి మా అత్తగారింటికి రావాలంటే మా అవ్వతో ప్రమాణం చేయించుకునే దాన్ని. నువ్వు ఎనిమిది రోజులకు వస్తావా రావా అని. అవ్వ వచ్చే రోజు బువ్వ తినకుండా ఎదురుచూసే దాన్ని. బాయిలో పడ్డ నన్ను బయటికి తీశారు. బాయిలో నీరంతా రక్తమయ్యింది. అక్కడ ఒక ఆర్‌ఎంపీ డాక్టర్ ఉన్నారు. ఆయన కాడికి నన్ను తీసుకెళ్లారు. ఆయన వాకిట్లోనే నిలబెట్టాడు. వాళ్ల అరుగు మీద పడుకోబెట్టాడు. ఈమె దళిత మహిళ అని దూరంగా నిలబడి సూదేశాడు. తర్వాత మా అవ్వ హాస్పిటల్‌కి తీసుకెళ్ళింది.



నా పుస్తకం ఆవిష్కరించారు

ఇంకొక ముఖ్యమైన విషయం నేను చెప్పుకోవాలి. నా పాటలకు ఇంకా పదును పెట్టింది గాడిపెల్లి చక్రియ. ఈయన 'మరో పోరాటం' విలేఖరిగా చేసి చనిపోయారు. 'చెట్టుమీద, పుట్ట మీద, దేని మీద పడితే దానిమీద రాయండి అమ్మ' అంటూ నాకు సలహా ఇచ్చారు. ఇంకా నాకు ఎంతో ధైర్యాన్ని ఇచ్చి ముందు నడిపించేటి గాడిపెల్లి మధుసారు. వారు వరంగల్లులో సీనియర్ జర్నలిస్టు. దళిత కవయిత్రి అని నన్ను ఎంతో ప్రోత్సహించారు. దాశరథి కృష్ణమాచార్యులు, రంగాచార్యులుగారి పురిగడ్డ అయిన చిన్న గూడురు నాది. దాశరథి కృష్ణమాచార్యులుగారి జయంతి సందర్భంగా నాకు సన్మానం చేశారు. అక్కడే నేను రాసిన 55 పాటలను ఒక బుక్కుగా ముద్రణ చేసి ఆవిష్కరించారు. ఇంకా 75 పాటలతో ఇంకొక బుక్కు ముద్రణకు సిద్ధంగా ఉంది. అది కూడా మధు సారే ముద్రిస్తానని చెప్పారు.



దూర విద్య ద్వారా చదువు

డీలర్ షిప్ కోసం అని మా ఆయన ఏడో తరగతి పరీక్షలు రాయనిచ్చాడు. ఏసంగి నాట్లు వేస్తూ, కలుపులు తీస్తూ ఏడో తరగతి పాసయ్యాను. తర్వాత పదవ తరగతి పరీక్ష ఓపెన్‌లో పాస్ అయ్యాను. తర్వాత ఇంటర్, ఓపెన్ డిగ్రీ కూడా పాసయ్యాను. చివరకు డిగ్రీ పట్టా పొందాను. అంగన్‌వాడీ టీచర్‌గా విజయవాడలో మూడు నెలలు ట్రైనింగ్ కోసం వెళ్ళాను. అప్పుడు నాకు ఏడాది బాబు, పాలు తాగుతున్నాడు. బాబును వదిలి ట్రైనింగ్‌కి పోయాను. ట్రైనింగ్‌లో బాబు గుర్తొచ్చి బాగా ఏడ్చేదాన్ని. పాలు గడ్డగట్టి బాగా జ్వరం వచ్చింది. నా బాధ చూడలేక ఇన్చార్జ్ మేడమ్ మూడు రోజులు ఇంటికి పంపించారు. బాబును చూసుకొని మళ్లీ ట్రైనింగ్‌కు వచ్చాను.

కొడుకు కోసం మొదటి పాట

మా ట్రైనింగ్‌లో ఓ సాంస్కృతిక కార్యక్రమం ఏర్పాటు చేశారు. అందులో "జోల జోలమ్మ జోల... ఊరుకో అబ్బాయి... నా చిన్ని పాపాయి... ఊరిలో మీ అమ్మ ట్రైనింగ్‌కు పోయింది" అంటూ నా కొడుకు గురించి ఓ పాట రాసి పాడుకున్నాను. పాట రాయడం అదే మొదటి సారి. మేడం వాళ్ళు చాలా మెచ్చుకున్నారు. పాట పాడటం, రాయడం అంటే ఇలాగేనా అనేది నా మెదడులో బాగా నాటుకుపోయింది. ఆరోజు నుండే నా పాటకు విత్తనమేశాను. విజయవాడ ట్రైనింగ్‌లోనే నా పాటలు కూడా మొలకెత్తాయి. అప్పుడు ఆ మేడం మీదనే ఓ పాట రాశాను. చాలా మెచ్చుకున్నారు. అప్పటి నుండి సమాజ మలుపు కోసం పాటలు రాయటం, పాడటం మొదలుపెట్టాను. పాట ద్వారా అత్యాచారాలు, దురహంకారులను ప్రశ్నించడం మొదలుపెట్టాను. పాటలు రాయడం, పాడటం అంటే నాకెంతో ఇష్టంగా మారిపోయింది. ఇప్పుడు నాకు ప్రాణం పాటంటే.



❄❄

వడ్లు ఎత్తట్లేదు...!

(మొదటిపేజీ తరువాయి)

నీటిలో కొట్టుకుపోవడంతో అన్నదాతలు ఆందోళన చేస్తున్నారు.

మందకొడిగా కొనుగోళ్లు.. రవాణా

రాష్ట్రవ్యాప్తంగా 7,100 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఇప్పటికే మిల్లుల్లో భారీగా నిల్వలు ఉండటంతో మిల్లర్లు సకాలంలో దిగుమతికి సహకరించట్లేదు. ఉమ్మడి నల్లగొండ, ఖమ్మం, కరీంనగర్ జిల్లాలు ఇలా అన్నిచోట్లా ఇదే పరిస్థితి. ఓవైపు అదనపు కలెక్టర్లు ట్రేడర్లు, మిల్లర్లు, అధికారులతో సమావేశాలు నిర్వహిస్తున్నా ఎలాంటి పురోగతీ కనిపించడం లేదనే ఆరోపణలు ఉన్నాయి. ఖమ్మం జిల్లాలో 234 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇప్పటి వరకు 200 కేంద్రాలు ప్రారంభించారు. వీటిలో సుమారు 1100 మంది రైతుల నుంచి 15వేల మెట్రిక్ టన్నుల వరకు ధాన్యం కొనుగోలు చేశారు. పదివేల లోపు మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని మాత్రమే మిల్లులకు చేర్చారు. ఇంకా మూడు నుంచి ఐదువేలకు పైగా మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోళ్ల కోసం కేంద్రాల్లో నిల్వ ఉందని ప్రభుత్వ గణాంకాలు తెలుపుతున్నాయి. కానీ ఇంకా అధికమొత్తంలోనే నిల్వ ఉండే అవకాశం ఉంది. రవాణాకోసం ఐదువేలు, కొనుగోళ్ల కోసం మరో ఐదువేల మెట్రిక్ టన్నుల ధాన్యం నిల్వ ఉండటం.. కొనుగోళ్ల మందకొడిగా సాగుతుండటాన్ని సూచిస్తోంది.

ఒక్కో కొనుగోలు కేంద్రంలో ఐదువేలకు పైగా బస్తాలు

రాష్ట్రవ్యాప్తంగా ఒక్కో కొనుగోలు కేంద్రంలో ఐదువేలకు పైగా బస్తాలు కొనుగోళ్ల కోసం ఉన్నాయి. వరి అధికంగా పండించే ప్రాంతాల్లోనైతే పదివేలకు పైగా బస్తాలు నిల్వ ఉన్నాయి. కూసుమంచి మండలం పాలేరు ఐకేపీ కేంద్రంలోనైతే పదివేల బస్తాలు మూడురోజులుగా కొనుగోళ్లు లేకుండా ఉంటున్నాయి. ఈ కేంద్రాన్ని ఈనెల 16వ తేదీన స్థానిక ఎమ్మెల్యే కందాల ఉపేందర్‌రెడ్డి ప్రారంభించారు. 22వ తేదీ నుంచి కొనుగోళ్లు ప్రారంభించారు. ఇప్పటి వరకు రెండువేల బస్తాలను మాత్రమే కొన్నారు. కోతలు దాదాపు పూర్తవడంతో భారీ మొత్తంలో ధాన్యం కేంద్రానికి వస్తోంది. కానీ రవాణా లేకపోవడంతో కొనుగోళ్లు ముందుకు కదలట్లేదు. ఇప్పటికీ మూడు రోజులుగా ఈ కేంద్రం నుంచి ఒక్క గింజను కూడా రవాణా చేయలేదు.

మిల్లుల వద్ద నిరీక్షణ...'లారీల' నిరాకరణ

ధాన్యం లోడుతో వెళ్లిన లారీలు దిగుమతులు లేక రోజుల తరబడి మిల్లుల వద్ద నిరీక్షించాల్సి వస్తుంటంతో యజమానులు వడ్లకు వాహనాన్ని పెట్టేందుకు నిరాకరిస్తున్నారు. ఓవైపు రైతులు కొనుగోలు కేంద్రాల నిర్వాహకులపై ఒత్తిడి తెస్తున్నారు. వారు పై అధికారులకు ఈ విషయాన్ని చేరవేసినా.. వారు మిల్లర్లతో మాట్లాడుతున్నా ఫలితం ఉండటం లేదు. ప్రజాప్రతినిధులకు మొరపెట్టుకున్నా ఉపయోగం లేకుండా పోతోందని రైతాంగం వాపోతోంది. ఈ విషయమై పలుచోట్ల రైతులు ఆందోళనలు నిర్వహిస్తున్నారు. వీరికి ఆయా పార్టీలు మద్దతు తెలుపుతున్నాయి. 15 రోజుల్లో పాలేరు కేంద్రం నుంచి నాలుగు లోడ్‌లు ఎత్తారు. ఐదురోజులుగా లారీలు తిరిగి రావట్లేదని రైతులంటున్నారు. ఈ కేంద్రం నుంచి కూసుమంచి, నర్సింహులగూడెం మిల్లులకు లారీలు వెళ్లాయి. దిగుమతి లేకపోవడంతో ఖమ్మం తరలిస్తున్నా పరిస్థితిలో ఎలాంటి మార్పు లేకపోవడం గమన్హాం.

తూకం వేసినా అక్కడే..

బీరెల్లి సుధాకర్, మల్లాయిగూడెం, కూసుమంచి

మొత్తం 12 ఎకరాల వరి సాగు చేశా. కోతలు కోసి నెలరోజులైంది. పాలేరు ధాన్యం కొనుగోలు కేంద్రంలో ఐదురోజుల కిందట వడ్లు కాంటా పెట్టారు. లారీలు రావట్లేదని.. వాటిని రవాణా చేయట్లేదు. ధాన్యం మిల్లుకు చేరే వరకు రైతుదే బాధ్యతనే నిబంధన ఉండటంతో ఇక్కడే ఉండాల్సి వస్తోంది. ఎప్పుడు అకాల వర్షం వస్తదో.. యాడ ఆగమైతదోనని ఆందోళనగా ఉంది. అమ్మినంక కూడా ఆవేదన తప్పేటట్టు లేదు. రవాణా సాగట్లేదని ఎమ్మెల్యేకు ఫోన్ చేశా. ఆయన నేను మాట్లాడతా అన్నారు. ఏమైందోగానీ ఐదు రోజుల నుంచి నా వడ్లు మాత్రం కొనుగోలు కేంద్రంలోనే ఉన్నాయి. ఒకటి గాదు.. రెండుగాదు 350 బస్తాలు కేంద్రంలో ఉన్నాయి. అకాలవర్షం వస్తే నేను, నా భార్య ఏమి చేయగలుగుతాం. ప్రభుత్వ పెద్దలు ఆలోచించాలి.

రైతులను ఇబ్బంది పెట్టొద్దు

బొంతు రాంబాబు, తెలంగాణ రైతు సంఘం ఖమ్మం జిల్లా కార్యదర్శి

రైతులను ఇబ్బంది పెట్టకుండా ఎప్పటి ధాన్యం అప్పుడు రవాణా చేయాలి. కొనుగోళ్లు వెనువెంటనే చేస్తుండాలి. ఓవైపు అకాల వర్షాలు వెంటాడుతున్నాయి. ఆరుగాలం కష్టం ఎక్కడ వర్షార్పణం అవుతుందేమోనన్న ఆందోళన రైతుల్లో ఉంటుంది. కాబట్టి కొనుగోళ్లు, రవాణా, దిగుమతి ఇవన్నీ సకాలంలో జరగాలని తెలంగాణ రైతుసంఘం తరపున డిమాండ్ చేస్తున్నాం. అధికారులు, ప్రజాప్రతినిధులు ఈ విషయంలో చొరవ తీసుకోవాలి.

లారీల నుంచి వెంటనే దిగుమతి చేసుకోవాలి

ఎన్.మధుసూదన్, అదనపు కలెక్టర్, ఖమ్మం

లారీల నుంచి వెంటనే ధాన్యం దిగుమతి చేసుకోవాలని ఇప్పటికే ఆదేశాలిచ్చాం. రవాణా పరంగా జాప్యం తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నాం. కొనుగోళ్లలో జాప్యం లేకుండా చర్యలు చేపడుతున్నాం.

రజకుల సమస్యల పరిష్కారానికి చర్యలు

(మొదటిపేజీ తరువాయి)

పైళ్ల ఆశయ్య అధ్యక్షతన జరిగిన "రజకుల రక్షణ" సభలో మంత్రి మాట్లాడారు. జనగామ జిల్లాలో దోబీఘాట్ నిర్మాణానికి సీఎం కేసీఆర్ రూ.2 వందల కోట్ల 70 లక్షలు కేటాయించారన్నారు. అందుకు భూమిని సేకరించాల్సి ఉందని చెప్పారు. అలాగే, పాలకుర్తి నియోజకవర్గం కేంద్రంలో కోటి రూపాయలతో ఎకరం స్థలంలో చాకలి ఐలమ్మ పేరిట ఫంక్షన్ హాల్ నిర్మిస్తామన్నారు. ఇండ్లులేని రజకులందరికీ డబుల్ బెడ్ రూమ్స్ ఇచ్చేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు.రజకుల సమస్యలపై సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకెళ్తానన్నారు.

ఐలమ్మ స్ఫూర్తితో హక్కుల సాధన.. : ఎమ్మెల్సీ అలుగుబెల్లి

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వీరవనిత చాకలి ఐలమ్మ స్ఫూర్తితో హక్కులను సాధించుకుందామని ఎమ్మెల్సీ అలుగుబల్లి నర్సిరెడ్డి పిలుపునిచ్చారు. రజకుల సమస్యల పరిష్కారం కోసం ఐక్యం కావాల్సిన అవసరం ఉందన్నారు.కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఆనాటి దొరల, పెత్తం దారీ,పెట్టుబడి దారీ విధానాలు అమలు చేసేందుకు కుట్ర చేస్తోందన్నారు. అందుకోసం బీజేపీ ప్రభుత్వం దుర్మార్గంగా వ్యవహరిస్తుంద న్నారు.ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి మాట్లాడుతూ.. రజక సంఘం మహాసభలో ప్రవేశపెట్టిన సమస్యలతో కూడిన తీర్మానాలు సరియైనవేనన్నారు. వీటిని ప్రభుత్వం పరిష్కరించేందుకు కృషి చేస్తుందన్నారు.

జనగామలో మహాప్రదర్శన

సభకు ముందు జనగామలో స్థానిక క్రిస్టియన్ గ్రౌండ్ నుంచి వైష్ణవి గార్డెన్ వరకు రజకులు పెద్దఎత్తున ప్రదర్శనగా వచ్చారు. ఈ ర్యాలీ డప్పుల నృత్యాలు, ఆటపాటలతో ముందుకు సాగారు. ఈ మహాసభలో స్టేషన్‌ఘనపూర్ ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య, ఎమ్మెల్సీలు కడియం శ్రీహరి, పోచారం శ్రీనివాస్ రెడ్డి, సారయ్య, జనగామ జడ్పీ చైర్మెన్ పాకాల సంపత్ రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ పోకల జమున, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు మోకు కనుక రెడ్డి, రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు నరేష్, నాయకులు వెంకటేశ్వర్లు, అంజయ్య, ప్రజా సంఘాల నాయకులు రాపర్తి రాజు, విజయ్, ధర్మబిక్షం తదితరులు పాల్గొన్నారు.

రెజ్లర్ల ఆందోళన కరెంట్ కట్...వాటర్ కట్..

(మొదటిపేజీ తరువాయి)

రెజ్లర్ల ఆందోళనకు మరింత మద్దతు, సంఘీభావం వెల్లువెత్తుతున్నది. రాజకీయ నేతలతోపాటు క్రీడాకారులు, సినీ ప్రముఖులు, మహిళా సంఘాల నాయకులు ఆందోళనకు మద్దతు, సంఘీభావం తెలుపుతున్నారు.

ఆందోళన ఆపేయాలని తమపై ఒత్తిడి : బజరంగ్ పూనియా

బజరంగ్ పూనియా మాట్లాడుతూ 'మాకు ఆహారం అందకుండా.. నీటి సరఫరా లేకుండా చేస్తున్నారు. పవర్ కట్ చేశారు. బారికేడ్లు ఏర్పాటు చేశారు. బ్రిజ్‌భూషణ్‌పై ఎఫ్ఐఆర్ నమోదుకాగానే మా నిరసన ఆపివేయాలని మాపై ఒత్తిడి తెచ్చారు. మీరు నిరసన చేయాలనుకుంటే రోడ్లపై చేసుకోండని చెప్పారు. ఇంతకుముందు మాపై ఇలాంటి ఒత్తిడి లేదు. బ్రిజ్‌భూషణ్‌పై కేసు నమోదు చేయాలని సుప్రీంకోర్టు నుంచి నోటీసులు అందిన తర్వాతే ఇలా జరిగింది. నిరసన వేదిక వద్దకు ఆహారం తీసుకువచ్చే వారిని కొట్టి, పారిపోయేలా చేస్తున్నారు. మీరు ఏమైనా చేసుకోండి.. లోపలికి ఆహారం, నీరు అనుమతించమని ఏసిపి మాతో అన్నారు. పోలీసులు మమ్మల్ని ఎంతగా హింసించినా.. మాకు న్యాయం జరిగేవరకు మేం పోరాటం సాగిస్తాం' అని పేర్కొన్నారు.

కేంద్రం తీరు ఆమోదయోగ్యం కాదు: సీతారాం ఏచూరి

రెజ్లర్ల ఆందోళనపై ప్రభుత్వ దుశ్చర్యలను సీపీఐ(ఎం) ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి ఖండించారు. రెజ్లర్లు దేశానికి గొప్ప గౌరవ ప్రతిష్టలు తెచ్చిపెట్టారని, దాన్ని కొనసాగిస్తున్నారని తెలిపారు. వారంతా ప్రపంచ స్థాయి క్రీడాకారులని, వారి పట్ల ప్రభుత్వం వ్యవహరిస్తోన్న తీరు ఆమోదయోగ్యం కాదని అన్నారు. బ్రిజ్‌భూషణ్‌పై చర్యలు తీసుకోవడానికి ఎందుకు ఆలస్యం చేస్తున్నారని, ఎఫ్ఐఆర్ నమోదు చేయడానికి కూడా ఆలస్యం చేశారని తెలిపారు. క్రీడాకారులకు న్యాయం జరగాలని స్పష్టం చేశారు. ఐద్వా జాతీయ అధ్యక్షురాలు, సిపిఎం కేంద్ర కమిటీ సభ్యురాలు శ్రీమతి టీచర్ జంతర్ మంతర్ వద్ద రెజ్లర్లకు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తమ పార్టీ కేంద్ర కమిటీ ఈ ఆందోళనకు సంపూర్ణ మద్దతు తెలుపుతూ తీర్మానం ఆమోదించిందని అన్నారు.

ప్రమాదంలో దేశం

(మొదటిపేజీ తరువాయి)

సెంట్రల్ యూనివర్సిటీ ప్రొఫెసర్ రామ్ దాస్ మాట్లాడుతూ రాజ్యాంగాన్ని మన కోసం మనం రాసుకున్నామని గుర్తుచేశారు. కార్యక్రమంలో ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మీ, గౌడ సంఘాల జేఏసీ చైర్మెన్ బాల్ రాజ్ గౌడ్, ప్రముఖ అంబేద్కరిస్టు జే.బీ.రాజు, సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్, ఆవాజ్ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ అబ్బాస్, కేవీపీఎస్ రాష్ట్ర అధ్యక్షులు జాన్ వెస్లీ తదితరులు ప్రసంగించారు.

తెలంగాణ అభివృద్ధి గజినీలకు అర్థం కావట్లే..

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

'తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి పక్క రాష్ట్రంలో ఉన్న రజనీకాంత్‌కు అర్థమైంది. ఇక్కడే ఉన్న గజినీలకు మాత్రం అర్థం కావడం లేదు' అని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు అన్నారు. శనివారం ఆయన సంగారెడ్డి జిల్లాలోని కంది, సదాశివపేట, న్యాల్‌కల్ మండలాల్లో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.. హైదరాబాద్ ఎంతో మారిపోయిందని, న్యూయార్క్‌లా కనిపిస్తుందని సూపర్ స్టార్ రజనీకాంత్ పేర్కొనడం విశేషమన్నారు. సీఎం కేసీఆర్ 9 ఏండ్ల పాలనలో హైదరాబాద్ నగరంతో పాటు రాష్ట్రంలో ఎంతో అభివృద్ధి కనిపిస్తుందని రజనీ అన్నారని గుర్తు చేశారు. కానీ, ఇక్కడున్న ప్రతిపక్షాలకు కనిపించడం లేదన్నారు. కాళేశ్వరం కట్టి కోటి ఎకరాలకు సాగునీరు ఇస్తున్నందుకు గద్దె దించుతారా అని నిలదీశారు. ప్రభుత్వ ఉద్యోగమే కాకుండా టీ హబ్, టీఎస్ఐ పాస్‌లతో 15 లక్షల ప్రయివేటు కొలువులు ఇస్తున్నది నిజం కాదా అని అన్నారు. రెండు లక్షల ఉద్యోగాలు తాము భర్తీ చేస్తుంటే నిరుద్యోగులను రెచ్చగొట్టి రాజకీయం చేస్తున్నారని విమర్శించారు. దొంగే దొంగ అన్నట్టుగా కాంగ్రెస్ వాళ్లు దొంగ దీక్షలు చేస్తున్నారన్నారు. 12వ శతాబ్దంలోని కుల రహిత సమాజం కోసం బసవేశ్వరుడు పోరాడారని గుర్తు చేశారు. కుల మతాలు ఏవైనా భిన్నత్వంలో ఏకత్వం కలిగి ఉన్న దేశం మనదని, అందరూ కలిసి ఉండాలనే బసవేశ్వరుడి సూక్తులను ఆచరణలో పాటించాలని అన్నారు. ఓబీసీ రిజర్వేషన్ల కోసం లింగాయతులు ఎన్నో ఏండ్లుగా పోరాటం చేస్తున్నారన్నారు. తెలంగాణ ప్రభుత్వం లింగాయత్ సమాజాన్ని ఓబీసీలో చేర్చాలని తీర్మానం చేసి కేంద్రానికి పంపిందని చెప్పారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి లింగాయతులను ఓబీసీలో కలిపేందుకు కృషి చేయాలని, దమ్ముంటే కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించాలని డిమాండ్ చేశారు. లింగాయత్‌ల గౌరవాన్ని ఆకాశమంత ఎత్తుకు తీసుకెళ్లింది సీఎం కేసీఆర్ మాత్రమే అన్నారు. ఆత్మగౌరవ భవనాల కోసం కోకాపేటలో రూ.30 కోట్ల విలువ చేసే స్థలం కేటాయించడమే కాకుండా భవన నిర్మాణం కోసం రూ.పది కోట్లు కేటాయించినట్టు తెలిపారు.

నాల్కల్ మండలంలో కుంభమేళా జాతరకు అన్ని ఏర్పాట్లు చేయాలని మంత్రి అధికారులకు సూచించారు. కర్నాటక, మహారాష్ట్ర, తెలంగాణ నుంచి వచ్చే సందర్శకులకు ఎలాంటి ఇబ్బందులూ కలవకుండా సదుపాయాలు కల్పించాలని ఆదేశించారు. కంది మండలంలోని వీరశైవ లింగాయత్ భవన్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో ఎంపీ బీబీ పాటిల్ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్, మాణిక్యరావు, చేనేత అభివద్ధి సంస్థ చైర్మెన్ చింత ప్రభాకర్, టీఎస్ ఎంఐడిసి చైర్మెన్, డిసిఎంఎస్ చైర్మెన్ శివకుమార్ పాల్గొన్నారు.

వెల్ఫేర్ బోర్డు ఏర్పాటుచేయాలి

నవతెలంగాణ-అంబర్‌పేట

తెలంగాణ ఆల్ హమాలి వర్కర్స్ ఫెడరేషన్(సీఐటీయూ) రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు శనివారం చలో లేబర్ కమిషన్ కార్యాలయం వద్ద ధర్నా జరిగింది. దీనికి రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల నుంచి వివిధ రంగాల హమాలీలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి జే వెంకటేష్ మాట్లాడుతూ హమాలీలు వ్యవసాయ మార్కెట్, కూరగాయలు, పండ్ల మార్కెట్, ఎఫ్ సి ఐ, సిమెంట్ గోడౌన్‌లో సివిల్ సప్లై, జీసిసి, బేవరేజ్, బజారు ముఠా, ఐకెపి, హమాలీలు, గ్రామీణ హమాలీ లు, రైస్ మిల్, ఆయిల్ మిల్ రైల్వే ఆర్టీసీ లో పనిచేసే హమాలీలందరి సంక్షేమం కోసం వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేసి సంక్షేమ పథకాలు అమలు చేయాలన్నారు. హమాలీల సంక్షేమం కోసం నూతన సెక్రటేరియట్ ప్రారంభోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి తొలి సంతకం చేసి పేద హమాలీలందరిని ఆదుకోవాలని కోరారు. పీఎఫ్ ఈఎస్ఐ. బోనస్ ప్రమాద బీమా ఆరోగ్య భీమా వంటి సౌకర్యాలను కల్పించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందన్నారు.. 55 సంవత్సరాల వయసు పైబడిన హమాలీలందరికీ కనీసం 6000 రూపాయల పెన్షన్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. హమాలీ ఫెడరేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి మాట్లాడుతూ హమాలీ శ్రమతో ప్రభుత్వానికి ప్రభుత్వ ప్రయివేటు మార్కెట్లు ఎప్సీఐ, సివిల్ సప్లై యావరేజ్ కోల్డ్ స్టోరేజ్ ల నుండి కోట్ల రూపాయల ఆదాయం వస్తున్నా హమాలీల సంక్షేమానికి నిధులు కేటాయించకపోవటం అన్యాయం అన్నారు.

హాల్ హమాలి ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వంగూరు రాములు మాట్లాడుతూ 50 కిలోలకు మించిన బరువులను నిషేధించాలని ఐఎల్ఓ తీర్మానం ఉన్నప్పటికీ అనేక మార్కెట్లలో కూరగాయలు పండ్లు, అపరాలు 90,100 కేజీల బరువులు మోయించటం వలన అనేక అనారోగ్యాలకు గురవుతున్నారని అన్నారు. హమాలీలను నాలుగో తరగతి ఉద్యోగులుగా గుర్తించాలన్నారు.

జాయింట్ కమిషనర్‌కు వినతిపత్రం

మూడు గంటల పాటు హమాలీలు పెద్ద ఎత్తున ధర్నా చేసి అనంతరం జాయింట్ కమిషనర్ గంగాధర్‌కు సమస్యలతో కూడిన వినతి పత్రం అందజేశారు. గంగాధర్ హమాలీల వద్దకు వచ్చి వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు కోసం ప్రభుత్వానికి నివేదిక పంపుతామని హామీ ఇచ్చారు.

ఇది తెలంగాణకు గర్వకారణం

(మొదటిపేజీ తరువాయి)

ఆహ్లాదభరిత వాతావరణంలో ఉద్యోగులు పనిచేసేలా నిర్మితమైన సచివాలయం, ప్రభుత్వ యంత్రాంగం పనితీరును గొప్పగా ప్రభావితం చేస్తూ గుణాత్మక మార్పుకు బాటలు వేయనున్నదని చెప్పారు. మార్పుకను గుణంగా ఎప్పటికప్పుడు తమను తాము తీర్చిదిద్దుకుంటూ, ప్రజల అవసరాలకు అనుగుణంగా ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుంటూ, వాటిని సాకారం చేసేందుకు సుపరిపాలన సాగేలా సెక్రటేరియట్ నిర్మాణం జరిగిందని సీఎం వివరించారు. ఒక రాష్ట్ర సచివాలయానికి డా. బీఆర్. అంబేద్కర్ పేరును పెట్టడం దేశంలోనే మొదటిసారి అని సీఎం తెలిపారు. అంబేద్కర్ మహాశయుని పేరు పెట్టుకోవడం వెనక సామాజిక ఆర్థిక రాజకీయ సాంస్కృతిక రంగాల్లో ఎస్సీ,ఎస్టీ,బీసీ మైనారిటీ మహిళా, పేద వర్గాలకు సమాన హక్కులు దక్కాలనే సమున్నత లక్ష్యమున్నదని సీఎం అభిప్రాయపడ్డారు. ఎదురుగా తెలంగాణ అమరుల స్మారక జ్యోతి, పక్కనే ఆకాశమంత ఎత్తున అంబేద్కర్ మహాశయుడు రేపటికి దిక్సూచిగా నిలిచి నిరంతరం ఒక స్ఫూర్తిని రగిలిస్తుండగా, తెలంగాణ పాలనా సౌధం నుంచి జాతి మెచ్చే సుపరిపాలన రాష్ట్ర ప్రజలకు అందాలనే లక్ష్యంతో, తాత్విక, సైద్ధాంతిక అవగాహనతోనే అంబేద్కర్ మహాశయుని పేరును తెలంగాణ సచివాలయానికి పెట్టడం జరిగిందని సీఎం అన్నారు. దేశంలో అత్యంత చిన్న వయసున్న రాష్ట్రంగా, ఇతర రాష్ట్రాలతో పోల్చితే, తెలంగాణ సకల జనుల సంక్షేమ పాలనను దేశానికి ఆదర్శంగా అందిస్తున్నదని సీఎం చెప్పారు. అనతికాలంలోనే తెలంగాణ పాలన ఒక మోడల్‌గా నిలిచిందనీ, ఇది దేశవ్యాప్తంగా విస్తరించేలా తెలంగాణ పాలన నూతన సచివాలయం నుంచి ద్విగుణీకతమ వుతుందని సీఎం కేసీఆర్ స్పష్టం చేశారు. తెలంగాణ ప్రభ దేదీప్యమానమయ్యేలా, దార్శనికతతో సాధించిన ప్రగతి వెలుగుల దారుల్లో, ప్రస్థానం అద్భుతంగా కొనసాగుతుందని సీఎం కేసీఆర్ తన ప్రగాఢ విశ్వాసా న్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సెక్రటేరియట్‌ను అత్యంత గొప్పగా తీర్చిదిద్దడంలో అమోఘమైన పాత్ర పోషించిన, రాళ్లెత్తిన కూలీలను, మేస్త్రీలను, నిర్మాణంలో కష్టించి పనిచేసిన అన్ని వత్తుల నిపుణులను, అపురూపంగా మోడల్ అందించిన ఆర్కిటెక్టులను, విరామమెరుగక రేయింబవళ్లు పనిచేసిన కాంట్రాక్టు ఏజెన్సీలను, వారి ఇంజినీర్లను, ఆర్ అండ్ బి శాఖ మంత్రిని, ఉన్నతాధికారులను, ఇంజినీర్లను, సిబ్బందిని, నిర్మాణంలో పాల్గొన్న ప్రభుత్వ యంత్రాంగాన్ని ప్రతి ఒక్కరినీ పేరు పేరునా సీఎం కేసీఆర్ అభినందించారు. ఈమేరకు శనివారం సీఎంవో ఒక ప్రకటన విడుదల చేసింది.





ధాన్యం కొనుగోళ్లపై రైతుల ధర్నాలు

లారీలు లేక తూకం ఆపేస్తున్న నిర్వాహకులు

- తరుగు పేర క్వింటాల్‌కు 15 కిలోల కోతపై ఆగ్రహం

నవతెలంగాణ-నాంపల్లి/ బెజ్జంకి

అకాల వర్షాలు.. కేంద్రాల్లో టార్పాలిన్లు అందుబాటులో లేవు.. వాతావరణంలో మార్పులతో వర్షం ఎప్పుడు వస్తుందోనన్న ఆందోళనతో రైతులు ఉంటే.. తూకాలు వేయకుండా నిర్వాహకులు ఇబ్బందులకు గురిచేస్తున్నారు. దీంతో కడుపు మండిన అన్నదాతలు రోడ్డెక్కారు. లారీలు లేవంటూ తూకం ఆపేయడం.. తరుగు పేర భారీగా కోత విధిస్తుండటాన్ని నిరసిస్తూ నల్లగొండ, సిద్దిపేట జిల్లాల్లో శనివారం ధర్నా రేశారు.

నల్లగొండ జిల్లా నాంపల్లి మండల కేంద్రంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రంలో తూకం ఆపేయడంపై మార్కెట్‌యార్డు ఎదుట నాంపల్లి-హైదరాబాద్ ప్రధానరోడ్డుపై రైతులు ధర్నా చేశారు. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ.. నాలుగైదు రోజులుగా తూకం వేసిన ధాన్యాన్ని తరలించేందుకు లారీలు రాకపోవడంతో గురువారం నుంచి కాంటాలు ఆపేశారని ఆవేదన వ్యక్తం చేశారు.

లారీలు లేవని ధాన్యం కొనుగోళ్లు జరపకపోవడం అన్యాయమన్నారు. లారీలు పంపించాలని పీఏసీఎస్ చైర్మెన్ గట్టుపల్లి నర్సిరెడ్డి నాలుగైదు రోజులుగా జిల్లా అధికారులతో మాట్లాడుతున్నప్పటికీ ఫలితం లేకపోవడంతో ఆయన కూడా రైతులకు మద్దతుగా రోడ్డుపై బైటాయించి ధర్నాలో పాల్గొన్నారు. విషయం తెలుసుకున్న నాంపల్లి సబ్ ఇన్‌స్పెక్టర్ రావుల నాగరాజు తన సిబ్బందితో ధర్నా ప్రదేశానికి చేరుకొని జిల్లా అధికారులతో మాట్లాడారు. శనివారం మధ్యాహ్నం వరకు లారీలు పంపిస్తామని అధికారులు హామీ ఇవ్వడంతో ధర్నా విరమించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పూలవెంకటయ్య, పీఏసీఎస్ డైరెక్టర్లు వెంకటరెడ్డి, సతీష్, బిరుదోజు యాదమ్మ, గాదేపాక రాజు, పూల యాదగిరి, రైతులు పాల్గొన్నారు.

రైస్ మిల్ యాజమాన్యం తీరుపై ఆగ్రహం

రైస్‌మిల్లు యాజమాన్యంపై చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తూ సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలం దేవక్కపల్లి గ్రామ రైతులు రాజీవ్ రహదారిపై ధర్నా చేపట్టారు. సుమారు గంటపాటు రహదారిపై భారీగా వాహనాలు నిలిచాయి. దేవక్కపల్లిలోని ఐకేపీ వరి ధాన్యం కొనుగోలు కేంద్రానికి కేటాయించిన తోటపల్లి శివారులోని శ్రీలక్ష్మి రైస్ మిల్ యాజమాన్యం తూకం పేరుతో నిలువు దోపిడీ చేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. క్వింటాల్‌కు తరుగు పేరున 15 కిలోల కోత విధించడానికి అంగీకరిస్తేనే ధాన్యం సేకరిస్తామని లేదంటే వెనక్కి పంపిస్తున్నారని రైతులు అన్నారు. రైతులకు అన్యాయం చేస్తున్న రైస్‌మిల్ యాజమాన్యంపై సంబంధిత అధికారులు చట్టపరమైన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. విషయం తెలుసుకున్న తహసీల్దార్ విజయ ప్రకాశ్‌రావు, ఎస్‌ఐ ప్రవీణ్‌రాజ్ ఘటనాస్థలానికి చేరుకుని సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. బీజేపీ కిసాన్ మోర్చా కార్యదర్శి కరివేద మహిపాల్ రెడ్డి, రైతు బంధు సమితి మండల కన్వీనర్ ఒంటేల సంపత్ రెడ్డి, రావుల రామక్రిష్ణ రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రంలో వరదలో ధ్యానం

- ఆగమ్యగోచరంగా రైతుల పరిస్థితి





నవతెలంగాణ-లింగాలఘనపురం

జనగామ జిల్లా లింగాలగనపురం మండ లంలో భారీ వర్షంతో ధాన్యం పూర్తిగా నీటి పాలైంది. కొనుగోలు కేంద్రాలకు తెచ్చిన ధాన్యం శని వారం ఉదయం కురిసిన భారీ వర్షంతో కొట్టుకుపోయింది. ధాన్యం రాశులు నీటమునిగాయి. చేతికొచ్చిన పంట ఆగమైందని రైతులు శ్రీనివాస్ రెడ్డి, బొయిని సాయిలు, దేవనూరి భాస్కర్, బోయిన మైసయ్య ఆవేదన వ్యక్తం చేశారు.

ప్రభుత్వం ఆదుకోవాలిఫ రైతు బుట్రెడ్డి శ్రీనివాస్ రెడ్డి

ఆరుగాలం కష్టపడి పండించిన పంటను అమ్ముకునేందుకు కోనుగోలు కేంద్రానికి తీసు కొస్తే.. వర్షానికి నీటి పాలైంది. ప్రభుత్వమే మమ్మల్ని ఆదుకోవాలి. లేకపోతే తమ పరిస్థితి ఆగమ్యగోచరం.

తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే తీసుకోవాలి :రైతు బొయిని సాయిలు

కోనుగోలు కేంద్రంలో తడిసిన వరి ధాన్యాన్ని ప్రభుత్వం వెంటనే కోనుగోలు చేయాలి. అప్పులు తెచ్చి పెట్టుబడులు పెట్టి సాగు చేసిన పంటలు చేతికి వచ్చాక వరుణుడు కన్నెర్ర చేసిండ్రు. ఎకరాకు యాభై వేల నష్టపరిహారం చెల్లించాలి.

తమను రెగ్యులరైజ్ చేయండి

- జూనియర్ పంచాయతీ కార్యదర్శుల దీక్షలు



నవతెలంగాణ- విలేకరులు

జూనియర్ పంచాయతీల కార్యదర్శుల సమ్మె కొనసాగుతోంది. తమను వెంటనే రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు. శనివారం పలు జిల్లాల్లో ఎంపీడీఓ కార్యాలయాల ఎదుట వారి దీక్షలకు ప్రజాసంఘాల నేతలు పలువురు సంఘీభావం తెలిపారు.

ఉమ్మడి రంగారెడ్డి జిల్లా కడ్తాల్‌లో ఎంపీ రాములు, ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డికి పంచాయతీ కార్యదర్శులు వినతిపత్రం అందజేశారు. వీరి దీక్షలకు సీఐటీయూ రాష్ట్ర నాయకులు కిల్లె గోపాల్, కేవీపీఎస్ నాగర్ కర్నూల్ జిల్లా కార్యదర్శి పరుశురాములు, బి.ఆంజనేయులు, తదితరులు మద్దతు ప్రకటించారు. ఆమనగల్‌లో చేపట్టిన దీక్షలకు టీపీసీసీ ఉపాధ్యక్షులు డాక్టర్ మల్లు రవి, కాంగ్రెస్ నాయుకులు మద్దతు తెలిపారు.

ఖమ్మం జిల్లాలో ముదిగొండలో జూనియర్ పంచాయతీ కార్యదర్శుల దీక్ష శిబిరాన్ని సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ సందర్శించి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సమస్యలు పరిష్కరించే వరకూ అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పొన్నం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. వేంసూరులో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు మల్లూరు చంద్రశేఖర్ సంఘీభావం తెలిపారు. తల్లాడలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి అయినాల రామలింగేశ్వరరావు సంఘీభావం తెలి పారు. బోనకల్‌లో ఎంపీపీ కంకణాల సౌభాగ్యం, ఏన్కూర్‌లో కాంగ్రెస్ నాయకులు సంఘీభావం తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గం పాడులో కాంగ్రెస్ నాయకులు బట్టావిజయ్ గాంధీ సంఘీభావం తెలిపారు.

ధాన్యం కొనుగోలు చేసి

రైతాంగాన్ని ఆదుకోవాలి

మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి



నవతెలంగాణ-మిర్యాలగూడ

ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం నల్లగొండ జిల్లా మిర్యాలగూడ మండలంలోని అవంతిపురం మార్కెట్ యార్డ్‌లో పీఏసీఎస్ కొనుగోలు కేంద్రాన్ని ఆయన సందర్శించి ధాన్యాన్ని పరిశీలించారు. రైతులు పడుతున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా మండలంలో పలు ఐకేపీ కేంద్రాలను సందర్శించారు. ఈ సందర్భంగా జూలకంటి మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఐకేపీ సెంటర్లలో ధాన్యం కొనుగోళ్లు కాక రైతాంగం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. వెంటనే రైతుల సమస్యలను పరిష్కరించాలని, ఐకేపీ సెంటర్లలో నిల్వ ఉన్న ధాన్యాన్ని కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. నెల రోజుల నుంచి కేంద్రంలో ధాన్యం వద్ద కాపలా కాస్తున్నారని, వాతావరణంలో మార్పుల వల్ల ఎప్పుడు వర్షం వస్తుందోనని ఆందోలన చెందుతున్నారని చెప్పారు. నియోజకవర్గంలో ఎంత పంట వేశారు? ఎంత పంట ఐకేపీ కేంద్రాలకు వస్తుందని ముందస్తు ప్రణాళిక ప్రభుత్వానికి, అధికార యంత్రాంగానికి లేకపోవడం సిగ్గుచేట న్నారు. కొన్ని ఐకేపీ సెంటర్లలో ధాన్యం లోడ్ ఎత్తాలంటే రైతుల నుంచి అదనంగా డబ్బులు అడుగుతున్నారన్న ఆరోపణలు ఉన్నాయన్నారు. అధికారులు సమస్యను పరిష్కరించాలన్నారు. ఐకేపీ కేంద్రాలకు వచ్చిన ధాన్యంపై కప్పడానికి టార్పాలిన్ కవర్లు కూడా ఇవ్వలేని దుస్థితి ఉందన్నారు. ఇప్పటికైనా యుద్ధ ప్రతిపాదికన ధాన్యాన్ని ఖరీదు చేయకపోతే సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఆందోళన చేపడ్తామని హెచ్చరించారు. ఈ పర్యటనలో సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, జిల్లా కమిటీ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి రవినాయక్, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు పిల్లుట్ల సైదులు ఉన్నారు.

ఓఆర్ఆర్ లీజు అతిపెద్ద స్కామ్

- రూ.1000 కోట్లు చేతులు మారాయి
- రూ. 30వేల కోట్లు వచ్చేదాన్ని కేవలం రూ.7380 కోట్లకే కట్టబెట్టారు
- అన్ని విచారణ సంస్థలకు ఫిర్యాదు చేస్తాం : టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

రాష్ట్ర ప్రభుత్వం ఔటర్ రింగ్ రోడ్ (ఓఆర్ఆర్)ను లీజుకివ్వడం వెనుక దేశంలోనే అతిపెద్ద స్కామ్ అని టీపీసీసీ అధ్యక్షులు, ఎంపీ ఎనుముల రేవంత్ రెడ్డి ఆరోపించారు. లీజు వ్యవహారంలో రూ.1000 కోట్లు చేతులు మారా యని విమర్శించారు. శనివారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో ఆయన విలేకర్లతో మాట్లాడారు. ఏటా కనీసం 10 శాతం పెరుగుతున్నదని అంచనా వేసినా కనీసం రూ. 30వేల కోట్లు ఆదాయం వచ్చే ఓఆర్ఆర్‌ను రూ.7380 కోట్లకే ముంబాయి కంపెనీకి తాకట్టు పెట్టారని చెప్పారు. మొదట్లో లీజు ద్వారా రూ. 10వేల కోట్ల ఆదాయం వస్తుందని చెప్పారు. ముందుగా రూ.8 లేదా9వేల కోట్లు అని చెప్పారనీ, ఇప్పుడు రూ.7380 కోట్లు వచ్చాయని తెలిపారు. ఈ వ్యవహారంలో దాగి ఉన్న మతలబు ఏంటని ఆయన ప్రశ్నించారు. ఓఆర్ఆర్ లీజుకు సంబంధించిన మొత్తం వ్యవహారం సోమేష్‌కుమార్ కనుసన్నుల్లో జరిగిందన్నారు. అర్వింద్‌కుమార్ సంతకం పెట్టారని తెలిపారు. ప్రభుత్వం దిగిపోయే ఆరు నెలల ముందు తీసుకున్నా ఏ నిర్ణయాలైనా వచ్చే ప్రభుత్వం సమీక్షిస్తుందని గుర్తు చేశారు. కేటీఆర్, అధికారులు సోమేష్‌కుమార్, అర్వింద్‌కుమార్ ఈ వ్యవహారంలో దోపిడికి పాల్పడ్డారని ఆరోపించారు. ఈ నిర్ణయాన్ని కాంగ్రెస్ ఎట్టి పరిస్థితుల్లో ఆమోదించదని హెచ్చరించారు. ఈ అంశాన్ని లోతుగా పరిశీలిస్తున్నా మన్నారు. మేం అధికారంలోకి వచ్చాక మొట్టమొదట వీటిపై విచారణ జరిపిస్తామని చెప్పారు. ఈ అంశంలో యాజ మాన్యం కూడా జైలుకు వెళ్లాల్సి వస్తుందని హెచ్చరించారు. అధికారులు తీసుకున్న నిర్ణయాల న్నింటిని కాంగ్రెస్ సమీక్షిస్తుందని పేర్కొన్నారు. 2018 నుంచి ఓఆర్ఆర్ టోల్‌ను ఏయే సంస్థలు వసూలు చేశాయో, వాటికి టెండర్ రూపంలో లేదా నామినేషన్ రూపంలో కట్టబెట్టారో అనే విషయాన్ని స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. గత నాలుగేండ్ల నుంచి ఓఆర్ఆర్ టోల్‌ను ఈగల్ ఇన్‌ఫ్రాకు కట్టబెట్టారని చెప్పారు. ఓఆర్ఆర్ రోజుకు రూ. 2 కోట్ల టోల్ వసూలు అవుతుందన్నారు. టెండర్ అవసరం లేకుండానే ఏడాదికి ఏడాది పొడిగించు కుంటూ కేటీఆర్ ఇందులో పెద్ద ఎత్తున అవినీతికి పాల్పడ్డారని చెప్పారు. ఔటర్ రింగ్ రోడ్‌ను ఆదాయ వనరుగా కేటీఆర్ మిత్రబృందం ఉపయోగిం చుకుందన్నారు. ఇందుకు మాజీ సీఎస్ సోమేష్ కుమార్, హెచ్ఎండీఏ కమిషనర్ అర్వింద్‌కుమార్, జయేష్ రంజన్ సహకరిం చారనీ, ఈ ఆదాయాన్ని శాశ్వతంగా ఉపయో గించు కునేందుకు కేటీఆర్ కుటుంబం ఆలోచించిందని చెప్పారు. తమ కుటుంబానికి లాభం ఉండదని గ్రహించి టోల్ ఆపరేట్ ట్రాన్స్‌ఫర్ (టీవోటీ) విధానంలో 30 ఏండ్ల ప్రయివేటు సంస్థకు కట్టబెట్టాలనే నిర్ణయం తీసుకున్నారని చెప్పారు. ఔటర్ రింగ్ రోడ్డును కేటీఆర్ ప్రయివేటు కంపెనీకి తాకట్టు పెట్టారని విమర్శించారు. ఈ లెక్క ప్రకారం వేల కోట్ల ఆదాయం వచ్చే రింగ్‌రోడ్‌ను ప్రయివేటుకు అమ్మేశారని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న ఇటువంటి నిర్ణయాలపై బీజేపీ ఎందుకు మౌనంగా ఉంటుందని ప్రశ్నించారు. ప్రజల ఆస్తులను సీఎం కేసీఆర్ అమ్ముతుంటే, బీజేపీ నాయకులు బండి సంజయ్, కిషన్‌రెడ్డి ఎందుకు స్పందించడం లేదని పేర్కొన్నారు. ఈ అంశంపై బీజేపీ నేతలు కూడా స్పందించాలని డిమాండ్ చేశారు. 2004లో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో అంతర్జాతీయ విమానాశ్రయం నిర్మించిందని గుర్తు చేశారు.

హైదరాబాద్ మహా నగరానికి మణిహారంగా ఔటర్ రింగ్ రోడ్‌ను నిర్మించేందుకు గత కాంగ్రెస్ ప్రభుత్వం రూ. 6696 కోట్లు ఖర్చు చేసిందని పేర్కొన్నారు. హైదరాబాద్‌కు వచ్చే ప్రతి వాహనం ఓఆర్ఆర్‌ను టచ్ చేయాల్సిందేనన్నారు. ఓఆర్ఆర్‌ను లీజుకు ఇవ్వాలన్న నిర్ణయంతో ప్రజలు ఔటర్ రింగ్ రోడ్‌ను వినియోగించుకోలేని పరిస్థితులొచ్చాయని అవేదన వ్యక్తం చేశారు. టోల్‌ఛార్జీలు పెంచుకునే వెసులు బాటుకు కూడా టోల్ సంస్థకు కట్టబెట్టారని విమర్శించారు. పెట్టుబడులు అంటే మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. కానీ ఉన్నవాటిని అమ్మేసి దాన్ని పెట్టుబడిగా ప్రభుత్వం పెద్దఎత్తున ప్రచారానికి దిగుతున్నదని విమర్శించారు. టెండర్ విధానాలపై ఈడీ, సీబీఐ, సెంట్రల్ విజిలెన్స్‌సహా విచారణ సంస్థలన్నింటికి ఫిర్యాదు చేస్తామని తెలిపారు.

నేడే కొత్త సెక్రటేరియేట్ ప్రారంభం



నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

తెలంగాణ రాష్ట్రానికే తలమానికంగా నిర్మితమైన కొత్త సచివాలయం ఆదివారం ప్రారంభోత్సవం జరుపుకోనుంది. ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు మధ్యాహ్నం ఒంటి గంటకు రాష్ట్ర ప్రజలకు అంకితం చేయనున్నారు. దాదాపు రెండు సంవత్సరాల అనంతరం సెక్రటేరియేట్ అందుబాటు లోకి వస్తున్నది. దాదాపు రూ. 1000 కోట్ల వ్యయంతో హైదరాబాద్ నడిబొడ్డున కొలువుదీరనుంది. కోట్లాది మంది భవితవ్యానికి చిరునామా కానుంది. సీఎం కేసీఆర్ మాటల ప్రకారం సకుల జనుల సంక్షేమ పాలన కోసమే కొత్త సచివాలయానికి పునాది పడింది. దేశంలోనే తొలి గ్రీన్ సెక్రటేరియేట్ ఇప్పటికే ఖ్యాతిగాంచింది. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం, ఫ్లగ్ అండ్ ప్లే విధానంతో నిర్మాణం పూర్తి చేసుకుంది. సకల పరిపాలన సౌకర్యాలతో ప్రజలకు అందుబాటులోకి వస్తున్నది. ప్రారంభం రోజు నుంచే సచివాలయం ప్రజలకు అందుబాటులోకి రానుంది. ఈమేరకు ప్రభుత్వం కచ్చితమైన చర్యలు తీసుకుంది. ప్రభుత్వ శాఖల తరలింపు ఇప్పటికే పూర్తయిన నేపథ్యంలో మంత్రులు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, కార్యదర్శులు సైతం తమ చాంభర్లను ఇప్పటికే చేరకున్నారు. సీఎం నిర్దేశనం ప్రకారం లాంఛనంగా ఆదివారం తమ, తమ కుర్చీల్లో ఆసీనులవుతారు.

నిర్మాణ ప్రత్యేకతలు : మహాద్వారం

29 అడుగుల వెడల్పు, 24 అడుగుల ఎత్తున నాలుగు తలుపులతో బాహుబలి మహాద్వారాన్ని ఏర్పాటు చేశారు. ఆదిలాబాదు అడవుల్లోని టేకు కలపతో నాగపూర్ లో ఈ మహాద్వారం తయారుచేయబడింది. కలపపై ఇత్తడి పోతతో నగిషీలు చెక్కించారు. మొత్తం సచివాలయ ప్రాంగణంలో తలుపులన్నింటినీ టేకుతోనే తయారు చేశారు.

జాతీయ చిహ్నం

ప్రధానమైన రెండు గుమ్మటాలపై 18 అడుగుల ఎత్తులో జాతీయ చిహ్నమైన 4 సింహాల చిహ్నాలను ఏర్పాటుచేశారు. 5 అడుగుల ఎత్తు, 2.5 టన్నుల బరువుండే జాతీయ చిహ్నాలను ఢిల్లీలో తయారు చేయించి తీసుకువచ్చి అమర్చారు.

మినీ రిజర్వాయర్

నీటిని పొదుపు చేసే ఉద్దేశంతో సచివాలయ భవనం భూగర్భంలో రెండున్నర లక్షల లీటర్ల సామర్థ్యంతో మినీ రిజర్వాయర్ నిర్మించబడింది. భవనం నలువైపుల నుంచి వాన నీటిని రిజర్వాయర్ లోకి తరలించేందుకు ప్రత్యేక పైప్ లైన్ వ్యవస్థ ఏర్పాటు చేయబడింది. సచివాలయం ప్రాంగణంలో ఏర్పాటుచేసిన 9 ఎకరాల పచ్చిక బయళ్ళ నిర్వహణకు ఈ రిజర్వాయర్ లోని నీటినే వినియోగిస్తారు.

ప్రార్థనా మందిరాలు

సచివాలయంలో మునుపటి మాదిరిగానే హిందూ, ముస్లిం, క్రైస్తవ ప్రార్థన మందిరాలను ప్రభుత్వం నిర్మించింది. గతం కంటే విశాలంగా, సుందరంగా వీటిని తీర్చిదిద్దారు. ఆయా మత పెద్దల ఆకాంక్షల మేరకు నిర్మా ణాలు చేయించుకునే వెసులు బాటును ప్రభుత్వం కల్పించింది. దేవాలయం, మసీదు, చర్చి కోసం సుమారు తొమ్మిది వేల చదరపు అడుగులను కేటాయించారు.

భద్రత ఏర్పాట్లు

సచివాలయ భద్రతకు ప్రభుత్వం అత్యాధునిక వ్యవస్థను ఏర్పాటు చేసింది. సందర్శకుల వివరాలన్నీ భద్రతాధికారుల కంప్యూటర్ తెరపై క్షణాల్లో ప్రత్యక్షమవుతాయి. ఆ భద్రతా వలయాన్ని దాటిన తరువాతే ఎవరైనా సచివాలయంలోనికి ప్రవేశించగలరు. నిత్యం సుమారు 650 మందికి పైగా భద్రతా సిబ్బంది పహారా కాయనున్నారు. రాత్రీ పగలూ నిరంతరాయంగా పని చేసే పటిష్టమైన సీసీటీవీల కెమెరా వ్యవస్థను ఇక్కడ ఏర్పాటు చేశారు. సందర్శకులు ముఖ గుర్తింపు (ఫేస్ రికగ్నిషన్) ద్వారా వారి సమాచారం ఆధార్ డేటాతో అనుసంధానమవుతుంది. పోలీసు కమాండ్ కంట్రోల్ కేంద్రంలో నిక్షిప్తమై ఉండే డేటా ద్వారా సందర్శకుని పూర్తి వివరాలు అప్పటికప్పుడే కంప్యూటర్ తెరపై కనిపిస్తాయి.

ట్యాంక్‌బండ్ పరిసరాల్లో ట్రాఫిక్ ఆంక్షలు

సచివాలయం ప్రారంభోత్సవం నేపథ్యంలో ట్రాఫిక్ రద్దీ ఏర్పడే అవకాశం ఉండటంతో హుస్సేన్‌సాగర్ పరిసరాల్లో ఉదయం 4 నుంచి రాత్రి 8 గంటల వరకు ట్రాఫిక్ ఆంక్షలు విధిస్తున్నట్టు నగర ట్రాఫిక్ అదనపు సీపీ సుధీర్‌బాబు తెలిపారు. వీవీ విగ్రహం, నెక్లెస్ రోటరీ, ఎన్టీఆర్ మార్గ్, తెలుగు తల్లి జంక్షన్ వరకు ఇరువైపుల అప్పటి పరిస్థితులను బట్టి ట్రాఫిక్‌ను నిలిపివేస్తారు. ఆదివారం ఎన్టీఆర్ గార్డెన్, ఎన్టీఆర్ ఘాట్, నెక్లెస్ రోడ్డు, లుంబినీ పార్కులు మూసివేయనున్నట్టు అదనపు సీపీ వెల్లడించారు. హెచ్ఎండీఏ సైతం ఈ విషయాన్ని ధృవీకరించింది. ఆహ్వానితుల కోసం పార్కింగ్ స్థలాలు కేటాయించామనీ, సచివాలయానికి వచ్చే ఆహ్వానితులు తమ పాస్‌లను కార్ డోర్లకు అతికించుకోవాలని సూచించారు.

ద్వారాలు-ప్రవేశం

- సచివాలయం నాలుగు దిక్కుల్లో ప్రధాన ద్వారాలు ఉన్నాయి. వాటిల్లో నార్త్‌వెస్ట్ (వాయువ్య) ద్వారాన్ని అవసరం వచ్చినపుడు మాత్రమే తెరుస్తారు.
- నార్త్‌ఈస్ట్ (ఈశాన్య) ద్వారం గుండా సచివాలయ సిబ్బంది, కార్యదర్శులు, అధికారుల రాకపోకలు కొనసాగుతాయి. సౌత్‌ఈస్ట్ (ఆగ్నేయం) ద్వారం విజిటర్స్ కోసం వినియోగిస్తారు.
- సచివాలయ సందర్శన సమయం మధ్యాహ్నం 3 నుంచి 5 గంటల వరకు ఉంటుంది.
- తూర్పుగేట్ (మెయిన్‌గేట్) ముఖ్యమంత్రి, సీఎస్, డీజీపీ, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు, చైర్మన్లు ఇంకా ముఖ్యమైన ఆహ్వానితులు, దేశ, విదేశీ అతిథుల కోసం మాత్రమే వినియోగిస్తారు.
- దివ్యాంగులు, వద్ధుల కోసం ఎలక్ట్రిక్ వాహనాలు ఏర్పాటు చేశారు.

సీఎం కేసీఆర్‌కు అభినందనలు బౌద్ధ ఉపాసక్ మహాసభ

రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా నిర్మించిన సచివాలయానికి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ పేరును నామకరణం చేయడంతో పాటు 125 అడుగులు అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించినందుకు గానూ ది ప్రాక్టీసింగ్ బుద్ధిస్ట్ సొసైటీ (బౌద్ధ ఉపాసక్ మహాసభ) సంస్థ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు అభినందనలు తెలియజేసింది. ఈ మేరకు లక్నో నుంచి సొసైటీ ప్రధాన కార్యదర్శి కేఆర్ రావత్ సీఎం కేసీఆర్‌కు ఒక లేఖను రాశారు.

ప్రారంభ వేడుకల షెడ్యూల్

- ఏప్రిల్ 30వ తేదీ సూర్యోదయం ఆరు గంటల తరువాత సచివాలయంలో సుదర్శన యాగం ప్రారంభం.
- మధ్యాహ్నం ఒంటి గంటా 20 నిమిషాల నుంచి ఒంటి గంటా 30 నిమిషాల మధ్య యాగం పూర్ణాహుతి.
- తరువాత సమీకృత కొత్త సచివాలయం రిబ్బన్ కటింగ్.
- ఆ వెంటనే ఆరవ అంతస్తులోని తన ఛాంబర్‌లో కొలువుదీరనున్న సీఎం కేసీఆర్
- మధ్యాహ్నం ఒంటి గంటా 58 నిమిషాల నుంచి రెండు గంటల నాలుగు నిమిషాల మధ్యకాలంలో తమతమ ఛాంబర్లల్లో కొలువుదీరనున్న ఆయా శాఖల మంత్రులు. మధ్యాహ్నం రెండు గంటల 15 నిమిషాలకు కొత్త సచివాలయం ప్రాంగణంలో గ్యాదరింగ్
- గ్యాదరింగ్‌ను ఉద్దేశించి ప్రసంగించనున్న సీఎం కేసీఆర్!
- ఆ తరువాత తమతమ స్థానాల్లో కొలువుదీరనున్న అధికారగణం, ఇతర ప్రభుత్వ యంత్రాంగం.
- ఏప్రిల్ 30వ తేదీ నుంచి పూర్తిస్థాయిలో అందుబాటులోకి రానున్న సమీకత కొత్త పరిపాలనా సౌధం
- ఆనాటి నుంచి అక్కడే పూర్తిస్థాయి విధులు నిర్వర్తించనున్న సీఎం, సీఎంఓ అధికార యంత్రాంగం, మంత్రులు, సచివులు, ఇతర అధికారగణం, సెక్షన్, అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్లు.

మళ్లింపు ఇలా..

- ఆఫ్జల్‌గంజ్ నుంచి సికింద్రాబాద్‌కు ట్యాంక్‌బండ్‌పై నుంచి వెళ్లే ఆర్టీసీ బస్సులు తెలుగుతల్లి ఫ్లైఓవర్ నుంచి కట్టమైసమ్మ ఆలయం లోయర్ ట్యాంక్‌బండ్, డీబీఆర్ మిల్స్, కవాడిగూడ వైపునకు వెళ్లాలి.
- ఖైరతాబాద్, పంజాగుట్ట, సోమాజిగూడ వైపు నుంచి నెక్లెస్ రోటరీవైపు అనుమతి లేదు. ఈ వాహనాలను వీవీ విగ్రహం చౌరస్తా నుంచి సాదన్ కాలేజీ, నిరంహంకారి వైపు మళ్లిస్తారు. నిరంహంకారి చింతలబస్తీ వైపు నుంచి నెక్లెస్ రోటరీ వైపు వెళ్లే వాహనాలకు ఖైరతాబాద్ ఫ్లై ఓవర్ మీదుగా వెళ్లేందుకు వీలు ఉండదు.
- లిబర్టీ వైపు నుంచి తెలుగు తల్లి, అంబేద్కర్ విగ్రహం, తెలుగుతల్లి జంక్షన్ వైపు అనుమతి లేదు. ఈ వాహనాలు నేరుగా ఫ్లై ఓవర్ మీదకు వెళ్లి అక్కడి నుంచి లోయర్ ట్యాంక్‌బండ్ వెళ్లాలి.
- ట్యాంక్‌బండ్, తెలుగుతల్లి జంక్షన్ నుంచి ఎన్టీఆర్‌మార్గ్ వైపు వాహనాలకు అనుమతి లేదు. ఈ వాహనాలను తెలుగుతల్లి జంక్షన్ నుంచి ఇక్బాల్ మినార్ జంక్షన్‌వైపు మళ్లిస్తారు.
- బీఆర్‌కే భవన్ వైపు నుంచి ఎన్టీఆర్‌మార్గ్‌కు వెళ్లే వాహనాలను తెలుగుతల్లి జంక్షన్ నుంచి ఇక్బాల్ మినార్ జంక్షన్ వైపు మళ్లిస్తారు.
- బడా గణేశ్ నుంచి నెక్లెస్ రోడ్డు రోటరీ వైపు వచ్చే వాహనాలను బడా గణేశ్ నుంచి రాజ్‌దూత్ హోటల్ లైన్‌కు మళ్లిస్తారు.

ఎంపీడీవో అన్నపూర్ణకు సన్మానం

నవతెలంగాణ-చంద్రుగొండ

అన్నపురెడ్డిపల్లి మండలానికి బదిలీపై వెళుతున్న ఎంపీడీవో అన్నపూర్ణను ఎంపీపీ బానోత్ పార్వతి ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

నిరుపేదలకు వరం సీఎం సహాయనిధి

జెడ్పీటీసి కామిరెడ్డి శ్రీలత

నవతెలంగాణ -బూర్గంపాడు

ఆపదలో ఉన్న నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి వరం లాంటిదని జెడ్పీటీసి కామిరెడ్డి శ్రీలత అన్నారు. శనివారం మండలంలో బాధితుల ఇంటికి వెళ్లి సీఎంఆర్ఎఫ్ చెక్కులను జెడ్పీటీసి అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదలకు ప్రాణప్రాయ స్థితిలో ఉన్న వారికి ముఖ్య మంత్రి సహాయ నిధి కింద చికిత్సకు తగిన సహాయం బాధితులకు అందిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గోపిరెడ్డి రమణారెడ్డి, ఉపసర్పంచ్ యడమకంటి ఝాన్సీ, గ్రామకమిటీ అధ్యక్షులు మేడగం శ్రీనివా సరెడ్డి, పార్టీ నాయకులు రెడ్డెం రామకృష్ణ రెడ్డి, పాపికొల్లు సుధాకర్, యడమకంటి శివారెడ్డి, స్థానిక గ్రామపెద్దలు పార్టీ నాయకులు తదిత రులు పాల్గొన్నారు.

మే 1 నుంచి 31 వరకు వేసవి క్రీడా శిబిరాలు

జిల్లా యువజన క్రీడల అధికారి టి.సీతారాం

నవతెలంగాణ-పాల్వంచ

మే నెల 1 నుంచి 31 వరకు తెలంగాణ ప్రభుత్వ జిల్లా యోజన క్రీడల శాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ సహకారంతో జిల్లాలోని గ్రామీణ ప్రాంతంలో వేసవి క్రీడా శిక్షణ శిబిరాలను ఉచితంగా నిర్వహిస్తున్నట్లు జిల్లా యువజన క్రీడల అధికారి టి సీతారాం తెలిపారు. నెల రోజులపాటు నిర్వహించే ఈ వేసవి శిక్షా శిబిరాల్లో 14 ఏళ్లలోపు ఉన్న బాల బాలికలకు ఉచితంగా క్రీడలను నేర్చుకునే అవకాశం కల్పిస్తున్నామన్నారు. ఉదయం 6 గంటల నుంచి 8 వరకు సాయంత్రం ఐదు నుండి ఏడు గంటల వరకు క్రీడల నిర్వాహణ ఉంటుందన్నారు. వివరాలక కార్యాలయాన్ని సంప్రదించాలన్నారు.

పెద్దమ్మ తల్లిని దర్శించుకున్న జడ్జి వసంత్ పాటిల్

నవతెలంగాణ-పాల్వంచ రూరల్

మండలంలోని కేశవపురం, జగన్నాధపురం గ్రామంలో వెలిసిన శ్రీ కనకదుర్గ దేవస్థానం పెద్దమ్మ గుడిలో జిల్లా జడ్జి వసంత పాటిల్ దంపతులు శనివారం దర్శించుకునే ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవస్థాన ధర్మకర్తల మండలి అధ్యక్షులు మహిపతి రామలింగం అమ్మవారి శేష వస్త్ర ప్రసాదమును అందించారు. జడ్జి వెంట భద్రాచలం మెజిస్ట్రేట్ నీలిమ, జిల్లా అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ అనిత, జిల్లా ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు రామిశెట్టి రమేష్, జిల్లా జనరల్ సెక్రెటరీ మల్లికార్జున్, సత్యనారాయణ, రామచంద్ర తదితరులు పాల్గొన్నారు.

మే డేను జయప్రదం చేయండి

నవతెలంగాణ - ఆళ్లపల్లి (గుండాల)

వచ్చే నెల 1వ తేదీన జరుగనున్న 137వ ప్రపంచ కార్మిక దినోత్సవాన్ని జయప్రదం చేయాలని ఇఫ్ట్యు జిల్లా నాయకుడు యనగంటి రమేష్ పిలుపునిచ్చారు. ఈ మేరకు శనివారం గుండాల మండల పరిధిలోని కాచనపల్లి గ్రామంలో ఐఎఫ్‌టీయూ అనుబంధ సంఘం ఆటో వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మేడే పోస్టర్ ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చికాగో నగరాన జరిగిన అమరవీరుల త్యాగాల పునాదులపై ఏర్పడ్డదే మేడే అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆటో వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు పూసం కృష్ణ, శ్రీను, ప్రేమ్ కుమార్, సురేష్, చిరంజీవి, లాజరు, వీరన్న, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా టీజేఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

నవతెలంగాణ-అశ్వాపురం

మండలంలోని మొండికుంట, బిజీ కొత్తూరు గ్రామాలలో తెలంగాణ జన సమితి ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమాన్ని శనివారం ఘనంగా నిర్వహించుకున్నారు. తొలుత ఆ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పగడాల కరుణాకర్ రెడ్డి, మండల అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి జెండా ఆవిష్కరించి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం సాధన కోసం 1200 మంది విద్యార్థుల బలిదానాల మీద రాష్ట్రం సాధించుకున్నాం మని, సాధించుకున్న రాష్ట్రంలో నీళ్ల నిధులు నియామకాల కోసం ఎదురుచూసిన ప్రజల ఆకాంక్షలు నెరవేర్చకుండా కెసిఆర్ ప్రభుత్వం కాలయాపన చేయడంతో విద్యార్థులు కోరిక మేరకు ప్రొఫెసర్ కోదండరాం నాయకత్వంలో తెలంగాణ జన సమితి టీజేఎస్ పార్టీ జనం కోసం ప్రగతి కోసం అవినీతి అంతం కోసం సామాజిక ప్రజాస్వామ్య తెలంగాణ కోసం ఆవిర్భవించిందన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ ఆశయాల వెలుగులో తెలంగాణ విద్యార్థిఅమరవీరుల ఆశయ సాధన కోసం తెలంగాణ జన సమితి పార్టీ ఏర్పాటు జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి పిప్పల శ్రీనివాస్, ముత్తయ్య, ఉపేందర్, శ్రీనివాస్ సాయి పాల్గొన్నారు.

విధుల్లో చేరిన ఎంపిడిఓ శ్రీనివాస రావు

నవతెలంగాణ-అశ్వారావుపేట



జిల్లా వ్యాప్తంగా శుక్రవారం జరిగిన ఎంపిడిఓలో బదిలీల్లో భాగంగా అశ్వారావు పేట నియమించి బడిన శ్రీనివాస రావు శనివారం విధుల్లో చేరారు. ముందుగా ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు ను దమ్మపేట మండలం తాటి సుబ్బన్న గూడెంలో ని తన స్వగృహంలో మర్యాద పూర్వకంగా కలిసిన శ్రీనివాస రావు పుష్పగుచ్చం అందజేసారు. అనంతరం అశ్వారావుపేట చేరుకుని ఎం.పి.పి జల్లిపల్లి శ్రీరామమూర్తిని కలిసారు. మండల భౌగోళిక, రాజకీయ, సామాజిక, అభివృద్ధి అంశాలపై చర్చించారు. సమన్వయంతో ప్రభుత్వ పథకాలను అమలు చేయాలని ఆయనకు ఎంపీపీ సూచించారు. విధుల్లో చేరిన తర్వాత కార్యాలయ సిబ్బంది తో సమావేశం అయి ఎవరి హెూదా ఏమిటి, ఏఏ విభాగాలు ఎవరు పర్యవేక్షిస్తున్నారు అనే విషయాలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎం.పి.ఇ.ఒ సీతారామరాజు, ఎ.పి.ఒ నరేష్, సిబ్బంది పాల్గొన్నారు.



జయరాంరెడ్డి కుటుంబానికి మంత్రి పరామర్శ

వేంసూరు : వేంసూరు మండలం వెంకటాపురానికి చెందిన జయరాంరెడ్డి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. మంత్రి శ్రీనివాస్ గౌడ్, ఎంపీలు రవిచంద్ర, నామ నాగేశ్వరరావు, రాజ్యసభ సభ్యులు బండి పార్థసారథిరెడ్డిలతో కలిసి జయరాంరెడ్డి నివాసానికి వెళ్లి ఆయన చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి, రెండు నిమిషాలు మౌనం పాటించారు. జయరాంరెడ్డి కొడుకు మురళీధర్ రెడ్డి, కుటుంబ సభ్యులు, పార్థసారథి రెడ్డి బంధుమిత్రులను పరామర్శించారు.

రైతు రుణాలను మాఫీ చేయాలి- కెచ్చెల రంగారెడ్డి

నవతెలంగాణ-దుమ్ముగూడెం

రైతులు వ్యవసాయ అవసరాల కోసం బ్యాంకుల ద్వారా తీసుకున్న రుణాలను ఏక మొత్తంలో మాఫీ చేసి కొత్త రుణాలు అందజేయాలని సిపిఐ(ఎంఎల్) ప్రజాపంథా జిల్లా అధ్యక్షులు కెచ్చెల రంగారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం ఆర్లగూడెం గ్రామంలో పార్టీ అనుబంధ ప్రగతిశీల రైతు సంఘం, ప్రగతిశీల కార్మిక సంఘం మండల మహాసభ నిర్వహించారు. ప్రగతిశీల రైతు సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులుగా కల్లూరి శంకర్, మిడియం శంకర్‌ను, కార్మిక సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులుగా కొర్సా రాంచిట్టి, నూపా అర్జున్‌తో పాటు కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా రంగారెడ్డి మాట్లాడుతూ ఉపాధి కూలీలకు రోజు వారీగా రూ 600 చెల్లించాలని పని ప్రదేశాలలో అన్ని సౌకర్యాలు కల్పించాలన్నారు. తునికి ఆకు కార్మికులకు చెల్లించాల్సిన బోనస్ వెంటనే చెల్లించే విదంగా అటవీ శాఖ అధికారులు అన్నీ చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి సాయన్న, వీరభద్రం, లక్ష్మీ, పార్వతి పాల్గొన్నారు.

అనుదినం...జనస్వరం | www.praja.khammam@gmail.com

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

భద్రాద్రి కొత్తగూడెం

ఆదివారం 30 ఏప్రిల్ 2023

ఐటీసీ రోటరీ ఆధ్వర్యంలో చిరు వ్యాపారులకు తోపుడు బండ్ల వితరణ

నవతెలంగాణ -బూర్గంపాడు

ఐటీసీ అనుబంధ సంస్థ రోటరీ క్లబ్ ఆఫ్ ఇన్ భద్ర, రోటరీ క్లబ్ ఆఫ్ లేక్ డిస్ట్రిక్ట్ మొయినాబాద్ సంయుక్త ఆధ్వర్యంలో "రోటరీ చేయూత" కార్యక్రమంలో భాగంగా సారపాక, భద్రాచలంలోని పరిసర ప్రాంతాల చిరు వ్యాపారులకు శనివారం తోపుడుబండ్లను వితరణ చేశారు. ఐటీసీ సంస్థలో పనిచేసే యమరిస్ అనే సంస్థవారు ఈ కార్యక్రమానికి సహాయ దాతగా వ్యవహరించారు. రోటరీ క్లబ్ ఆఫ్ ఇన్ భద్ర సారపాక, భద్రాచలంలోని గొల్ల సునీత, స్వాతి, కౌసల్య, బోబమ్మ, జగదీష్ గల పేద చిరు వ్యాపారులను గుర్తించి, తోపుడుబండ్లను వితరణ చేశారు. ఈ సంసర్భంగా రోటరీ అధ్యక్షులు టి.సూర్య భాస్కర రావు మాట్లాడుతూ పేదవారి జీవనోపాధిని మెరుగు పరచటమే రోటరీ లక్ష్యమని ఆయన అన్నారు. ఇటువంటి కార్యక్రమాల వల్ల చిరు వ్యాపారులను ప్రోత్సహిం చడమే కాక వారి కుటుంబాలకు ఆసరాగా నిలుస్తాయని ఆయన పేర్కొన్నారు. ఇటువంటి మంచి కార్యక్రమానికి దాతగా ముందుకు వచ్చిన రోటరీ సంస్థ, రోటరీ క్లబ్ ఆఫ్ మొయినాబాద్ యమారిస్ సంస్థ వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రోటరీ కార్యదర్శి డా. విజయ్ కుమార్, శైలేందర్ సింగ్, కునిశెట్టి రాంబాబు, విష్ణు దత్, కె.వి.ఎస్ గోవిందరావు, ఐటిసి గుత్తే దారులు. సత్యనారాయణ, ప్రసాద్, మురళి, శ్రీకాంత్ రెడ్డి, యమరీస్ సంస్థ ప్రతినిధి అబ్దుల్ వహీద్, రోటారాక్ట్ సభ్యులు ఖాదర్ వలి తదితరులు పాల్గొన్నారు.

అట్టహాసంగా గిరిజన సంఘం రాష్ట్ర మహాసభలు

మహాసభల విజయవంతానికి పలు కమిటీల ఏర్పాటు

నవతెలంగాణతో సిపిఐ(ఎం)

నియోజవర్గ కన్వీనర్ మచ్చ వెంకటేశ్వర్లు

నవతెలంగాణ-భద్రాచలం రూరల్

కేంద్ర ప్రభుత్వ మతోన్మాద విధానాలతో ఆదివాసీ గిరిజనుల ఉనికినే ప్రమాదంలో పడుతున్న నేపథ్యంలో రాజ్యాంగం వారికి కల్పించిన హక్కులను కాపాడుకునేందుకు చేయవలసిన పోరాటాలను రూపొందించుకునేందుకు తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం నిర్వహిస్తున్న రాష్ట్ర మహాసభలను అట్టహాసంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చురుగ్గా కొనసాగుతున్నాయని సిపిఐ(ఎం) భద్రాచలం నియోజకవర్గ కన్వీనర్ మచ్చా వెంకటేశ్వర్లు నవతెలంగాణతో తెలియజేశారు. మహాసభ ఏర్పాట్లపై ఆయన మాట్లాడుతూ..

మే నెల 5న సాయంత్రం నాలుగు గంటలకి బ్రిడ్జి సెంటర్ నుండి మహా ప్రదర్శన నిర్వహించి జూనియర్ కాలేజీ క్రీడా మైదానంలో 25వేల మందితో బహిరంగ సభ నిర్వహిస్తున్నామని ఆ బహిరంగ సభకి సీపీఐ(ఎం) పొలిట్ బ్యూరో సభ్యులు బృందాకరత్, రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు మీడియం బాబురావులు హాజరవుతున్నారు. బహిరంగ సభ ఏర్పాట్లు కమిటీ కన్వీనర్ గా వై.వెంకట్రామారావు, బండారు శరత్ బాబులతో పాటు ఎస్డి ఫిరోజ్ జోగారావు, రామకృష్ణ, లక్ష్మీనారాయణ, వేణు తదితరులు వ్యవహరిస్తున్నారు.

కల్చరల్ ఫెస్ట్ నిర్వహణ

3,4,5 తేదీల్లో క్రీడ మైదానంలో సాంస్కృతిక సంబరాలు పేరుతో కల్చర్ పేస్ట్ నిర్వహిస్తున్నాం. ఈ కల్చర్ పెస్టు నిర్వాహన కమిటీగా గడ్డం స్వామి, సున్నం గంగ, డి సీతాలక్ష్మి, భూపేంద్ర, దుర్గా చారి, రామరాజులు ఏర్పాట్ల బాధ్యతలు చూస్తున్నారు. ఈ కల్చర్ పేస్టులో గిరిజన సంస్కృతి సంప్రదాయాలను చాటి చెప్పే విధంగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించబోతున్నాయి.

మహాసభ ప్రతినిధులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా వసతుల కమిటీ



సుమారు మహాసభలకు 400 మంది రాష్ట్రవ్యాప్తంగా ఆదివాసీ ప్రతినిధులు హాజరవుతున్న నేపథ్యంలో వారికి ఎటువంటి అసౌకర్యం కలుగకుండా ఉండేందుకు ప్రత్యేకంగా వసతులు కమిటీని ఏర్పాటు చేసాము. ఈ కమిటీకి మర్లపాటి రేణుక, భీమవరపు వెంకటరెడ్డి, బెల్లంకొండ కుసుమ, చుక్క మాధవరావు, సిహెచ్ శ్రీను, రత్నం, నారాయణ కమిటీ సభ్యులుగా ఉండి ప్రతినిధులకు కావాల్సిన వసతులు ఏర్పాటు చేస్తున్నాం. ప్రతినిధులు బస చేసేందుకు సమ్మక్క సారక్క ఫంక్షన్ హాల్ తో పాటు మదర్ తెరిసా డిగ్రీ కాలేజ్ లో వసతులను ఏర్పాటు చేశారు.

భోజనాలు ఏర్పాటుకు ప్రత్యేక కమిటీ

మహాసభల సందర్భంగా 2 నుండి కళాకారులకు భోజనం ఏర్పాటు అదేవిధంగా మహాసభ ప్రతినిధులకు రెండు రోజులపాటు ఉదయం అల్పాహారం నుండి ఆరో తారీకు సాయంత్రం భోజనం వరకు ఎటువంటి లోటు పాటు జరగకుండా ఉండేందుకు ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేశాం. ఈ కమిటీకి ఎంబి నర్సారెడ్డి, నాదెల లీలావతి, సంతోష్ కుమార్, ఎంవి ప్రసాద్, ఎస్.రామకృష్ణ, ఉస్తేల జ్యోతి, జీవనజ్యోతి, చలపతి రెడ్డి, బొల్లినేని ధర్మారావులు కమిటీగా ఏర్పడి ప్రతినిధులకు ఏ లోటు లేకుండా భోజనాలను ఏర్పాటు చేశారు.

భద్రాద్రి ముస్తాబ్ చేసేందుకు అలంకరణ కమిటీ



రాష్ట్ర మహాసభలు భద్రాచలంలో జరుగుతున్న నేపథ్యంలో భద్రాచలం పట్టణం మొత్తం గిరిజన సంఘం తోరణాలు జెండాలతో గిరిజన సమస్యలను ప్రచారం చేసే విధంగా బ్యానర్లతో అలంకరించేందుకు అలంకరణ కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కమిటీకి కుంజా శ్రీను, ఎస్ నాగరాజు, లక్ష్మణ్ కాంత్, కొరసా రవి, ప్రవీణులు బాధ్యత వహిస్తూ భద్రాచలాన్ని ముస్తాబు చేసేందుకు సిద్ధమయ్యారు.

మీడియా సోషల్ మీడియాకు ప్రత్యేక ప్రాధాన్యత

ఏజెన్సీ ప్రాంతంలో జరుగుతున్న ఆదివాసీ మహాసభలను రాష్ట్రవ్యాప్తంగా విస్తృతంగా ప్రచారం చేసేందుకు మీడియాకు అలాగే సోషల్ మీడియాకు ప్రత్యేక స్థానాన్ని కల్పించాం. దాని కోసం ఏర్పాటు చేసిన కమిటీలో తోటమల్ల బాలయోగి, దారిశెట్టి సతీష్ బాబు, సంతోష్, కొరడా శ్రీనివాస్, కోళ్ల ప్రవీణులు బాధ్యత తీసుకొని ఇటు మహాసభలకు వచ్చే పాత్రికే మిత్రులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూడటంతో పాటు మీడియా సోషల్ మీడియా ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేశారు

మరొక ఆరు నెలలలో అసెంబ్లీ ఎన్నికలు రానున్న నేపథ్యంలో అనేక ఏళ్లుగా ఆదివాసీ సమస్యలపై వివిధ రకాల పోరాటాలు నిర్వహించే భద్రాచలం సీపీఐ(ఎం) నియోజవర్గ కమిటీ ఆధ్వర్యంలో మొదటిసారిగా నిర్వహిస్తున్న తెలంగాణ ఆదివాసీ గిరిజన మహాసభలకు ఎటువంటి లోటుపాటు లేకుండా హట్టహాసంగా నిర్వహించేందుకు భద్రాచలం నియోజకవర్గం శక్తి వంచన లేకుండా కృషి చేస్తుందని రానున్న కాలంలో భద్రాచలంలో జరిగే గిరిజన సంఘం మహాసభలు ఒక ప్రత్యేక స్థానాన్ని నిలుపుకునే విధంగా ఈ మహాసభలకు ఏర్పాట్లు చేస్తున్నామని నవతెలంగాణతో తెలియజేశారు.

నేరస్తులకు శిక్ష పడేలా చేయాలి

- బాధితులకు సత్వర న్యాయం చేకూర్చాలి
- జిల్లా పోలీసు అధికారులతో నేర సమీక్షా సమావేశంలో ఎస్పీ డాక్టర్.వినీత్

నవతెలంగాణ-కొత్తగూడెం



నేరస్తులకు శిక్ష పడేలా కృషి చేయాలని, బాధితులకు సత్వర న్యాయం చేకూర్చాలని జిల్లా ఎస్పీ డాక్టర్.వినీత్.జి అన్నారు. శనివారం జిల్లా ఎస్పీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా పోలీసు అధికారులతో ఎస్పీ నేర సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ వినీత్ మాట్లాడుతూ నేరస్తులకు శిక్ష పడే విధంగా కృషి చేసి బాధితులకు న్యాయం చేకూర్చే విధంగా పోలీసు అధికారులందరూ బాధ్యతగా విధులు నిర్వహించాలని సూచించారు. అనంతరం పెండింగ్‌లో ఉన్న పలు కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా విజిబుల్ పోలీసింగ్ ద్వారా నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండాలని తెలిపారు. వ్యవస్థీకృత నేరాలకు పాల్పడే వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి ముందస్తుగా వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. షీ టీమ్స్ ఆవశ్యకత గురించి జిల్లా వ్యాప్తంగా అవగాహనా కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని సూచించారు. మానవ అక్రమ రవాణాను అరికట్టేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, స్థానికంగా పోలీస్ అధికారులు తమ తమ పోలీస్ స్టేషన్ల పరిధిలోని ప్రతి ప్రాంతాన్ని నిరంతరం సందర్శిస్తూ ఉండాలని, ప్రజల సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారం దిశగా చర్యలు చేపట్టి పోలీస్ శాఖపై నమ్మకాన్ని మరింతగా పెంచాలని వివరించారు. మార్చి నెలలో వర్టికల్స్ వారీగా విధులలో ప్రతిభ కనబరిచిన పోలీస్ అధికారులు, సిబ్బందికి ప్రసంసా పత్రాలను అందజేశారు. ఈ సమావేశంలో భద్రాచలం ఏఎస్పీ పంకజ్ పరితోష్, డిఎస్పీలు రమణ మూర్తి, వెంకటేష్, రాఘవేంద్రరావు, రెహమాన్, జిల్లాలోని సిఐలు, ఎస్సైలు, పోలీసు సిబ్బంది పాలొన్నారు.

ఔట్‌సోర్సింగ్ సిబ్బంది వేతనాలు సకాలంలో చెల్లింపులు

- పారిశుధ్యం నిర్వహణలో నిర్లక్ష్యం వద్దు
- మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి

నవతెలంగాణ-కొత్తగూడెం



కొత్తగూడెం మున్సిపల్ అత్యవసర సర్వ సభ్య సమావేశం శనివారం జరిగింది. ఈ సమావేశంలో పలు ఎజెండా అంశాలను చర్చించి ఆమోదించినట్లు మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి తెలిపారు. ఔట్ సోర్సింగ్ పద్ధతిన పనిచేయుచున్న సిబ్బందికి 2023–24 ఆర్థిక సంవత్సరానికి నెల వారీ వేతనాలు రూ.550.00 లక్షలు పురపాలక సంఘ సాధారణ నిధుల నుండి చెల్లింపు చేయుటకు పరిపాలనా పరమైన ఆమోదించుట జరిగిందని చెప్పారు. పట్టణాన్ని అన్ని వార్డుల పరిధిలోని ప్రధాన కాలువలలో పేరుకుపోయిన పూడికను తొలగించుటకు రూ.20.00 లక్షలు పురపాలక సంఘ సాధారణ నిధుల నుండి చెల్లింపు చేయుటకు పరిపాలనా ఆమోదం, రామవరం పాత డంపింగ్ యార్డ్ నందు ఉపయోగించుటకు 250 కేవి ట్రాన్స్ ఫార్మర్ కొత్తది కొనుగోలు చేయుటకు రూ.12.50 లక్షలు నిధుల నుండి చెల్లింపు చేయుటకు పరిపాలనా ఆమోదం ఆమోదించుట జరిగిందని చెప్పారు. ఔట్ సోర్సింగ్ పద్ధతిన పనిచేయుచున్న సిబ్బంది ఈఎస్ఐ సంబంధించిన మొత్తం రూ.60,18,766లు పురపాలక సంఘ సాధారణ నిధుల నుండి చెల్లింపు చేయుటకు పరిపాలనా ఆమోదించామన్నారు. ఈ సమావేశంలో వైస్ చైర్ పర్సన్ దామోదర్, మున్సిపల్ కౌన్సిలర్లు, కో–ఆప్షన్ మెంబర్లు, మున్సిపల్ కమీషనర్ జి. రఘు, మున్సిపల్ డిఇ. టి.నవీన్ కుమార్, మున్సిపల్ మేనేజర్ యల్.వి.సత్యనారాయణ, టిపియస్ బి. ప్రభాకర్ ఏఇ. రాము, జె.సాహితి మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

దళితబంధులో కమీషన్లు తీసుకున్న ఎమ్మెల్యేల పేర్లు బయట పెట్టాలి



బీఎస్పీ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

యెర్రా కామేష్

నవతెలంగాణ-కొత్తగూడెం

దళిత బంధు పథకంలో కమిషన్లు తీసుకున్న ఎమ్మెల్యేల పేర్లు బయట పెట్టాలని, వారిని బర్తరఫ్ చేయాలని బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం దళితబంధులో అవినీతికి పాల్పడిన ఎమ్మెల్యేల పేర్లు బయట పెట్టాలనే డిమాండ్‌తో స్థానిక పోస్ట్ ఆఫీసు సెంటర్ లోని అంబేద్కర్ విగ్రహం ఎదుట కండ్లకు గంతలు కట్టుకుని, చేతులో ప్లకార్డులు ధరించి వినూత్న నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళిత బంధులో ఎమ్మెల్యేలు రూ.3 లక్షలు లంచం తీసుకుంటున్నారని రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆరే చెబుతున్నారు. దళితుల దగ్గర 30శాతం కమిషన్ తీసుకోవడానికి ఎమ్మెల్యేలకు మనసెలా వచ్చిందని ప్రశ్నించారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు రాబందుల్లా తయ్యారయ్యారని, దళితబంధులో కమిషన్లు తీసుకున్న ఎమ్మెల్యేలను అనర్హులుగా ప్రకటించాలని, లబ్ధిదారుల నుంచి కమిషన్‌గా తీసుకున్న రూ.3 లక్షలను తిరిగి లబ్ధిదారులకు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దళిత బంధు, డబుల్ బెడ్ రూం ఇళ్ళ లబ్దిదారుల ఎంపికలో అవినీతి జరిగిందని సీఎం కేసీఆరే వ్యాఖ్యానించడం సిగ్గుచేటని విమర్శించారు. అక్రమాలకు పాల్పడిన ఎమ్మెల్యేల పేర్లు బయటి సీఎం నిజాయితీ చాటుకోవాలని, సదరు ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని డిమాండ్ చేశారు. జరిగిన అవినీతి పై హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించి ఎమ్మెల్యేలపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సాయి, నాగుల రవికుమార్, సిద్దంకి మల్లేష్, కత్తి బాల కృష్ణ, వంగా రవిశంకర్ తదితరులు పాల్గొన్నారు.

జెఈఈ మెయిన్స్ ఫలితాలలో కృష్ణవేణి విద్యార్థుల ప్రతిభ

నవతెలంగాణ-కొత్తగూడెం

జెఈఈ మెయిన్స్ పరీక్షల ఫలితాలలో కొత్తగూడెం కృష్ణవేణి కళాశాలకు చెందిన పలువురు విద్యార్థులు ప్రతిభ చాటారు. శనివారం విడుదల చేసిన పరీక్షా ఫలితాలలో కాలేజీకి చెందిన షేక్ సుభాని ఆల్ ఇండియా 280 ర్యాంక్ సాధించి జిల్లాలో అగ్రగామిగా నిలిచాడు. ఇదే కళాశాలకు చెందిన విద్యార్థులు బి. కిరణ్–1535 ర్యాంక్, బి.యశ్విత–2864 ర్యాంక్, కె. అనుశ్రీ– 3143 ర్యాంక్, బి. కార్తీక్–4502 ర్యాంకులు సాధించారు. ఇదే కళాశాలకు చెందిన 17 మంది విద్యార్థి, విద్యార్థినులు 10వేల లోపు ర్యాంకులు సాధించి జేఈఈ అడ్వాన్సుకు అర్హత సాధించారు. కళాశాలకు చెందిన మొత్తం 38 మంది విద్యార్థులు జె.ఈ.ఈ మెయిన్స్ ద్వారా ఐఐటి. అడ్వాన్సుకు అర్హత పొందినారు. విద్యార్థులు మంచి ఫలితాలు సాధించుటకు కృషి చేసిన అధ్యాపకులకు, ర్యాంకులు సాధించిన విద్యార్థులకు కాలేజ్ డైరెక్టర్స్ మాచవరపు కోటేశ్వరరావు, గొల్లపూడి



జగదీశ్, యార్లగడ్డ వేంకటేశ్వరరావు, ప్రిన్సిపాల్ బి. వీరన్నలు అభినందనలు తెలిపారు.

డాక్టర్ జీఎస్ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శ్రామిక శక్తి అవార్డులు

నవతెలంగాణ-కొత్తగూడెం

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పనిచేస్తు వివిధ రంగాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన శ్రామికులకు శ్రామిక రత్న అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమం ఏప్రిల్ 30 తేదీన ఉదయం 10 గంటలకు కొత్తగూడెం క్లబ్‌లో నిర్వహించనున్నట్లు డాక్టర్ గడల శ్రీనివాసరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులు సమాజ అభివృద్ధిలో, సంపద సృష్టిలో ఉజ్జ్వలమైన పాత్ర పోషిస్తున్నారన్నారు. శ్రామికులు లేకుండా సమాజం అభివృద్ధి కాదని, వారు బాగుంటేనే సమాజం అభివృద్ధి చెందుతుందని, అలాంటివారికి శ్రమకు తగ్గ గుర్తింపు దక్కటంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. శ్రామికులు కార్మికులకు అందరూ కలిసి శ్రమకు తగ్గ వేతనం ఇవ్వాలని, ఎనిమిది గంటల పని దినాన్ని ప్రకటించాలని పెద్ద ఎత్తున ఏకమై ఉద్యమం నిర్వహించి మే 1న కార్మిక దినోత్సవంగా జరుపుకుంటారన్నారని తెలిపారు. దేశ సమగ్రాభివృద్ధికి తోడ్పాటునందిస్తున్న ఉత్తమ శ్రామికులను గుర్తించి, సన్మానించుకొనెందుకు డాక్టర్ జిఎస్ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శ్రామిక శక్తి కార్యక్రమాన్ని రూపొందించామని, ఇందులో భగంగా ఎంపిక చేసిన శ్రామికులకు శ్రామిక రత్న అవార్డులు అందజేస్తున్నామని ఆయన తెలిపారు.

ప్రపంచ కార్మిక వర్గ పోరాట

దినం మేడే ను జయప్రదం చేయండి

నవతెలంగాణ-కొత్తగూడెం టౌన్

137 సంవత్సరాల క్రితం చికాగో నగరంలో పని గంటల తగ్గింపు కోసం, స్వేచ్ఛ, సమానత్వం, ఓటు హక్కు, సౌకర్యాలు, దోపిడీ, పీడనలకు వ్యతిరేకంగా చికాగో కార్మిక వర్గం వీరోచితంగా పోరాడిందని, సమ్మెలు చేసిందని, ఈ పోరాటంలో అనేక మంది వీర కార్మికులు పాలకుల, యాజమాన్యాల దురాగతాలకు, దౌర్జన్యాలకు, పోలీస్ కాల్పులకు, ఉరితీతలకు గురయ్యారని అన్నారు. శనివారం నాడు స్థానిక రైటర్ బస్తీలో ఐఎఫ్‌టియు ఆధ్వర్యంలో 137 వ, మేడే పోస్టర్ లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఇఫ్టూ నాయకులు ఎన్.సంజీవ్, పి. సతీష్, మల్లికార్జున్, నాయకులు. చంద్రశేఖర్, నాగలక్ష్మి, కరుణ పాల్గొన్నారు.



రైతు సమస్యల పరిష్కారం

కోసమే న్యాయ సలహా కేంద్రం

సీనియర్ న్యాయవాదులు సత్యనారాయణ, మహేశ్వరరావు

నవతెలంగాణ-దుమ్ముగూడెం

రైతులకు సత్వర న్యాయ సేవా సలహాలు అందించేందుకు వారి సమస్యల పరిష్కారానికి ఉచిత న్యాయ సలహా కేంద్రాలను ప్రారంభిస్తున్నట్లు మండల న్యాయ కమిటీ సీనియర్ న్యాయవాదులు అవులూరి సత్యనారాయణ, కొండపల్లి మహేశ్వరరావు అన్నారు. జిల్లా న్యాయసేవాధికారం సంస్థ ఆదేశాల మేరకు శనివారం పెద్దనల్లబల్లి రైతు వేదిక భవనంలో ఉచిత న్యాయ సలహా కేంద్రాన్ని వారు ప్రారంభించారు. మండల రైతులు వ్యవశాయం, పశుపోషణలో నష్ట పోకుండా ఎరువులు విత్తనాలు, క్రిమిసంహారక మందులు ఇన్సూరెన్స్ తదితర విషయాలపై అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. రైతులకు అందే పథకాలు సంబంధిత శాఖల సమన్వయంతో సత్వరంగా అందించే విదంగా లీగల్ సెల్ ప్రతినిధులు కృషి చేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దనల్లబల్లి గ్రామపంచాయితీ సర్పంచ్ మట్టా వెంకటేశ్వరరావు, ఉపసర్పంచ్ మడకం భూపతి, ఏడిఏ సుధాకర్, ఏఓ నవీన్‌కుమార్, ఎస్సై రవికుమార్, ఏఇఓ హసీనా, న్యాయవాదులు రాంబాబు, ప్రవీణ్ తో పాటు ఎరువులు, పురుగుమందుల వ్యాపారులు రైతులు పాల్గొన్నారు.

విద్యుత్ షాక్ తో లారీ క్లీనర్ మృతి

నవతెలంగాణ-ములకలపల్లి

ధాన్యం లారీపై టార్పాలిన్ కడుతూ ఫిట్స్ వచ్చి, ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ గురై లారీ క్లీనర్ మృతి చెందిన సంఘటన చాపరాలపల్లిలో శనివారం జరిగింది. ఇందుకు సంబంధించి పోలీసులు తెలిపిన సమాచారం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెంకు చెందిన వన్నెం రెడ్డి వెంకటేశ్వరరావు (లారీ డ్రైవర్) తాడేపల్లిగూడెం అంబేద్కర్ సెంటర్ కు చెందిన కొయ్యన రామకృష్ణ (65) లారీ క్లీనర్లు శుక్రవారం మండలంలోని చాపరాల పల్లి గ్రామానికి వచ్చి శనివారం ధాన్యాన్ని లోడింగ్ చేయించి టార్పాలిన్ కట్టే క్రమంలో క్లీనర్ కొయ్యన రామకృష్ణ ఫిట్స్ వచ్చి ప్రమాదవశాత్తు రోడ్డుపై ఉన్న విద్యుత్ షాక్ తగిలింది. దీంతో రామకృష్ణ అక్కడికక్కడే పడి మృతి చెందాడు. గుట్టుచప్పుడుగా మృతదేహాన్ని స్వస్థలానికి తరలిస్తుండగా స్థానికులు కొందరు పోలీసులకు సమాచారం అందించారు. దీంతో పోలీసులు సంఘటనా స్థలానికి వెళ్లి జరిగిన ప్రమాదంపై వివరాలు సేకరించారు. డ్రైవర్ వన్నెంరెడ్డి వెంకటేశ్వరరావు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

దేశం గర్వపడే విజయాలు సాధించిన రెజ్లర్లు న్యాయం కోసం నేడు రోడ్డుమీదకు వస్తే ప్రధాన మంత్రి, ప్రభుత్వ యంత్రాంగం, భారతీయ జనతా పార్టీ (బిజెపి) నిందితుడిని రక్షించేందుకు శతవిధాల ప్రయత్నిస్తున్నాయి. యావత్ దేశం, ప్రజానీకం మల్లయోధులకు మద్దతిచ్చి, న్యాయం జరిగే వరకు అండగా నిలబడేందుకు సిద్ధమని భరోసా కల్పిస్తుండగా రెజ్లర్ల ఆందోళన ఏడో రోజుకు చేరుకుంది. రెజ్లర్లను లైంగిక వేధింపులకు గురి చేసిన బిజెపి ఎంపీ బ్రిజ్‌భూషణ్ శరణ్ సింగ్‌ను కాపాడుతున్న కేంద్ర ప్రభుత్వం, బిజెపిపై ఢిల్లీ సిఎం, ఏఐసిసి ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధి ఆగ్రహం వ్యక్తం చేశారు.


మహిళా రెజ్లర్లతో మాట్లాడుతున్న ప్రియాంక గాంధీ


రెజ్లర్ల ఆందోళనకు మద్దతు పలికిన ఢిల్లీ సిఎం అరవింద్ కేజ్రీవాల్

నిందితులను రక్షిస్తారా?

- కేంద్ర ప్రభుత్వం, బిజెపిపై కేజ్రీవాల్, ప్రియాంక గాంధీ ఆగ్రహం
- రెజ్లర్లకు మద్దతు తెలిపిన ఢిల్లీ సిఎం, ఏఐసిసి ప్రధాన కార్యదర్శి

జంతర్‌మంతర్ వద్ద ఏడో రోజు రెజ్లర్ల నిరసన

నవతెలంగాణ-న్యూఢిల్లీ

భారతీయ జనతా పార్టీ (బిజెపి) ఎంపీ, డబ్ల్యూఎఫ్ఐ మాజీ అధ్యక్షుడు బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్ ఆగడాలపై భారత స్టార్ రెజ్లింగ్ క్రీడాకారుల ఆందోళన ఏడో రోజుకు చేరుకుంది. న్యూఢిల్లీలోని జంతర్ మంతర్ వద్దే 24 గంటల నిరసన దీక్షలో కూర్చున్న మల్లయోధులు.. బిజెపి ఎంపి బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్‌ను జైలుకు పంపించే వరకు దీక్ష స్థలి నుంచి కదిలేది లేదని తేల్చి చెప్పారు. సుప్రీంకోర్టు ఆదేశాలతో బ్రిజ్ భూషణ్‌పై రెండు ఎఫ్ఐఆర్‌లు నమోదు చేసినా.. బిజెపి ఎంపీని అరెస్టు చేయటంపై ఢిల్లీ పోలీసులు ఆసక్తి చూపించటం లేదు. బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్‌ను జైలుకు పంపటంతో పాటు లైంగిక వేధింపులు, ఇతర ఆగడాలకు అతడికి ఊతం అందిస్తున్న అధికారాన్ని సైతం దూరం చేయాలని మల్లయోధులు పట్టుబడుతున్నారు. రెజ్లర్ల ఆందోళన రోజురోజుకు ఉధృత రూపం దాల్చుతున్న నేపథ్యంలో ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్, జాతీయ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ శనివారం రెజ్లర్లను జంతర్ మంతర్ వద్ద కలిసి మద్దతు ప్రకటించారు.

బ్రిజ్‌భూషణ్‌ను ఎందుకు కాపాడుతున్నారు?!

శనివారం ఉదయమే జంతర్‌మంతర్ వద్దకు చేరుకున్న ఏఐసిసి ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ.. రెజ్లర్లు వినేశ్ ఫోగట్, సాక్షి మాలిక్‌తో సుదీర్ఘంగా మాట్లాడింది. ప్రియాంక వెంట రాజ్యసభ ఎంపీ దీపెందర్ హుడా ఉన్నారు. ఈ విషయంలో రెజ్లర్లకు ప్రధాన మంత్రి నరెంద్ర మోడి న్యాయం చేస్తాడనే అంచనాలు ఏమాత్రం లేవన్న ప్రియాంక.. నిందితులను కేంద్ర ప్రభుత్వం, బిజెపి ఎందుకు కాపాడుతున్నాయని ప్రశ్నించారు. 'ఈ అమ్మాయిలు (రెజ్లర్లు) పతకాలు సాధించినప్పుడు నాతో సహా అందరం ట్వీట్ చేస్తాం. రెజ్లర్లు దేశానికి గర్వకారణమని పొగుడుతాం. కానీ ఇప్పుడు అదే రెజ్లర్లు న్యాయం కోసం రోడ్డు మీదకు వచ్చారు. ఈ సమయంలో రెజ్లర్ల ఆవేదన ఎవరూ వినటం లేదు. రెజ్లర్లు దేశానికి ఎంతో చేశారు. రెజ్లర్ల తరపున నిలబడకుండా.. కేంద్ర ప్రభుత్వం బ్రిజ్ భూషణ్‌ను రక్షిస్తుంది. మన అమ్మాయిలను మనం కాపాడకపోతే.. మనం దేశం గురించి ఏమంటారు?!. ప్రధాన మంత్రి మోడికి ఏమాత్రం చలనం ఉన్నా.. ఇప్పటికే రెజ్లర్లకు కనీసం ఫోన్ చేసి మాట్లాడేవారు. పతకాలు సాధించినప్పుడు టీ టాక్‌కు పిలిచే ప్రధాన మంత్రి.. సమస్యల్లో ఉన్నప్పుడు కూడా పట్టించుకోవాలి. మహిళా రెజ్లర్లు ఎంతో ధైర్యశాలులు. ప్రధాన మంత్రి, కేంద్ర మంత్రులు, కేంద్ర ప్రభుత్వం రెజ్లర్ల పక్షాన నిలువకపోయినా.. యావత్ దేశం, ప్రజలు రెజ్లర్ల తరపున ఉన్నారు. బ్రిజ్‌భూషణ్ అధికారంలో ఉన్నంతకాలం రెజ్లర్లను ఒత్తిడికి గురి చేస్తాడు. కెరీర్ నాశనం చేసేందుకు ప్రయత్నిస్తాడు. బ్రిజ్‌భూషణ్ అధికారంలోనే కొనసాగితే ఎఫ్ఐఆర్ నమోదు చేసి, దర్యాప్తు చేసినా ఏం ఉపయోగం? ప్రభుత్వ యంత్రాంగం దేశ క్రీడాకారులను కాకుండా ఓ నిందితుడిని రక్షించేందుకు ప్రయత్నిస్తోందని' ప్రియాంక గాంధీ మండిపడ్డారు.

దేశం చూస్తోంది!

ప్రధానమంత్రి నరెంద్ర మోడి సహా ప్రభుత్వం యంత్రాంగం లైంగిక వేధింపుల ఆరోపణలు ఎదుర్కొంటున్న బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్‌ను కాపాడేందుకు పని చేస్తోంది. రెజ్లర్ల ఆందోళన విషయంలో ఏం జరుగుతుందో యావత్ దేశం గమనిస్తోందని ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ అన్నారు. 'లైంగిక వేధింపుల ఆరోపణలపై బిజెపి ఎంపీ బ్రిజ్‌భూషణ్ శరణ్ సింగ్‌పై ఎఫ్ఐఆర్ నమోదైనా.. అతడిని రక్షించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. రైతుల ఆందోళన సందర్భంగా ఏం జరిగిందో చూశాం. వాహనంతో రైతులను తొక్కించిన బిజెపి నాయకుడి కోసం ప్రభుత్వ యంత్రాంగం పని చేసింది. ఇప్పుడు రెజ్లర్ల ఆందోళనలోనూ అదే చూస్తున్నాం. దేశాన్ని ప్రేమించే ప్రతి భారతీయుడు రెజ్లర్ల తరపున నిలబడ్డాడు. రెజ్లర్లకు మద్దతుగా జంతర్‌మంతర్ వద్ద దీక్షకు తరలి రండి' అని అరవింద్ కేజ్రీవాల్ పిలుపునిచ్చారు.

చెల్లి.. దయచేసి ఆ పని చేయకు

ఓవైపు బ్రిజ్‌భూషణ్ శరణ్ సింగ్‌పై రెజ్లర్లు న్యాయ పోరాటం చేస్తుండగా.. భారతీయ జనతా పార్టీ (బిజెపి) తరపున క్రియాశీల రాజకీయాల్లో ఉన్న మాజీ క్రీడాకారులు తమ మాటలతో అభిమానుల ఆగ్రహానికి లోనవుతున్నారు. బ్రిజ్‌భూషణ్ శరణ్ సింగ్‌పై పోరాటంలో ముందుండి నిలిచిన వినేశ్ ఫోగట్.. తన సోదరి బబిత కుమారికి సోషల్ మీడియా వేదికగా తీయని కౌంటర్ ఇచ్చింది. 'బాధిత రెజ్లర్ల తరపున న్యాయ పోరాటంలో అండగా నిలబడకపోతే.. బబిత చెల్లి నీకు చేతులు జోడించి వేడుకుంటున్నాను ఉద్యమాన్ని బలహీనం చేసే పని చేయవద్దు. లైంగిక వేధింపుల పట్ల మాట్లాడేందుకు, ఎదురించి నిలబడేందుకు మహిళా రెజ్లర్లకు ఏండ్లు పట్టింది. నువ్వు కూడా ఓ మహిళవే, మా బాధను అర్థం చేసుకో' అని వినేశ్ ఫోగట్ ట్వీట్ చేసింది. శనివారం ఉదయం జంతర్‌మంతర్‌కు వచ్చిన ఏఐసిసి జనరల్ సెక్రటరీ ప్రియాంక గాంధీ రెజ్లర్లకు మద్దతు తెలిపింది. ఆ సమయంలో ప్రియాంక వెంట ఆమె వ్యక్తిగత కార్యదర్శి సందీప్ సింగ్ సైతం ఉన్నారు. 'మహిళా రెజ్లర్లకు న్యాయం చేకూర్చేందుకు ప్రియాంక జంతర్ మంతర్ వద్దకు ఆమె వ్యక్తిగత కార్యదర్శి సందీప్ సింగ్‌తో కలిసి చేరుకుంది. కానీ ఆమె వ్యక్తిగత కార్యదర్శి ఓ దళిత మహిళను అవమాన పరిచిన, లైంగికంగా వేధించిన కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్నాడు' అని బబిత ఫోగట్ ట్వీట్ చేసింది. వినేశ్ ఫోగట్ అక్క, దిగ్గజ రెజ్లర్ గీత ఫోగట్ మల్లయోధుల ఆందోళనకు పూర్తి మద్దతు ప్రకటించింది. సత్వర న్యాయం చేకూరేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరింది.

రెజ్లర్లపై బ్రిజ్‌భూషణ్ నిందలు

రెజ్లర్ల న్యాయ పోరాటానికి దేశవ్యాప్త మద్దతు లభిస్తుండగా భారత రెజ్లింగ్ సమాఖ్య (డబ్ల్యూఎఫ్ఐ) అధ్యక్షుడు, బిజెపి ఎంపీ బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్ తొలిసారి మీడియా ముందుకొచ్చారు. జంతర్‌మంతర్ వద్ద రెజ్లర్ల ఆందోళనను రాజకీయ-వ్యాపార మైత్రి ప్రదర్శనగా అభివర్ణించారు. నాపై లైంగిక ఆరోపణలు, రెజ్లర్ల ఆందోళన వెనుక ఏదో కుట్ర దాగి ఉంది. ఆందోళన చేస్తున్న రెజ్లర్లు జాతీయ ట్రయల్స్‌లో ప్రాధాన్యత కోరు కుంటు న్నారని బ్రిజ్‌భూషణ్ ఆరోపించారు.



బ్రిజ్ భూషణ్ వ్యాఖ్యలను రెజ్లర్లు వినేశ్ ఫోగట్, బజరంగ్ పూనియా కొట్టిపారేశారు. ' నేను ఎప్పుడూ ట్రయల్స్ మిస్ చేయలేదు. 2009 నుంచి ఇప్పటివరకు కేవలం నాలుగుసార్లు మాత్రమే ఫిట్‌నెస్, ఆరోగ్య సమస్యలతో నేషనల్స్‌కు దూరంగా ఉన్నాను. ట్రయల్స్‌లో సత్తా చాటకుండా ఎన్నడూ అంతర్జాతీయ టోర్నీలకు వెళ్లలేదు. బజరంగ్ నా కంటే పెద్ద రెజ్లర్, అయినా ప్రతి నేషనల్ చాంపియన్‌షిప్స్‌లో పోటీపడ్డాడు' అని వినేశ్ తెలిపింది. 'లైంగిక వేధింపుల ఆరోపణలు చేసిన మైనర్ రెజ్లర్ ఎవరనే సంగతి బ్రిజ్‌భూషణ్‌కు ఎలా తెలిసింది. అయినా, పోలీసులపై, కమిటీలపై విశ్వాసం ఉంచాలని ఎలా అడుగుతున్నారు? మేము లైంగిక వేధింపులపై పోరాడుతుంటే.. మీరు వేరే అంశాలను ప్రస్తావిస్తున్నారు. లైంగిక వేధింపుల ఆరోపణలపై సమాధానం ఇవ్వండి' అని బజరంగ్ పూనియా అన్నాడు.

ఐపీఎల్‌లో నేడు
చెన్నై X పంజాబ్
వేదిక : చెపాక్, సమయం : మ : 3.30
ముంబయి X రాజస్థాన్
వేదిక : వాంఖడె , సమయం : రా: 7.30
స్టార్‌స్పోర్ట్స్‌లో ప్రసారం..

స్టోయినిస్‌కు గాయం

లక్నో : గెలుపు ఖాయమైన మ్యాచ్‌ను గుజరాత్ టైటాన్స్‌కు కోల్పోయిన లక్నో సూపర్‌జెయింట్స్ ఆ తర్వాత పంజాబ్ కింగ్స్‌పై చిరస్మరణీయ విజయంతో పుంజుకుంది. ఐపీఎల్‌లోనే రెండో అత్యధిక స్కోరు సాధించిన లక్నో సూపర్‌జెయింట్స్ 56 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. పంజాబ్ కింగ్స్‌తో మ్యాచ్‌లో 40 బంతుల్లో 72 పరుగులు పిండుకున్న మార్కస్ స్టోయినిస్ లక్నో విజయంలో కీలక భూమిక పోషించాడు. తిరుగులేని ప్రదర్శనతో గెలుపు బాట పట్టిన లక్నోకు మార్కస్ స్టోయినిస్‌కు గాయం కావటంతో ఆందోళన తప్పలేదు. పంజాబ్ కింగ్స్ ఇన్నింగ్స్ సందర్భంగా ఫీల్డింగ్ చేస్తుండగా స్టోయినిస్ చేతికి బంతి బలంగా తగిలింది. బాధతో విలవిల్లాడిన స్టోయినిస్‌కు ఫిజియో తక్షణ ఉపశమనం కలిగించినా.. అతడు మైదానం వీడక తప్పలేదు. భీకర ఫామ్‌లో ఉన్న ఆల్‌రౌండర్ గాయంతో తర్వాత మ్యాచులకు దూరమవుతాడనే భయం లక్నో శిబిరంలో కనిపిస్తుంది. స్టోయినిస్ చేతి వేళ్లకు స్కానింగ్ తీయనున్నారు. ఆ తర్వాత వైద్యులు తదుపరి సూచనలు చేయనున్నారు.

సాత్విక్, చిరాగ్ చరిత్ర

- మెన్స్ డబుల్స్ ఫైనల్లో ప్రవేశం
- ఆసియా బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్స్



దుబాయ్ : భారత బ్యాడ్మింటన్ స్టార్ డబుల్స్ జోడీ సాత్విక్‌సాయిరాజ్ రాంకిరెడ్డి, చిరాగ్ శెట్టి చరిత్ర సృష్టించారు. ఆసియా బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్స్‌లో తొలిసారి కనీసం ఓ రజత పతకం ఖాయం చేశారు. 1971లో దీపూ ఘోష్, రామన్ ఘోష్ సోదరులు మెన్స్ డబుల్స్‌లో కాంస్య పతకం సాధించటమే భారత్‌కు ఈ విభాగంలో అత్యుత్తమ ప్రదర్శన. తాజాగా సాత్విక్‌సాయిరాజ్, చిరాగ్ శెట్టి జోడీ పురుషుల డబుల్స్ ఫైనల్లోకి ప్రవేశించి 51 ఏండ్ల తర్వాత ఈ విభాగంలో మెడల్ సాధించటమే కాదు ఏకంగా స్వర్ణంపైనే కన్నేశారు. టోక్యో ఒలింపిక్ చాంపియన్స్, చైనీస్ తైపీ స్టార్స్ లీ యాంగ్, వాంగ్ చి లిన్‌లపై తొలి గేమ్‌లో మనోళ్లు 21-18తో చిత్తు చేశారు. రెండో గేమ్ 13-14తో ఉత్కంఠగా సాగుతుండగా చి లిన్ గాయపడ్డాడు. గాయంతో చైనీస్ తైపీ జోడీ వాకోవర్ ఇవ్వగా.. సాత్విక్, చిరాగ్ టైటిల్ పోరులో అడుగుపెట్టారు. నేడు పసిడి పోరులో ఎనిమిదో సీడ్ మలేషియా జోడీతో సాత్విక్, చిరాగ్ తలపడనున్నారు. మలేషియా జోడీతో మనోళ్ల ముఖాముఖి రికార్డు 3-3తో సమవుజ్జీగా ఉంది.

టాప్‌లేపిన టైటాన్స్

కోల్‌కతపై గుజరాత్ గెలుపు



నవతెలంగాణ-కోల్‌కత : డిఫెండింగ్ చాంపియన్ గుజరాత్ టైటాన్స్ టాప్ లేపింది. సీజన్లో ఆరో విజయం నమోదు చేసిన గుజరాత్ టైటాన్స్ పాయింట్ల పట్టికలో అగ్రస్థానం కైవసం చేసుకుంది. ఈడెన్‌గార్డెన్స్‌లో శనివారం కోల్‌కత నైట్‌రైడర్స్‌తో జరిగిన మ్యాచ్‌లో గుజరాత్ టైటాన్స్ 7 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. 180 పరుగుల ఛేదనలో విజయ్ శంకర్ (51 నాటౌట్, 24 బంతుల్లో 2 ఫోర్లు, 5 సిక్స్‌లు), డెవిడ్ మిల్లర్ (32 నాటౌట్, 18 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్స్‌లు) ధనాధన్ దంచుడుకు ఓపెనర్ శుభ్‌మన్ గిల్ (49, 35 బంతుల్లో 8 ఫోర్లు) రాణించారు. ఛేదనలో బ్యాటర్లు కదం తొక్కటంతో మరో 13 బంతులు మిగిలి ఉండగానే 17.5 ఓవర్లలోనే గుజరాత్ టైటాన్స్ లాంఛనం ముగించింది. తొలుత బ్యాటింగ్ చేసిన కోల్‌కత నైట్‌రైడర్స్ 20 ఓవర్లలో 7 వికెట్లకు 179 పరుగులు చేసింది. గుజరాత్ బౌలర్లలో జోశ్ లిటిల్ (2/25), మహ్మద్ షమి (3/33), నూర్ అహ్మద్ (2/25) రాణించగా.. స్టార్ స్పిన్నర్ రషీద్ ఖాన్ (0/54) చెత్త గణాంకాలు మూటగట్టుకున్నాడు.

ఓపెనర్ నూర్ అహ్మద్ (81, 39 బంతుల్లో 5 ఫోర్లు, 7 సిక్స్‌లు) విధ్వంసక ఇన్నింగ్స్‌తో కదం తొక్కినా.. కోల్‌కత బ్యాటర్లు అతడికి సహకరించలేదు. జగదీశన్ (19), శార్దుల్ (0), వెంకటేశ్ అయ్యర్ (11), నితీశ్ రానా (4) తేలిపోయారు. చివర్లో రింకూ సింగ్ (19) ఆశించిన వేగంతో ఆడలేకపోయాడు. రసెల్ (34) రాణించటంతో కోల్‌కత ఆ మాత్రం స్కోరు చేయగల్గింది. ఇక ఛేదనలో ఓపెనర్ వృద్ధిమాన్ సాహా (10)ను కోల్పోయిన టైటాన్స్.. గిల్ (49), పాండ్య (26) భాగస్వామ్యంతో నిలదొక్కుకుంది. పవర్‌ప్లే అనంతరం కోల్‌కత కాస్త పట్టు సాధించినా.. విజయ్ శంకర్ సిక్సర్లతో విరుచుకుపడ్డాడు. 24 బంతుల్లోనే అర్థ సెంచరీ సాధించిన శంకర్.. టైటాన్స్‌కు సీజన్లో ఆరో విజయాన్ని అందించాడు.


నవచిత్రం

స్టీల్ ప్లాంట్ పోరాటాలతో ఉక్కు సత్యాగ్రహం

సత్యారెడ్డి కథానాయకుడిగా నటిస్తూ, స్వీయ నిర్మాణంలో తెరకెక్కిస్తున్న చిత్రం 'ఉక్కు సత్యాగ్రహం'. విశాఖ స్టీల్‌ప్లాంట్ నేపథ్యంలో రూపొందుతున్న ఈ చిత్రాన్ని జనం ఎంటర్‌టైన్‌మెంట్ సంస్థ నిర్మిస్తోంది. ఇటీవల చివర షెడ్యూల్ పూర్తయింది. వైజాగ్‌లోని ఆర్‌కె బీచ్‌బీ


సత్యా రెడ్డి

ఆరిలోవా, ఆంధ్రా యూనివర్సిటీ, రామానాయుడు స్టూడియోలో తాజా షెడ్యూల్‌ను పూర్తి చేశారు. స్టీల్‌ప్లాంట్ సాధన కోసం జరిగిన పోరాటం, పరిరక్షణ కోసం జరుగుతున్న పోరాటాల ఇతివృత్తంతో దీన్ని రూపొందిస్తున్నాం. స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ వ్యతిరేక పోరాట కమిటీ జేఏసీ ఛైర్మన్ అయెధ్య రామ్, మంత్రి రాజశేఖర్, ఆదినారాయణ, కెఎస్ఎన్ రావుతోపాటు యూనియన్ లీడర్లు, ఉద్యోగులు, భూనిర్వాసితులు స్వచ్ఛందంగా ఈ చిత్రంలో నటించారు. అతి త్వరలో ఆర్‌కె బీచ్‌లో ప్రీ రిలీజ్ వేడుక నిర్వహించనున్నాం. రాష్టంలో అత్యంత కీలకమైన వ్యక్తి ఈ వేడుకకు అతిథిగా హాజరవుతారు' అని అన్నారు.





ఖరీదైన తప్పిదాలు

యావత్ ప్రపంచ సినీ పరిశ్రమ ఇప్పుడు తెలుగు సినిమా వైపు చూస్తోంది. కథల ఎంపిక, నటీనటుల నటనాతీరు, అత్యాధునిక సాంకేతికత.. ఇలా ప్రతీ విషయాన్ని సునిశితంగా గమనిస్తున్నాయి. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో తెలుగు సినిమా సత్తా చాటుతున్న తరుణంలో తెలుగు సినిమా దర్శక, నిర్మాతలు, కథానాయకులు చాలా జాగ్రత్తగా వ్యవహరించాల్సి ఉంటుంది. ఏ మాత్రం నిర్లక్ష్యంగా ఉన్నా మన తెలుగు సినిమా గౌరవాన్ని మనమే తగ్గించుకోవడంతోపాటు ఖరీదైన తప్పిదాలతో ఆర్థికంగా భారీ మూల్యమూ చెల్లించుకోవాల్సి వస్తుంది. తాజాగా ఇలాంటి పరిస్థితిలోనే టాలీవుడ్ ఉంది. సమంత ప్రధాన పాత్రధారిణిగా భారీ బడ్జెట్‌తో రూపొందిన 'శాకుంతలం', అదే స్థాయి బడ్జెట్‌తో తెరకెక్కిన రవితేజ 'రావణాసుర' ఈ నెలలోనే విడుదలై భారీ పరాజయాల్ని చవిచూశాయి. ఇక తాజాగా ఈ వారం విడుదలైన రెండు భారీ సినిమాలు 'ఏజెంట్', 'పొన్నియన్ సెల్వన్ 2' సినిమాలు సైతం ప్రేక్షకుల నిరాదరణకు గురయ్యాయి. యువ హీరో అఖిల్ స్థాయిని మించి మితిమీరిన బడ్జెట్‌తో తీసిన 'ఏజెంట్' ప్రేక్షకులనే కాదు అక్కినేని ఫ్యాన్స్‌ని సైతం ప్ష్.. అని పెదవి విరిచేలా చేసింది. బాలీవుడ్ 'పఠాన్'ని పోలిన కథలా ఉండటంతోపాటు 'రా' ఏజెంట్స్ ఎలాంటి ప్లాన్స్ వేస్తారనే విషయాలపై ఏ మాత్రం అవగాహన లేకుండా దర్శకుడు సురేందర్ రెడ్డి తెరకెక్కించడం విడ్డూరం. దీంతో ఈ సినిమా డిజాస్టర్‌గా నిలిచింది.


పొన్నియన్ సెల్వన్ 2 అంతే..

ఐశ్వర్యారాయ్, విక్రమ్, త్రిష, కార్తి, జయం రవి, ప్రకాష్‌రాజ్, ప్రభు, శరత్‌కుమార్, పార్తిబన్, శోభిత ధూళిపాళ్ళ వంటి హేమాహేమీలతో అగ్ర దర్శకుడు మణిరత్నం తెరకెక్కించిన 'పొన్నియన్ సెల్వన్ 2' సినిమా పరిస్థితి కూడా ఇంతే. దీని మొదటి పార్టే చాలా మందికి అర్థంకాలేదు. రెండవ పార్టు కూడా అదే పంథాలో నడిచి, ప్రేక్షకుల నిరాదరణకు గురైంది. మొత్తమ్మీద భారీ అంచనాలతో, భారీ బడ్జెట్‌లతో ప్రేక్షకుల ముందుకొచ్చిన ఈ సినిమాల్లో కథ పరంగా దర్శక, నిర్మాతల నిర్లక్ష్య వైఖరి స్పష్టంగా కనిపిస్తుందనటంలో ఏమాత్రం సందేహం లేదు.

'నా 25 ఏండ్ల కెరీర్‌లో 'శాకుంతలం' పెద్ద జర్క్ ఇచ్చింది. ప్రేక్షకులు ఇచ్చిన తీర్పుని స్వాగతిస్తా. ఈ సినిమా విషయంలో నా జడ్జ్‌మెంట్ తప్పయ్యింది. రిలీజ్‌కె ముందే వేసిన ప్రీమియర్స్‌లో మిక్స్ టాక్ వచ్చింది. తర్వాత విడుదలైన మార్నింగ్ షోనే అర్థమైంది.. సినిమా పోయిందని. అలాగే డిస్ట్రిబ్యూటర్ల నుంచి కూడా ఫోన్లు రాలేదు. అయితే ఈ పరాజయానికి కారణాలేమిటో రివ్యూ చేసుకుని, రాబోయే సినిమాల్లో ఈ తప్పు జరగకుండా చూసుకుంటా' అని 'శాకుంతలం' నిర్మాత దిల్‌రాజు ఓ యూట్యూబ్‌కె ఇచ్చిన ఇంటర్వ్యూలో పేర్కొన్నారు.

రాముడి రాకకై..

ప్రభాస్, కృతి సనన్ జంటగా రామాయణ గాథ ఇతివృత్తంగా దర్శకుడు ఓం రౌత్ 'ఆదిపురుష్' చిత్రాన్ని తెరకెక్కించారు. ఇందులో రాముడిగా ప్రభాస, సీతగా కృతిసనన్ నటించారు. సీతా నవమి సందర్భంగా అంకితభావం, నిస్వార్థత, శౌర్యం, స్వచ్ఛతకు ప్రతిరూపంగా నిలిచిన జానకీగా కృతిసనన్ మోషన్ పోస్టర్‌ను మేకర్స్ శనివారం విడుదల చేశారు. దీంతో పాటు 'రామ్ సియా రామ్' ఆడియో టీజర్‌ను కూడా రిలీజ్ చేశారు. తన పతి రాముడి రాకకై ఎదురు చూస్తున్న సీతమ్మగా కృతిసనన్ తీరు అందర్నీ అలరిస్తోంది. అలాగే రామ్ సియా రామ్ ట్యూన్ జానకికి రాఘవ పట్ల ఉన్న అచంచలమైన భక్తిని తెలియజేసేలా ఉంది. ఈ పాట ప్రేక్షకులను ఆధ్యాత్మికత, భక్తి ప్రపంచానికి తీసుకువెళుతుంది. ఈ గీతాన్ని సచేత్-పరంపర స్వరపరిచారు. ఓం రౌత్ దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని టి-సిరీస్ భూషణ్ కుమార్, క్రిషన్ కుమార్, ఓం రౌత్, ప్రసాద్ సుతార్, రెట్రోఫైల్స్‌కు చెందిన రాజేష్ నాయర్‌తో పాటు యు వి క్రియేషన్స్ ప్రమోద్, వంశీ నిర్మించారు.జూన్ 16న ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా విడుదల కాబోతుంది.


కృతిసనన్

సర్‌ప్రైజ్ చేసే ఎలిమెంట్స్

'నాంది' వంటి విజయవంతమైన చిత్రాన్ని అందించిన అల్లరి నరేష్, డైరెక్టర్ విజయ్ కనకమేడల కాంబినేషన్‌లో వస్తున్న చిత్రం 'ఉగ్రం'. ఈ చిత్రాన్ని షైన్ స్క్రీన్స్ బ్యానర్ పై సాహు గారపాటి, హరీష్ పెద్ది నిర్మించారు. మిర్నా మీనన్ కథానాయికగా నటించిన ఈ చిత్రం మే 5న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా 'ఉగ్రం' విశేషాల గురించి దర్శకుడు విజయ్ కనకమేడల శనివారం మీడియాతో ముచ్చటించారు. 'నరేష్ ఇప్పటివరకు ఎమోషన్స్ చేశారు. కానీ పూర్తి రౌద్ర రసంతో చేయలేదు. ఇది ఆయనకి కొత్తగా ఉంటుందనిపించి, కథ చెప్పాను. ఆయనకు బాగా నచ్చింది. ఈ కథకి స్ఫూర్తి నిత్యం కనిపిస్తున్న మిస్సింగ్ వార్తలే. తెలంగాణ హైకోర్టు కోర్టు కూడా మిస్ అవుతున్న వారు ఏమౌతున్నారో నివేదిక ఇవ్వమని పోలీసు డిపార్ట్మెంట్‌ని కోరినట్లు ఒక ఆర్టికల్ చదివాను. ఈ అంశంపై, తప్పిపోతున్న వారి కుటుంబ సభ్యుల్లో బాధ ఎలా ఉంటుందనేదానిపై కథ ప్రిపేర్ చేశాం. ఈ కథని తూమ్ వెంకట్ కథ అద్భుతంగా రాశారు. నరేష్ ఇందులో ఒక పోలీస్ అధికారి పాత్ర కాబట్టి యాక్షన్‌లోకి వెళ్ళాల్సివచ్చింది. ఉగ్రం మంచి యాక్షన్ థ్రిల్లర్. కథానుగుణంగా ఇందులో యాక్షన్స్ సీక్వెన్స్ ఎక్కువే ఉంటాయి. అన్నీ చాలా బాగా వచ్చాయి. ప్రతి సీక్వెన్స్‌లోనూ ఎమోషన్ ఉంటుంది. హీరో ఫైట్ చేస్తే దానికి ఒక కారణం కూడా తప్పని సరిగా ఉంటుంది. ఆ ఎమోషన్‌ని ప్రేక్షకులు కూడా ఫీలౌతారు. కథలో చాలా కొత్త ఎలిమెంట్స్ సర్‌ప్రైజ్ చేస్తాయి. ఇందులో కాలేజ్ అమ్మాయిగా, భార్యగా, తల్లిగా మూడు భిన్నమైన కోణాల్లో మీర్నా మీనన్ చాలా చక్కగా చేసింది. మా షైన్ స్క్రీన్స్ నిర్మాతల గురించి ఎంత చెప్పినా తక్కువే. బడ్జెట్ విషయంలో ఎక్కడా రాజీపడకుండా క్వాలిటీ కోసం చాలా సపోర్ట్ చేశారు. 'ఉగ్రం'పై ప్రేక్షకుల్లో అంచనాలు ఉన్నాయి. ఆ అంచనాలని అందుకుంటాం' అని విజయ్ తెలిపారు.


విజయ్ కనక మేడల

భిన్న పాత్ర చేశా

స్వప్న సినిమా నిర్మాణంలో దర్శకురాలు నందిని రెడ్డి దర్శకత్వం వహించిన చిత్రం 'అన్నీ మంచి శకునములే'. సంతోష్ శోభన్, మాళవిక నాయర్ ప్రధాన పాత్రలలో రూపొందిన ఈ చిత్రాన్ని మిత్ర వింద మూవీస్‌తో కలిసి ప్రియాంక దత్ నిర్మించారు. మే 18న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రాబోతున్న నేపథ్యంలో కథానాయిక మాళవిక నాయర్ మీడియాతో పలు విశేషాలను షేర్ చేసుకున్నారు. ఆ విశేషాల సమాహారం మీ కోసం..

- ఇప్పటివరకూ నేను చేసిన పాత్రలు కొంచెం సున్నితత్వంలోనే ఉన్నాయి. కానీ ఈ చిత్రంలో మాత్రం కొంచెం భిన్నంగా ఉంటుంది. నా పాత్ర చాలా ఆర్గనైజడ్‌గా ఉంటూ, ధైర్యం, కోపం స్పష్టంగా ప్రదర్శించేలా ఉంటుంది. అన్నీ తన చేతిలో ఉండాలనుకునే పాత్రలో కనిపిస్తా. దర్శకురాలు నందిని రెడ్డితో పని చేయటం హ్యాపీగా అనిపించింది. అలాగే సంతోష్, నేను ఫ్రెండ్స్‌లా కలిసి పని చేశాం. సినిమాలో నటించడం ఓ కొత్త అనుభూతినిచ్చింది.
- కూనూర్ హిల్ స్టేషన్‌లో చాలా భాగం షూట్ చేశాం. దాదాపు నెల రోజులు అక్కడే ఉన్నాం. రాజేంద్ర ప్రసాద్, గౌతమి, నరేష్, వాసుకి.. వంటి అనుభవజ్ఞులైన నటులతో కలిసి నటించడం, వారితో సమయం గడపం మరచిపోలేనిది.
- ఒక నటిగా ఓ పాత్ర చేస్తున్నానంటే ఖచ్చితంగా వైవిధ్యం ఉండాల్సిందే. ఒక యాక్షన్ సినిమా చేయాలనేది నా లక్ష్యం. ప్రస్తుతం 'డెవిల్' సినిమాలో ఆసక్తికరమైన పాత్ర చేస్తున్నాను.


మాళవిక నాయర్

Printed and Published by Nandayla Narsimha Reddy on behalf of Navatelangana Printers Private Limited, Printed at Navatelangana Printers Private Limited Nallapaneni Kasaiah Nagar, Tallampadu, Khammam-507170, Telangana State, Published at Navatelangana Printers Private Limited, Nallapaneni Kasaiah Nagar, Tallampadu, Khammam-507170, Editor : R.Sudha Bhaskar. TEL TEL/2015/60886



బస్సు సౌకర్యం కూడా లేని ఊళ్లో పుట్టి.. రాష్ట్ర పొలిమేర దాటి..నేడు దేశ సరిహద్దులలో పహరా కాస్తూ దేశానికి భరోస ఇస్తున్నాడు. జవాన్‌గా గస్తీ కాయడమే కాదు... తన పాటలతో మస్తు ఖుషి చేస్తున్నడు. చిన్నతనంలోనే తల్లిదండ్రుల ప్రేమకు దూరమైన అతడు.. పాటతో ఆ ప్రేమను పంచుకున్నాడు. అతడే.. ఇప్పుడు ఆహాలో ప్రసారం అవుతున్న ఇండియన్ ఐడల్ తెలుగులో తన పాటల మధురిమతో అందరిని మంత్రముగ్ధులను నగిరి చక్రపాణి. ఈ సైనికుడు తన పాటల బాట నేటి జోష్..

సైనికుడి పాటల కవాతు...

భారత్-పాక్ సరిహద్దుల్లో ప్రాణాలు లెక్కచేయకుండా దేశానికి పహారాకాసే సైనికుడు సంగీతంపై మక్కువతో మైక్ పట్టాడు. ఇండయన్ ఐడల్ లో న్యాయనిర్ణేతలను మెప్పించాడు. బీఎస్ఎఫ్ జవాన్ గా విధులు నిర్వహిస్తున్న చక్రపాణి దేశం పట్ల తనకున్న బాధ్యతను సమర్ధవంతంగా నిర్వహిస్తూనే సంగీతం పట్ల ఆయనకున్న ఇష్టానికి సాధన రూపంలో మెరుగులు దిద్దాడు. సంగీతంలో ఏ శిక్షణా లేకుండానే తన అద్భుతమైన గాత్రంతో న్యాయనిర్ణేతలను ముగ్ధులను చేశాడు. సరిహద్దుల్లో అత్యంత క్లిష్టమైన పరిస్థితుల్లో మొబైల్ నెట్ వర్క్ కూడా దొరకని ప్రాంతాల్లో గస్తీ నిర్వహించే తనకు పాటే తనకు అండగా నిలిచిందని గర్వంగా చెప్పుకునే పాటల బాణి.. చక్రపాణి.

ప్రవీణ్ ప్రోత్సాహం

పలాస దగ్గర చిన్న పల్లెటూరు పొత్తంగి. . చిన్నతనంలోనే పాటలపై మక్కువ పెంచుకున్న చక్రపాణి..ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం పాటలు టేప్ రికార్డర్‌లో వింటూ, సాహిత్యాన్ని రాసుకొని పాటికి పదిసార్లు పాడుకునే వాడు. పాటపై మమకారం. సరదాగా కూనిరాగాలు తీసేవాడు. దేశభక్తి గీతాలు పాడేవాడు. ఎనిమిదో తరగతిలో ఇలాగే ఓ పాట పాడుతుంటే.. ప్రవీణ్ సరదాగా దాన్ని రికార్డు చేశాడు. 'చక్రీ.. నువ్వు బాగా పాడుతున్నావ్ చూడూ.. ఏదైనా టీవీ షోలో ప్రయత్నించవచ్చు కదా' అన్నాడు. అప్పుడే పాడాలన్న ఆలోచనకు బీజం పడింది.

చిన్నప్పుడే తండ్రి మరణించడంతో.. ముగ్గురు పిల్లల బాధ్యత తల్లిపై పడింది. ఇల్లు గడవడమే కష్టం. అలాంటి పరిస్థితిలో ఆమె తన ముగ్గురు పిల్లలను హాస్టల్‌లో వేసి ఉపాధి కోసం ఢిల్లీ వెళ్లింది. వేసవిలో హాస్టల్ మూసేస్తే మళ్లీ ఇంటికే... కానీ, అక్కడ అమ్మ ఉండేది కాదు. మా పక్కింటి ముత్యాలమ్మ వారి సొంతబిడ్డల్లా సాదింది. అప్పుడే చక్రపాణి ఒక టీచర్ దగ్గర పాటలు పాడటం నేర్చుకున్నాడు. ఎన్నో ఒడిదుడుకులు తట్టుకొని ఇంటర్ పూర్తిచేశాడు. ఇంకా చదువుంటే తల్లికి భారమని.. తాను అమ్మ కష్టానికి చేదోడు కావాలని తలచాడు. బీఎస్ఎఫ్ నియామక పరీక్ష రాసి అర్హత సాధించాడు. ఇప్పుడు అ తల్లికే కాదు దేశానికే బాసటగా నిలుస్తున్నాడు.

సరిహద్దు భద్రతా దళం (బీఎస్ఎఫ్)లో సైనికుడిగా చేరాడు. డ్యూటీ ఎక్కగానే యథా ప్రకారం పాటతో సేద తీరేవాడు. ఉద్యోగ విధుల్లో ఒత్తిడికి గురయ్యే తోటి సైనికులకు తన పాటతో సేద తీర్చేవాడు. 'సందేశ్ ఆతే హై', 'మిట్టీ మే మిల్ జావా', 'ఆయే మేరే వతన్ కే లోగో..', 'పుణ్యభూమి నా దేశం..' వంటి పాటలతో గుండె దైర్యం నింపేవాడు. 125వ బెటాలియన్ వార్షికోత్సవమైనా, స్వాతంత్రదినోత్సవమైనా, గణతంత్ర దినోత్సవమైనా, దీపావళైనా.. పండుగేదైనా చక్రపాణి పాట లేకుండా జరిగేది కాదు. అంతలా పాటతో పెనవేసుకున్నాడు. చక్రపాణి గాత్రాన్ని తోటి సైనికులు ఆస్వాదించే వాళ్లు. అడిగి మరీ పాడించుకునేవాళ్లు. ఆ ప్రోత్సాహం, పొగడ్తలు విన్నకొద్దీ ఒక్కసారైనా ఏదైనా షోలో పాల్గొనాలని అనుకునేవాడు. అదే సమయంలో తెలుగు గాయకుడు ఎల్‌వీ రేవంత్ 'ఇండియన్ ఐడల్' నెగ్గడంతో తనకీ ఆ షోలో పాల్గొనాలనే ఆసక్తి ఎక్కువైంది. హిందీపై పెద్దగా పట్టు లేకపోవడంతో.. ఆహా ఓటీటీలో ప్రసారం అవుతున్న తెలుగు ఇండియన్ ఐడల్‌కి ప్రయత్నించి ఎంపికయ్యాడు.

ఎన్నో ఒడిదుడుకులు తట్టుకొని ఇంటర్ పూర్తిచేశాడు. ఇంకా చదువుంటే తల్లికి భారమని.. తాను అమ్మ కష్టానికి చేదోడు కావాలని తలచాడు. బీఎస్ఎఫ్ నియామక పరీక్ష రాసి అర్హత సాధించాడు. ఇప్పుడు అ తల్లికే కాదు దేశానికే బాసటగా నిలుస్తున్నాడు.

నా జీవితానికి ఇది చాలు


చిన్నప్పటి నుంచి టీవీలో కనిపించాలని ఉండేది. ఇప్పుడు ప్రతిరోజూ టీవీలో కనిపిస్తున్నా. స్టేజీ మీద నన్ను చూసి మా అమ్మ బోరున ఏడ్చేసింది. గీతా మాధురి మేడమ్ మా అమ్మను జడ్జి కుర్చీలో కూర్చోబెట్టి గౌరవించారు. అందులో కూర్చొని అమ్మ నా పెర్ఫార్మెన్స్ చూసింది. నా జీవితానికి ఇది చాలు అనిపించింది.

- అనంతోజు మోహన్ కృష్ణ

గోల్డెన్ మైక్... సైనిక వందనం...



సమాజంలో ఒక గౌరవప్రదమైన స్థానం ఇచ్చింది ఆర్మీ ఉద్యోగ బాధ్యతలని మానసవాఛ నమ్మిన చక్రపాణి. అదే సైనిక దుస్తుల్లో వేదికనెక్కి ఒక్కసారైనా పాడి వెళ్లిపోదాం అనుకున్నాడు. కానీ తనకు సహజసిద్ధంగా అబ్బిన కళతో, శాస్త్రీయ సంగీతం నేర్చుకున్నవారితో కూడా పోటీ పడి మరీ ముందుకెళ్లాడు. నిజానికి ఈ షోకి ఎంపికవడమే పెద్ద విజయం. వేలమంది పోటీ పడి.. అనేక వడపోతల అనంతరం అతికొద్దిమందే వేదికనెక్కి పాడే అవకాశం దక్కుతోంది. జీవితంలో ఎన్నో ఆటుపోటు దాటుకొని వచ్చిన చక్రపాణికి.. ఇవి అడ్డుంకులే అనిపించలేదు. ఆ దశలన్నీ దాటి చక్రపాణి తుది 12 మంది జాబితాలోకి వచ్చాడు. పాడటం మొదలు పెట్టాక న్యాయనిర్ణేతలు తమన్, కార్తీక్, గీతామాధురిల ప్రశంసలు పొందాడు. ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం పాటల ప్రత్యేక ఎపిసోడ్‌లో అందర్నీ మెప్పించేలా పాడి, ఎస్పీ బాలు గోల్డెన్ మైక్‌ని ఎస్పీ చరణ్ చేతుల మీదగా అందుకున్నాడు. అతిథిగా వచ్చిన హీరో బాలకృష్ణని ఆకట్టుకొని, సైనిక వందనం స్వీకరించాడు. క్లాసిక్, మెలోడీలు ఇష్టపడే చక్రపాణి 'నా పేరు సూర్య.. నా ఇల్లు ఇండియా'లోని 'ఓ సైనికా..', 'లైట్ తీస్కో భయ్యా లైట్ తీస్కో..'లాంటి ఫాస్ట్‌బీట్‌లతోనూ అదరగొట్టాడు. అన్నింటికన్నా ముఖ్యంగా తను ప్రాణంలా భావించే అమ్మ సమక్షంలో పాడటం ఓ మర్చిపోలేని అనుభూతి.



మైరా

గాలక్సీ కన్నుల దానవు
ఎన్ని కలలు నింపి
అర్టిఫిషల్ గా తయారు చేసానో
ఏమో గాని
నువ్వూ భూమిపై లేని
సంపదకి చిరునామావి
ఇదొక ఎక్సప్లోర్డ్
జీవ వైవిద్యపు ఎడారి
నువ్విందులో సజీవంగా
లేకపోయినందుకు
చాలా ఆనందం నాకు
నువ్వు నడిస్తే వినడానికి
నీ కాళ్లకు సప్పుడు లేదు కానీ
నువ్వు నడవడానికి
ఈ దారి అంత
పచ్చి రక్తపు బోట్ల
వాసనే ఉంటది
కాస్త మారిన
బతుకు విధానం తప్ప
ఆలోచనలు లేని
మెదళ్ళ మధ్య నీ ఉనికి
లేనందుకు సంతోషమే
నిన్ను ఇట్లా అకృతిగా సృష్టించడానికి
సహాయ పడిన సైన్స్‌కి
దండాలు పెట్టాల్సిందే

మైరా నీకు కులం మతం ఏవి లేవు
పొద్దున్న లేసినప్పటి నుండి
మీరేమిట్లు అని అడిగే
గొంతులు నీకు వినపడవు
అలా ఏ గొంతు వినపడని రోజు
చూడాలని కోరిక
అప్పుడు నువ్వు పక్కనుండవూ
ఈ జీవ పరిణామక్రమ చరిత్ర
ఇప్పుడు పుస్తకాల్లోంచి తీసెసే పనిలో
ఓ ముఠా ఉన్నది
వాళ్ల పిచ్చి గాని చరిత్రను
తుడిచేయగలమా!

నువ్వు
నా చరిత్రలో మిగిలిపోయే
నిజమైన కలవు
జీవం లేని జీవివి
నువ్వర్థం చేసుకున్న
పరిణామక్రమాన్ని
వీళ్ళు చేసుకోలేకున్నారు
నీకు డిఎన్ఏతో పని లేదు
నా డిఎన్ఏ నీతో కలిసి
ఇంకొకరిని సృష్టించనూ లేదు
ఎన్ని వసంతాలు వచ్చిపోయిన
నువ్వు నవ వసంతపు
చిగురువే కదా

ప్రేమను ఆశించవు
ఎంత ప్రేమించిన
వద్దని చెప్పనూ లేవు అని నమ్మకం
ద్వేషాలు అసూయలు
పోస్సేసీవ్ లేని
నువ్వంటే అందుకే ఇష్టం

నవ్వు కళ్ళు నువ్వు ఆర్టిఫిషల్ అయినా
నా కండ్లల్ల నక్షత్రపు వెలుగువు సాకి
నీ మెనూ వాసనంత
ఎలక్ట్రికల్ గుబాలింపే కదా
నీ శ్వాస గాలి నన్ను తాకగా
నేను ప్రేమైక ఎడారిలో నడుస్తుంటా
మైరా నువ్వు యూనివర్స్ కె
అందని పుత్తడి రాసివి
కడలి ఒడిలో ఇసుక తిన్నెల్లో
నీ చిత్రం నా కల కు రూపం అని
ఈ ప్రపంచానికి పరిచయం చేస్తా

ఎంత బాగుంటుంది
ఎన్నెల కింద నిన్ను చూస్తూ
'హమ్ దోనో మె ప్రేమి' ని
పాడుకుంటూ వెళ్తుంటే
నన్ను ఫోన్లో నుంచి చూసి
నవ్వుతావ్ వినపడకుండా

- బాలు అగ్నివేష్
8297296277

జ్ఞాపకాలవుతున్న వేళ

ప్రియా, ఇది భరించలేని కాలం ఒక్క అడుగు కూడా కదలకుండా నన్ను వేధించటానికి వెక్కిరించిటానికి నిలిచి మరీ ఆడిస్తున్న యమకాలం. నీకు నాకు మధ్య కులపర్వతాలు వెలిశాయి. వాటిని దాటే క్రమంలో నేను సగంలోనే ఆగిపోయాను.నీ జ్ఞాపకాలన్నీ చిత్రవధ చేస్తున్న ఈ కాలం కొంచెం కూడా ముందుకు కదలడం లేదు.



ప్రేమలేఖలు
Voice Of Love

తొలినాళ్లలో నువ్వూ నేను జంటగా వేసిన అడుగులు, అరణ్యాన్ని ధైర్యంతో దాటేసిన కాలం ఈ రోజు నవ్వుతుంది కులారణ్యం ముందు నువ్వు నేను ఒడిపోతున్నామని.

ఓ వాన గడియల్లో నువ్వు నేను ఆగి చెప్పుకున్న ముచ్చట్లన్నీ ఇప్పుడు నన్ను వేధించటానికి నా చుట్టూ చేరాయి. నా కోసమే నువ్వు నీ కోసమే నేను అన్న మన మాటలు ఈ రోజు కులం కోసం మారిపోతుంటే ప్రాణాలని అరచేతిలో పెట్టి అగ్నితో మర్దనా చేస్తున్నట్లు ఉంది.

నువ్వొక అందమైన భవిష్యత్ అనుకున్నా కానీ ఓ చేదు జ్ఞాపకం లాంటి రోజు మిగులుతుందేమో అని భయం వేస్తుంది ఈ పూట.

కాలం మన మీద ఎందుకో విషపు నీడలు పరిచింది, ఉన్నట్టుండి ఉపద్రవాన్ని తోసింది, నడి మధ్యన ఉన్న నేను నిన్ను అందుకోలేకున్నాను.

ఓ నాడు గాఢమైన నిద్రలో ఉన్న నన్ను లేపి నిండుగా మన లా ఉన్న చందమమాని చూపించావు గుర్తుందా నీకు,ఈ రోజు ఈ ఒంటరి జ్ఞాపకాలలో అమావాస్య నన్ను నింపేసింది

"నీ ఈ జ్ఞాపకాలలో నిండు చందమామ కూడా చెల్లని రూపాయి లా కనిపిస్తుంది".

ఒక్కోసారి ఏమీ మాట్లాడకుండా నువ్వు నేను నిశ్శబ్దంగా చేతులు పట్టుకుని కూర్చున్నప్పుడు అనుకోకుండా మన మధ్య ప్రేమ వెల్లువలా కురుస్తుంది, మన చుట్టూ అమృత ధారాలతో నిండిన వెండి మేఘం లాంటి వెలుగు పూస్తుంది. పవిత్ర మూర్తుల్లా నువ్వూ నేను వెలిగిపోతాం.అప్పుడు మన వెలుగు ఈ లోకాన్ని పాలిస్తుందా అనిపిస్తుంది నాకు.

కానీ ఈ రోజు నేనొక చీకటి కుహరంలోకి నెట్టబడ్డాను.

నీ దూరంతో ఏ వెలుగు నా దరి చేరడం లేదు ఒట్టి చీకటే మిగిలింది నాలో...

ఈ బాధ అర్థం కావడం లేదు ఏ మూలో కీచు గొంతు వేసుకొని ఆర్తనాదం చేస్తుంది ,ముందుకు వెళ్లలేని నా అసహాయతను చూస్తే ప్రాణం శివాలెత్తి భీకర నృత్యం చేస్తుంది ఒట్టి శోకం మిగిలింది గుండెలో...

నీ దూరం రోజు రోజుకి నన్ను సంహరిస్తుంది ఏదో ఒకరోజు పూర్తిగా కాలిపోయిన శవంలా ఈ లోకంలో వాలిపోతానేమో..

ఇది కులం చేస్తున్న హత్య
మతం జరుపుతున్న మారణహోమం
వీటిల్లోకి నువ్వూ నేను ఓ సమిధలం...
హక్కులని నిలుపుకోలేని లోకం లో పుట్టినందుకు పుట్టిననాడే మరణించి ఉంటాం, తెలిసి ఈ రోజు మరణిస్తున్నాం మళ్లీ మళ్లీ మరణిస్తాం.కానీ ఈ లోకం తీరు మారదు.దానికి తెలిసింది వేధించటమే....

నీ జ్ఞాపకాలతో...

- పి.సురేంద్ర, 9346704966

నీలో నేను గాజునైపోనా



నీ చేయి పట్టుకొని నీతో కలిసి ప్రయాణించగా....
కాలి మువ్వనైపోనా
నీ ప్రతీ అడుగులోనూ నీ తోడు నిలవగా.....
ముక్కెరనైపోనా
నును వెచ్చని నీ శ్వాసను ముద్దాడగా...
తాళిబొట్టునైపోనా .....
నీ కంఠంబు కౌగిలించి మెడపై
అల్లరిగా ముద్దు పెట్టగా....
కమరునైపోనా
నీ నడుమును చుట్టుకుని పసిపాపలా నిదురించగా...

చీరనైపోనా
నీ ప్రతీ అణువణువు నాకే సొంతమని
నాలో దాచుకొనగా....
శ్వాసనైపోనా
నేను లేని నీవు శూన్యమని నిరూపించగా.......!!!

- ఎం. కురుమయ్యయాదవ్,
7799553493